
# יהוה



# పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ-1

ASSEMBLIES OF THE LIVING ELOHIM-India,International
AOTLE
D.No. 2-20/A,
Vuyyuri Vari Meraka (K.V. Podu)
Sakhinetipalli Mandal
East Godavari Dist
Pin: 533 252
Regd No. 262/29th July 2013

బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ
అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ ఎలోహీం
మలికిపురం - 533 253, తూ॥గో॥జిల్లా

# యుషువ మెస్సీయ చెప్పిన ఉపమానములు

| ఉపమానములు | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|
| 1. బండ - ఇసుక పునాది | 7:24-27 | - | 6:47-49 | - |
| 2. ఋణస్తులను క్షమించుట (అప్పులవారిని) | - | - | 7:41-42 | - |
| 3. బలవంతుని బంధించుట | - | 3:23-30 | - | - |
| 4. విత్తువాడు - విత్తనములు | 13:1-93 | 4:1-20 | 8:4-15 | - |
| 5. గురుగులు విత్తిన సాతాను | 13:24-43 | - | - | - |
| 6. చల్లుట నుండి కోయువరకూ | - | 4:26-29 | - | - |
| 7. ఆవగింజ వృక్షము | 13:31-32 | 4:30-32 | 13:18,19 | - |
| 8. పుల్లని పిండి - పరలోకము | - | 13:33 | 13:20,21 | - |
| 9. పొలములో దాచబడిన ధనము | 13:44 | - | - | - |
| 10. అమూల్యమైన ముత్యము | 13:45,46 | - | - | - |
| 11. నానావిధ చేపలు గల వల | 13:47-49 | - | - | - |
| 12.మంచి మనుష్యుడు అతని ధననిధి | 13:52 | - | - | - |
| 13.పాత బట్ట, పాత తిత్తు | 9:16,17 | 2:21,22 | 5:36-39 | - |
| 14.పిలుపులాటలాడు కొను పిల్లలు | 11:16-19 | - | 7:31-35 | - |
| 15.దాసుల లెక్క చూడగోరిన రాజు | 18:23-35 | - | - | - |
| 16.మంచి సమరయుడు | - | - | 10:25-37 | - |
| 17.ఊడ్చబడిన ఇల్లు - అపవిత్రాత్మలు | 12:43-45 | - | 11:24-23 | - |
| 18.ధనవంతుడైన వెఱ్ఱివాడు | - | - | 12:16-21 | - |
| 19.వెలుగే దీపములు | - | - | 12:32-49 | - |
| 20.చెడ్డదాసుడు-యజమాని | 24:45-51 | - | 12:42-48 | - |
| 21.ఫలింపని అంజూరపు చెట్టు | - | - | 13:6-9 | - |
| 22.పెండ్లివిందు - అగ్రపీఠం | - | - | 14:7-11 | - |
| 23.నెపములు చెప్పిన ముగ్గురు | - | - | 14:15-24 | - |
| 24.తప్పిపోయిన గొఱ్ఱె నాణెము, కుమారుడు | - | - | 15:1-32 | - |
| 25.గృహ నిర్వాహకుని యుక్తి | - | - | 16:1-13 | - |
| 26.ధనవంతుడు - లాజరు | - | - | 16:19-31 | - |
| 27. దాసుడు - యజమాని | - | - | 17:7-10 | - |
| 28. విధవరాలు-విసిగిన న్యాయాధిపతి | - | - | 18:1-8 | - |
| 29. పరిసయ్యుడు - సుంకరి | - | - | 18:9-14 | - |
| 30. ద్రాక్షతోటలో పనివారు | 20:1-16 | - | - | - |
| 31. మీనాలతో వ్యాపారం | - | - | 19:11-27 | - |
| 32. ఇద్దరు కుమారులు | 21:28-32 | - | - | - |
| 33. ద్రాక్షతోట గుత్తకాపులు | 21:33-46 | 12:1-12 | 20:9-19 | - |
| 34.పెండ్లి వస్త్రములేని వ్యక్తి | 22:1-14 | - | - | - |
| 35. అంజూరపు చెట్టు | 24:32-35 | 13:28-31 | 21:29-33 | - |
| 36. బుద్ధిగల-బుద్ధిలేని కన్యకలు | 25:1-13 | - | - | - |
| 37. తలాంతు వ్యాపారులు | 25:1-30 | - | - | - |
| 38. గొఱ్ఱెలను వేరు చేయుట | 25:31-46 | - | - | - |
| 39. విందు బీదలకే చేయమని | - | - | 14:12 | - |

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆయన పేరేమో నీకు తెలియునా? | 2-3 |
| 2. | ఆది అపోస్తలులు ఉచ్ఛరించిన నామము | 4-5 |
| 3. | బైబిలు పండుగలు | 6 |
| 4. | యషువ మెస్సీయ జన్మదినం | 7 |
| 5. | యషువ మెస్సీయ జననమును తెల్పు పట్టీ | 8 |
| 6. | యషువ మెస్సీయ, ఆయన శిష్యుల కాలంలో ఆదివారం సంఘాలు ఎక్కడ? | 9-19 |
| 7. | ఆదివారం ఆరాధన ఎలా వచ్చింది? | 20 |
| 8. | యేసు నామ బ్రన్‌హమైట్స్ వారలారా! భ్రమపర్చకండి | 21 |
| 9. | యషువ మెస్సీయ నిజమరణ పునరుత్థాన దినములు | 22 |
| 10. | మూడు రాత్రులు - మూడు పగళ్ళు తెల్పు పట్టీ | 23 |
| 11. | ఈ క్రొత్త సంవత్సరము ఎవరిది? ఎవరు ప్రవేశపెట్టారు? | 24-26 |
| 12. | డిశంబర్ 25న ఎవరు పుట్టారో మీకు తెలుసా? | 27-29 |
| 13. | ఆది అపోస్తలుల కాలంలో అబద్ధ బోధకులు? | 30-31 |
| 14. | ఒకే ఒక నిజమైన సమాజము | 32-34 |
| 15. | మీరు పొందిన బాప్తీస్మం వాక్యానుసారమేనా? | 35-37 |
| 16. | ఆది అపోస్తలులకు యేసుక్రీస్తు నామము తెలుసా? | 38 |
| 17. | అపోస్తలుల బోధయే యషువ మెస్సీయ నామం | 39-41 |
| 18. | ఆది అపోస్తలులు ఏమి బోధించారు? | 42-44 |

# ఆయన పేరేమో నీకు తెలియునా?

యావె సర్వలోకమునకు రాజైయుండును, ఆ దినమున యావె ఒక్కడే అనియు, ఆయనకు పేరు ఒక్కటే అనియు తెలియబడును. జెకర్యా 14:9 ఆయన పేరేమో ఆయన కుమారుని పేరేమో నీకు తెలిసియున్నదా? సామెతలు 30:4, నేను నా తండ్రి నామములో వచ్చియున్నాను. యోహాను 5:43. మోషేతో ఎలోహీం మాట్లాడు చున్నప్పుడు ఆయన పేరును గూర్చి మోషే అడిగినప్పుడు "నేను ఉన్నవాడను అనువాడనైయున్నానని" చెప్పెను. నిర్గమ 3:13,14,15 వరకూ చదవండి. ఆయన తన జ్ఞాపకార్థ నామమును హెబ్రీ భాషలో "యావె" అని చెప్పాడు. యోద్.హె.వావ్.హె **(YHWH)** అను నాలుగు హెబ్రీ పదముల కలయికయే "యావె". **"య"** అనునది ఆయన సంక్షిప్త నామము కీర్తనలు 68:4, 26:4, 38:11, నీ పేరు నాకు పెట్టబడెను అని యిర్మీయా అంటున్నాడు. యిర్మీయా15:16, నీ పేరు పెట్టబడిన యీ పట్టణము అని దానియేలు యరూషలేం గూర్చి అంటున్నాడు. దానియేలు 9:18. యిర్మియలోను యరూషలేంలోను ఆయన పేరు **"య"** అని గుర్తించగలం. అటులనే ప్రవక్తల పేర్ల వెనుకను, ముందును కూడా ఆయన పేరు తగిలించబడింది. ఏలి**య**, జెఫన్**య**, జెక**ర్య**, యెష**యా** మొ॥నవి. ప్రకటన 19:1లో హల్లెలూయ అని ఉంది అల్లెలూ అంటే స్తుతించుడి అని అర్థం, **య** అంటే యావె. అల్లెలూయ అంటే యావెను స్తుతించుడి అని అర్థం.

అటులనే ఏల్, ఎలోహీం అనునవి హెబ్రీ పదములు (ఇమ్మానుఏల్, నతానిఏల్, గమనిఏల్)

ఆదికాండము 1:1 హెబ్రీ బైబిల్లో ఏమని ఉందంటే "బేరేషిత్ బారా ఎలోహీమ్ ఎత్ హషెమయీామ్ వేయ్ హా ఆరెట్స్" అంటే "ఆదియందు ఎలోహీమ్ భూమ్యాకాశములను సృజించెను." మన గ్రుడ్డి బైబిల్ సొసైటీ వారు మరియు బైబిలును తర్జుమా చేసిన గ్రుడ్డి సోదరులు చేసిన ఘోరమైన మోసం ఏమంటే బైబిలును ఆదిమ హెబ్రీ భాషనుండే భాషాంతరము చేసామని వ్రాస్తూ......

**ఎలోహీమ్ అని ఉండవలసిన చోట దేవుడు/దేవా అని,**
**యావె అని ఉండవలసిన చోట యెహోవా/ప్రభువా అని,**
**యషువ అని ఉండవలసిన చోట యేసు అని,**
**మెస్సీయ అని ఉండవలసిన చోట క్రీస్తు అని,**

తప్పుడు తర్జుమా చేసి, భాష భాషకూ ఆయన పేరును మార్చి వేసినారు.

ముస్లింలు తమ దైవాన్ని "అల్లా" అని పిలుస్తారు. ముస్లింలు ఏ దేశంలో ఉన్నా, ఏ ప్రాంతంలో ఉన్నా "అల్లా" అనే అంటారు గాని, "అల్లా"ను రకరకాల పేర్లతో పిలవరే? మరి మనమేమిటి? తెలుగువాడు యేసుక్రీస్తు అని, ఇంగ్లీషువాడు జీసస్ క్రైస్ట్ అని, ఇతరితర భాషలలో ఇతరితర పేర్లతో అంటున్నాము? భాష భాషకూ పేరు మారిపోతుందా? అసలు యేసుక్రీస్తు అంటే "యశోద సుతుడైన క్రిష్ణుని స్తుతించుట" అని ఒకడు అన్నాడు. గనుక

యేసుక్రీస్తు అనే పదం బైబిల్లో ఎక్కడ నుండి వచ్చిందో కాస్త ఆలోచించవలసిన విషయమే.

యషువ మెస్సీయ - నేను నా తండ్రినామములో వచ్చాను అన్నాడు. **"య"** అనగా యావె, **"షువ"** అనగా రక్షణ, యషువ అంటే యావె రక్షణ లేక యావె రక్షకుడు అని అర్థం. ఆయన పేరునే సాతాను మరుగుచేసి బైబిలు సొసైటి వారి ద్వారా ప్రజలను ఇంత అంధత్వంలో నెట్టివేసిందంటే పెద్ద పెద్ద వారమను వారంతా ఏమి చేస్తున్నారు? రేడియోల్లో గాని, టీ.వి.ల్లో గాని, మాట్లాడేవారి నోటి నుండి "యావె-యషువ మెస్సీయ-ఎలోహీం" అనే పదాలే బయటకు రాకుండా వారి నోళ్ళు నొక్కివేయబడినవి. యోహాను 4:25లో క్రీస్తనబడిన మెస్సీయ అని వ్రాసారు. దానియేలు 9:25లో చూడండి అభిషిక్తుడు అనుమాటకు ఫుట్‌నోట్‌లో మెస్సీయ అని ఉంది. అది క్రొ॥ని॥లో యోహాను 1:21, 42కి వచ్చేసరికి ఫుట్‌నోట్‌లో క్రీస్తుగా మారిపోయింది. ఇది సాతాను భాషాంతరం గాక పరిశుద్ధాత్మ ప్రేరేపణతో జరిగిన భాషాంతరమా? బైబిలు సొసైటీ వారి మోసమును గమనించండి. పాత నిబంధన హెబ్రీలో వ్రాయబడి, క్రొత్త నిబంధన గ్రీకులో వ్రాయబడుట ఏమిటి? ఇందులో ఉన్న మోసాన్ని మీరు గుర్తించారా? మెస్సీయ ఆయన శిష్యులు హెబ్రీయులైయుండి గ్రీకులో ఎలా వ్రాసారు? ఆలోచించండి. ఈసన్ క్రిస్టోస్, బాప్టిజో అనునవి గ్రీకు పదాలు మరి వాటి యొక్క హెబ్రీ పదాలు ఏమైయున్నవో ఈ బైబిలు సొసైటీ మోసగాళ్ళే చెప్పాలి. ఇలాంటి తప్పులు అనేకమైనవి బైబిలుసొసైటీవారు చేసారు. బైబిలుకు కలిపి-చెరిపి పాడుచేసింది వీరే. అందువలననే అనేక విషయాలకు బోధకులు సరియైన సమాధానం చెప్పలేకపోవు చున్నారు. ఋజువులు నేను దాచి ఉంచాను. వీళ్ళు చేసిన మోసం వలనే ఇన్ని మతశాఖలు ఏర్పడ్డాయి.

గనుక ప్రియ సహోదరుడా! సహోదరీ! ముందు ఆయన పేరును/నామమును తెలుసుకో, ఆ నామములో ప్రార్థించు, బాప్తిస్మం పొందు, ఆ నామమే రక్షణ నామమని గుర్తెరిగి ఆ నామమును ప్రకటించుము. ఆ నామమే యావె, యషువ మెస్సియ.

"ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను." అ॥కార్య 4:12

యావె నామమును బట్టి ప్రార్ధన చేయువాడెవడో వాడు రక్షింపబడును. రోమా 10:13

గనుక ఆయన నిజమైన నామమును తెలుసుకొని, అందులో బాప్తిస్మము పొంది ఆ నామమును ఉచ్ఛరించి ప్రార్థించవలయును. అట్లు కానిచో మన పని యిర్మియా 8:20వలె ఉండును. గనుక ఆయన నామము విషయములో జాగ్రత్త కలిగి ఉండుము.

- **మన పరమ తండ్రి యొక్క పేరు యావె**

  **యెహోవ అనునది 1520 సం॥లో పీటర్ గలెటిన్ అను వాని ద్వారా ప్రవేశ పెట్ట బడినది. (వికీపీడియాలో చదవండి.)**
- **యేసుక్రీస్తు అనే పేరు ఆనందరాయరు అనే బ్రాహ్మణుడి ద్వారా తెలుగులో పెట్ట బడినది. (తెలుగు బైబిలు చరిత్ర చదవండి.)**

# ఆది అపోస్తలులు ఉచ్చరించిన నామము

ప్రియ సహోదర-సహోదరీల్లారా ! మనం చదివే తెలుగు బైబిలు AD 1818లో వచ్చినది. "బైబిల్ సమాచారమ్" పుస్తకం 135-143 పేజీలలో గల తెలుగు బైబిలు చరిత్ర చదవండి. 17వ శతాబ్ధం వరకూ "యేసుక్రీస్తు" అని పేరు ఎవరికీ తెలియదు. తెలుగు బైబిలుకి ముందు మన ఇండియా దేశంలో బ్రిటీషర్సు ఉన్నారు. వారివద్ద ఇంగ్లీషు బైబిలు మాత్రమే ఉంది. వారు "జీసస్ క్రైస్ట్" అని పిలిచేవారు. AD 1611 లోని ఇంగ్లీషు బైబిల్లో మీరు చూస్తే "ఈసస్ క్రైస్ట్" (Iesus Christ) అని మాత్రమే ఉంది. అందుకే సిలువపై పెట్టిన మాట **INRI** అని మనం చూస్తూ ఉన్నాము. వాస్తవానికి అది మూడు భాషల్లో వ్రాయబడి ఉన్నట్లు లేఖనము మనకు ఋజువుచేస్తుంది. (యోహాను 19:20)

**హెబ్రీ** యషువ హ నబ్రీ మలెక్‌హ యెహూదిమ్

**గ్రీకు** యషువ హో నజోరయోస్ హో బాసిలియస్ ఐయోడయన్

**రోమా** యషువ నజరీనస్ రెక్స్ ఇడోరమ్ (**INRI**)

**AD** 1611 బైబిలుకి ముందు గ్రీకు బైబిలు ఉంది. అందులో "ఈసోస్ క్రిస్టోస్" అని వ్రాయబడి ఉంది. అంతకు ముందున్న అపోస్తలుల వ్రాతలో "యషువ హ మెషియాక్" అని ఉంది. గనుక ఆది అపోస్తలులు బోధించిన రక్షణ నామము "యషువ మెస్సీయ". ఆది అపోస్తలులంతా తోరాను/ధర్మశాస్త్రమును హెబ్రీలో మాత్రమే చదివెడివారు, మెస్సీయ కూడా హెబ్రీ భాషలోనే మాట్లాడినాడు. (అ॥కార్య 22:2, 26:14) హెబ్రీ భాష వారి మాతృభాష గనుకనే వారు ఆయనను "యషువ మెస్సీయ" అని పిలిచెడివారు అది ఆయన ఖచ్చితమైన, స్వచ్ఛమైన నామము, అధ్యయనబైబిలు 1400 పేజీలోని 1:21 ఫుట్‌నోట్‌లో చూడండి.

మెస్సీయ మరణానంతరము అపోస్తలులు తోరాలోని యషువను బోధిస్తూ అన్యజనులకు ముందుగా వ్రాసిన పత్రిక ఏమంటే, అన్యజనులకు సున్నతి అవసరం లేదనే పత్రిక (అ॥కార్య. 15:19,20, 23,31) తరువాతశూణ 40-100 వరకూ తోరాలోని 325 ప్రవచనములకు పైగా తీసుకొని క్రొత్త నిబంధన పుస్తకములు వ్రాసారు. అవి గ్రీకులోనికి, ఇంగ్లీషు, మొ॥గు ఇతర భాషలలోనికి తర్జుమా చేయబడుచూ, భాష భాషకు ఆయన పేరును మార్చివేస్తూ సాతాను ఆయన నిజమైన నామమును మనకు మరుగు చేసియున్నాడు. హల్లెలూయ, ఆమేన్ మొ॥గు కొన్ని పదములు మాత్రం అన్నిభాషలలోను అలాగే ఉంచారు. గనుక రక్షణ నామమైన "యషువ మెస్సీయ" నామము మరుగున పడిపోయింది. మొదటి శతాబ్ధంలో యషువ మెస్సీయ. శిష్యుడైన తోమా గారు ఇండియాకు వచ్చి "యషువ మెస్సీయ" నామమును ప్రకటించి, బాప్తీస్మములిచ్చినట్లు చరిత్ర ఋజువు పర్చు చున్నది.

ఆది అపొస్తలులంతా "యషువ మెస్సీయ" నామమును భోధించారు. ఆ నామములోనే బాప్తీస్మములిచ్చి, రక్షణ నామముగా ప్రకటించారు, ఆ నామము కొరకు పోరాడమన్నారు (అ॥కార్య 2:38, 4:12, యూదా 1:3) మనుష్యులు తప్పుగా తర్జుమాచేసి పెట్టిన నామములో (ఈసోస్ క్రిస్టోస్, ఈసస్ క్రైస్ట్, జీసస్ క్రైస్ట్, యేసుక్రీస్తు, ఈసామస్సీ మొ॥నవి) రక్షణ లేదు, ఉండదు. ఆది అపొస్తలుల పునాదిపై మీరు లేకపోతే మీరు పరలోకం వెళ్ళరు. అన్ని క్రైస్తవ మతశాఖలు "యషువ మెస్సీయ నామమును" బోధించుట లేదు. పైగా ఆ నామముపై తిరుగుబాటు చేయుచున్నారు. గనుక వారి మోసములో పడి పరలోకం పోగొట్టుకొనక నేడైనా కళ్ళుతెరచుకొని సత్యమును గ్రహించి సత్య సంబంధులు కండి.

- యావె దూత స్వప్నమందు యోసేపుకు ప్రత్యక్షమై, పుట్టబోవు శిశువునకు పెట్టబోవు పేరు యషువ అని చెప్పింది. మత్తయి **1 : 18-25**
- గాబ్రియేలును యావె దూత కన్య మరియ యొద్దకు వచ్చి, పుట్టబోవు శిశువునకు పెట్టబోవు పేరు యషువ అని చెప్పింది లూకా **1 : 26-31**
- యెనిమిదవ దినమున పుట్టిన ఆ శిశువుకు యషువ అను పేరు పెట్టిరి.
- అపోస్తలుడైన సౌలుకు దమస్కు రోడ్డులో ప్రత్యక్షమై హెబ్రీ భాషలో చెప్పిన పేరు యషువ అ॥ కార్యములు **26 : 14**
- యావె అనునది ఆయన నిరంతర నామము నిర్గమ **13 :14,15** భాష భాషకు పేరు మారదు ప్రపంచమంతా ఆయన పేరు యావె రోమా **9 : 17**

ఇమ్మానుయేల్ అంటే తెలుసా?
ఎల్‌హీమ్ మనకు తోడని అర్థము. అంతేగాని ఎల్‌హీమ్ కుమారుడు
మనకు తోడని అర్థం కాదు.

హల్లెలూయా అంటే తెలుసా?
హల్లెలూ = స్తుతించుడి
య = యావె
యావెను స్తుతించుడి అని అర్థం.

ఆది అపోస్తలులు బోధించిన నామము
యషువ మెస్సీయ అనునది మాత్రమే
యేసుక్రీస్తు అనే పేరు కేవలం తెలుగు బైబిలు **(1818)**
వచ్చిన నాటినుండే తెలుసు. తెలుగు బైబిలు చరిత్ర చదవండి తెలుస్తుంది

# బైబిలు పండుగలు

పరిశుద్ధ గ్రంథములో పరమతండ్రియైన యావె మనకు అనుగ్రహించిన పండుగలు చాలా విలువైనవి. అర్థవంతమైనవి, సంతోషింపతగినవి. పాత నిబంధనలోని భక్తులేకాదు క్రొత్త నిబంధనలో భక్తులు సహితం వాటిని ఆచరించారు. అవే నిజమైన పండుగలు, యషువ మెస్సీయ మరియు ఆయన శిష్యులు, తరువాత వారి అనుచరులు ఆచరించారు. వారే గదా మన మాదిరి? మరి మనము కూడా ఆచరించాలి గదా! అందుకే క్రొత్త నిబంధనలో వారు ఆచరించిన విషయాలు చదవండి. వారి మాదిరిని వెంబడించండి. క్రొత్త నిబంధనలో మెస్సీయ శిష్యులు ఆచరించినవి చదవండి.

| బైబిలులోని యావె పండుగలు | క్రొత్త నిబంధనలో మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించినవి |
|---|---|
| 1. క్రొత్త సంవత్సర పండుగ ఆబీబ్/నీసాన్ 1 ఎస్తేరు 3:7, నిర్గమ 12:2 | మనకు మార్చి-ఏప్రిల్ నెలలో వచ్చు దీనినే సంవత్సరాది/ఉగాది అని అంటారు. ఇది బైబిలు పండుగ, నిర్గమ 40:2, ద్వితీ 11:12, కీర్తనలు 65:11, 2 దిన 29:17, ఎజ్రా 10:17 |
| 2. పస్కా పండుగ ఆబీబ్/నీసాన్ 14 లేవీ 23:5 | మనకు మార్చి-ఏప్రిల్ నెలలో వచ్చును. మెస్సీయ మరణదినమునకు సాదృశ్యము. రొట్టె-ద్రాక్షరసం తీసుకుంటూ పాదప్రక్షాళణతో ఆచరించ వలసిన పండుగ, నిర్గమ 13:10, మార్కు 14:1-35, అ॥కార్య 12:4, 20:6, 1 కొరింథీ 11:23-31 |
| 3. పులియని రొట్టెల పండుగ ఆబీబ్/ నీసాన్ 15-21 లేవి 23:6-8 | మనకు మార్చి-ఏప్రిల్ నెలలో వచ్చును. పులిపిండిలేని ఆత్మీయ జీవిత మును గూర్చి తెలియపరుస్తున్న పండుగ అ॥కార్య 12:3, 20:6, 1 కొరింథి 5:8 |
| 4. వారముల పండుగ (పెంతెకొస్తు పండుగ) సీవాన్‌లో మొదటి దినము లేవి. 23:9-21 | మనకు మే-జూన్ నెలలో వచ్చును, వారములోని మొదటి దినమున వచ్చును. పరిశుద్ధాత్మకు సాదృశ్యమైన పండుగ అ॥కార్య 2:1, 20:16, 1 కొరింథి 16:9 |
| 5. జ్ఞాపకార్ధ శృంగధ్వని పండుగ ఏతనీమ్ 1 లేవి 23:23-25 | మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది మెస్సీయ రెండవ రాకడను తెలియజేయు పండుగ 2 థెస్స 4:16 |
| 6. పాప ప్రాయశ్చిత్తార్ధదినము (ఉపవాసదినము) ఏతనీమ్ 10 లేవి 23:26-32 | మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది మెస్సీయ రక్తము ద్వారా మనకు పాప ప్రాయశ్చిత్తము జరుగునని తెలియపరచు దినము అ॥ కార్య 27:9 |
| 7. పర్ణశాలల పండుగ (గుడార ముల పండుగ) ఏతనీమ్ 15-21, లేవీ 23:33-35, 39:44 | మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది మెస్సీయ జన్మదిన మును తెలియపరచు పండుగ, యోహాను 7:12-14-37, అ॥కార్య 18:21 ఇంగ్లీషు బైబిల్లో చదవండి. |
| 8. అంత్యదినమైన మహాదినము 1ఏతనీమ్ 22 లేవీ 23:36-39 | మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది రాబోయే తీర్పు దినమునకు సాదృశ్యమైయున్నది. యోహాను 7:37 |
| 9. వారపు విశ్రాంతిదినము ప్రతి నెలకు 4,5 దినములు లేవి23:3 | ఇది ప్రతి వారాంతమున వచ్చును, ఆరు దినములు పనిచేయు దినములు యెహె 46:11, లూకా 13:14, ఏడవ దినము విశ్రాంతి దినము మత్తయి 28:1, మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించారు, మత్తయి 24:20, లూకా 4:16, హెబ్రీ 4:9, అ॥కార్య 17:2 |
| 10. నెలపొడుపు దినము-ప్రతీ నెల ఆరంభ దినము సంఖ్య 10:10, 28:11 | ఇది ప్రతి బైబిలు నెల మొదటి దినమున వచ్చును, భక్తులు ఆచరించిరి. ఆచరించమని వ్రాయబడినది. 2 రాజులు 4:23, యెషయా 66:23, కొలస్సీ 2:16,17 |

**గమనిక : జనవరి 1 క్రొత్త సం॥ము, డిశంబర్ 31 వాచ్‌నైట్ సర్వీస్, లెంట్, గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే, క్రిస్టమస్ అనునవి, బైబిల్లోలేని పండుగలు, ఇవి అన్యాచారము నుండి క్రైస్తవ్యమునకు సంక్రమించినవి. వీటికి బైబిలు వాక్యాధారములు లేవు.**

# యషువ మెస్సీయ జన్మదినం

డిశెంబరు 25న మెస్సీయ పుట్టలేదనే సంగతి క్రిస్ట్మస్ గురించి బోధించేవారికి, ఆచరించేవారికి తెలుసు. దీనికి బైబిలు వాక్యాధారములు ఏమీలేవు. ఇది కేవలం రోమన్ కేథలిక్కులు గ్రుడ్డిగా ప్రవేశపెట్టినదే గాని, చారిత్రాత్మక ఋజువులుగాని వాక్యాధారములుగాని లేవు. గనుక డిశెంబర్ 25 అనునది 100% సాతాను బోధ. ఇది సాతాను బోధకుల ఆచార సాంప్రదాయం మాత్రమే, ఆది అపోస్తులులకు క్రిస్మస్ పండుగ తెలియదు. వారు చేయలేదు.

అయితే బైబిల్లో ఆయన జననమునకు ఆధారములు ఉన్నవి దయతో క్రింది భాగములోని పటమును జాగ్రత్తగా పరిశీలించమని మనవి చేయుచున్నాను. బాప్తీస్మమిచ్చు యోహాను, యషువ మెస్సీయ యొక్క జననములు ఎలా ముడిపడియున్నవో, అది ఎలా వేద సమ్మతమో మిమ్మును గ్రహించగోరుచున్నాము. జెకర్యా "అబీయా" తరగతికి చెంది యాజక క్రమము జరగించుచుండగా యావె దూత వచ్చి అతనితో మాట్లాడినట్లుగా మనం లూకా 1:5-23 నందు చదవగలము. రాజైన దావీదు యాజకులను 24 తరగతులుగా విభజించినట్లు 1 దిన. 24:7-18 ఋజువుపర్చుచున్నది. అందులో అబీయా తరగతి ఎనిమిదవ పక్షమునకు వచ్చుచున్నది. అంటే ఈ జెకర్యా యూదుల నాల్గవ నెలయైన తమ్మూజ్ 16వ తేదీ నుండి 29వ తేదీ వరకు అతను తన యాజకత్వం జరిగించవలసియున్నాడు. జరిగించుచున్న సందర్భములోనే యావె దూత యోహాను యొక్క జననమును గూర్చి తెలిపినాడు.

తన యాజకత్వం ముగించుకొని అవ్ అను ఐదవ మాసము 1వ తేదికి ఇల్లు చేరినాడు. లూకా 1:23 అదేరోజు తన భార్యయైన ఎలీసబెతు గర్భము ధరించి అయిదు నెలలు ఇతరులకు కంటపడకుండెను. లూకా 1:24,25 ఎలీసబెతుకు ఆరవ నెల సమయంలో కన్య మరియకు మెస్సీయ జననవార్తను గాబ్రియేలను యావె దూత ద్వారా తెలుపబడెను. లూకా 1:26-38 వైద్య శాస్త్ర రీత్యా మగశిశువు 280 దినములకు జన్మించును వీరి నెలల తారతమ్యమును సమయమును గమనించండి.

**ఎలీసబెతు**

| | | | |
|---|---|---|---|
| 1. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 2. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 3. | 7వ నెల | ఏతనీమ్ | 30 దినములు |
| 4. | 8వ నెల | బూల్ | 29 దినములు |
| 5. | 9వ నెల | కిస్లేవ్ | 30 దినములు |
| 6. | 10వ నెల | టెబేత్ | 29 దినములు |
| 7. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 8. | 12వ నెల | ఆదార్ | 29 దినములు |
| 9. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 10. | 2వ నెల | జీవ్ | 14 దినములు |
| | | | 280 దినములు |

బాప్తీస్మమిచ్చే యోహాను బైబిలు క్యాలెండర్ ప్రకారం 2వ నెలయైన జీవ్ (ఏప్రిల్-మే) 14వ తేదీన జన్మించాడు

**కన్య మరియ**

| | | | |
|---|---|---|---|
| 1. | 10వ నెల | టేబేత్ | 29 దినములు |
| 2. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 3 | 12వ నెల | ఆదార్ | 29 దినములు |
| 4. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 5. | 2వ నెల | జీవ్ | 29 దినములు |
| 6. | 3వ నెల | సీవాన్ | 30 దినములు |
| 7. | 4వ నెల | తమ్మూజ్ | 29 దినములు |
| 8. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 9. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 10. | 7వ నెల | ఏతనీమ్ | 15 దినములు |
| | | | 280 దినములు |

యషువ మెస్సీయ బైబిలు క్యాలెండర్ ప్రకారం ఏడవ నెలయైన ఏతానీమ్ (సెప్టెంబర్-అక్టోబర్) 15వ తేదీన జన్మించాడు.

# యషువ మెస్సీయ జననము తెలుపు పట్టీ, ఇంగ్లీష్ నెలలు, తెలుగు నెలలుకి సరిపోవు హెబ్రీ నెలలు (బైబిల్ నెలలు)

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మార్చి-ఏప్రిల్ | ఏప్రిల్-మే | మే-జూన్ | జూన్-జూలై | జూలై-ఆగష్టు | ఆగష్టు-సెప్టెంబర్ | సెప్టెంబర్-అక్టోబర్ | అక్టోబర్-నవంబర్ | నవంబర్-డిశంబర్ | డిశంబర్-జనవరి | | జనవరి-ఫిబ్రవరి |
| ఫిబ్రవరి/చైత్రము/మార్చి | వైశాఖము | జ్యేష్ఠము | ఆషాఢము | శ్రావణము | భాద్రపదము | ఆశ్వయుజము | కార్తీకము | మార్గశిరము | పుష్యము | మాఘము | ఫాల్గుణము |
| 1వ నెల 30<br>1 దిన॥ 27:2 | 2వ నెల 29<br>1 దిన॥ 27:4 | 3వ నెల 30<br>1 దిన॥ 27:5 | 4వ నెల 29<br>1దిన॥27:7 | 5వ నెల 30<br>1దిన॥27:8 | 6వ నెల 29<br>1దిన27:9 | 7వ నెల 30<br>1 దిన 27:10 | 8వ నెల 29<br>1 దిన 27:11 | 9వ నెల 30<br>1దిన॥27:12 | 10వ నెల 29<br>1దిన॥27:13 | 11వ నెల 30<br>1 దిన 27:14 | 1వ నెల 29<br>1 దిన॥ 27:15 |
| నీసాన్<br>ఎస్తేరు3:7 | జీవ్<br>1 రాజులు 6:1 | సీవాన్<br>ఎస్తేరు 8:9 | తమ్మూజ్<br>జెకర్యా 8:19 | అవ్<br>ఎజ్రా 7:9 | ఏలూల్<br>నెహెమ్యా 6:15 | ఏతనీమ్<br>1 రాజులు 8:2 | బూల్<br>1 రాజులు 6:38 | కిస్లేవ్<br>నెహెమ్యా 1:1 | టెబేత్<br>ఎస్తేరు 16 | శెబాట్<br>ఎస్తేరు 1:7 | ఆదార్<br>ఎస్తేరు 3:7 |

## రాజైన దావీదు ద్వారా సంవత్సరమునకు 24 తరగతులుగా విభజించబడిన యాజకులు వారి పక్షకాలములు 1 దిన వృత్తాంతములు 24:7-18

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యెహోయారీబు | యెదాయా | హారీము | శెయోరీము | మల్కీయా | మీయామిను | హక్కోజు | అబీయా | యేషూవా | షెకన్యా | ఎల్యాషీబు | యాకీము |
| 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 |
| ఎలీసబెతుకు తొమ్మిదవ నెల | | ఎలీసబెతుకు పదియవనెల 14వ తేదీకి 280 రోజులు | | | | | లూకా 1:5<br>లూకా 1:8 | ఎలీసబెతుకు మొదటినెల | | ఎలీసబెతుకు రెండవ నెల | |
| కన్యమరియకు నాల్గవ నెల | | కన్యమరియకు ఐదవ నెల | | కన్యమరియకు ఆరవ నెల | | కన్యమరియకు ఏడవ నెల | | కన్యమరియకు ఎనిమిదవ నెల | | కన్యమరియకు తొమ్మిదవ నెల | |

| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| హుప్పా | యెషెబాబు | బిల్గా | ఇమ్మేరు | హెజీరు | పిప్సేసు | పెతహయా | యెహెజ్కేలు | యాకీను | గామూలు | దెలాయ్యా | మయజ్యా |
| 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 |
| కన్యమరియకు పదవ నెల 15వ తేదీకి 280 రోజులు | | | | | | | | | | | |
| ఎలీసబెతుకు మూడవనెల | | ఎలీసబెతుకు నాలుగవనెల | | ఎలీసబెతుకు ఐదవ నెల | | ఎలీసబెతుకు ఆరవ నెల | | ఎలీసబెతుకు ఏడవ నెల | | ఎలీసబెతుకు ఎనిమిదవ నెల | |
| | | | | | | కన్యమరియకు మొదటినెల | | కన్యమరియకు రెండవ నెల | | కన్యమరియకు మూడవ నెల | |

Designed by:
Bro. Issac E. Kusuma

**ఎలీసబెతు అవ్ అనే ఐదవ నెలలో గర్భం ధరించి జీవ్ అనే రెండవ నెల 14వ తేదీకి 280 రోజులు పూర్తి చేసుకుని బాప్తీస్మమిచ్చే యోహానుకు జన్మనిచ్చింది.**

**కన్య మరియ టెబేతు అనే పదవ నెలలో గర్భం ధరించి ఏతనీము/టిష్రి అనే 15వ తేదీకి 280 రోజులు పూర్తిచేసుకుని లోకరక్షకుడైన యషువ మెస్సీయకు జన్మనిచ్చింది.**

# యషువ మెస్సీయ, ఆయన శిష్యుల కాలంలో (మొదటి శతాబ్దంలో) ఆదివారం ఆరాధన సంఘాలు ఎక్కడ?

క్రైస్తవ బోధకులు చెప్పే ఘోరమైన అబద్ధములు ఏమంటే – ఆదివారం పునరుత్థాన దినమని, – ఆదివారం ప్రభురాత్రి భోజనమని, – ఆదివారం చందా ప్రోగుచేయుదినమని చెపుతున్నారు. అయితే ఈ మాటలన్నీ పచ్చి అబద్ధములని వాక్యం ఋజువు చేయుచున్నది. క్రొత్త నిబంధనలో ఆదివారం అనే మాట ఎనిమిదిసార్లు మాత్రమే వ్రాయబడినది. ఇంగ్లిష్‌లో అయితే "The first day of the week" వారములోని మొదటి దినము అని వ్రాయబడినది. ఆదివారము అనుమాట 1) మత్తయి 28:1, 2) మార్కు 16:9,4, 3) లూకా 24:1, 4) యోహాను 20:1, 5) యోహాను 20:19, 6) అ॥కార్య 20:7, 7) 1 కొరింథి 16:2లో మాత్రమే కనపించును. ఈ వాక్యములు ఆదివారం ఆరాధనను చేసినట్లు గాని లేక చేయ మన్నట్లుగా గాని మనకు ఋజువు చేయుటలేదు. అపోస్తలులందరూ యావె నియామకకాలములను బట్టి (లేవీ 23వ అధ్యాయము, యోబు 24:1 యెహెజ్కేలు 46:1, 3,9) మాత్రమే వారు క్రొత్తనిబంధనలో ఆరాధనలు చేసినారు. అటులనే పండుగలను ఆచరించారు. నిజమైన విశ్వాసికి యషువ మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించిన విధానములు మాత్రమే సమ్మతింపదగినవి, ఆ వివరణలు ఇప్పుడు చూద్దామా! సమాజమందిరములు ఎల్లప్పుడు విశ్రాంతిదినముననే తెరువబడును యెహెజ్కేలు 46:1 అందువలనే మెస్సీయ, అపోస్తలులు సమాజమందిరములలో బోధించెను.

యషువ మెస్సీయ వాడుక (లూకా 4:16, 1పేతురు 2:21)

| యషువ మెస్సీయ షబ్బాత్ (విశ్రాంతిదినం) శనివారమున బోధించుట | | ఆదివారం |
|---|---|---|
| 1. మత్తయి 4:2: | యషువ వారి సమాజమందిరములలో బోధించుచూ (ఎలోహీం) రాజ్యమున గూర్చిన సువార్తను ప్రకటించుచూ, ప్రజలలోని ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచూ గలిలయయందంతట సంచరించెను. | ? |
| 2.మత్తయి 9:35: | యషువ వారి సమాజమందిరములలో బోధించుచూ రాజ్యసువార్త ప్రకటించుచూ, ప్రతివిధమైన రోగమును, ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుచూ, సమస్త పట్టణముల యందును, గ్రామముల యందును సంచారము చేసెను. | ? |
| 3.మత్తయి 12:8: | కాగా మనుష్యకుమారుడు విశ్రాంతిదినమునకు సర్వాధికారియై యున్నాడు. | ? |
| 4. మత్తయి 12:9: | ఆయన అక్కడ నుండి వెళ్ళి వారి సమాజమందిరములో ప్రవేశించినప్పుడు..........! | ? |
| 5. మత్తయి 13:53: | యషువ ఈ ఉపమానములు చెప్పి చాలించిన తరువాత ఆయన అక్కడ నుండి వెళ్ళి స్వదేశమునకు వచ్చి, సమాజమందిరములో వారికి బోధించుచుండెను. | ? |
| 6. మత్తయి 24:20: | అప్పుడు మహాశ్రమ కలుగును గనుక మీరు పారిపోవుట చలికాలమందైనను విశ్రాంతిదినమందైనను సంభవింపకుండ వలెనని ప్రార్థించుడి. | ? |
| 7. మార్కు 1:21: | అంతట వారు కపెర్నహూములోనికి వెళ్ళిరి. వెంటనే ఆయన విశ్రాంతిదినమున సమాజమందిరములోనికి పోయి బోధించెను | ? |
| 8.మార్కు 1:39: | ఆయన గలిలయయందంతట వారి సమాజమందిరములలో ప్రకటించుచు దయ్యములను వెళ్ళగొట్టుచూ నుండెను | ? |
| 9. మార్కు 2:28: | అందువలన మనుష్యకుమారుడు విశ్రాంతిదినమునకును | |

| | | |
|---|---|---|
| | సర్వాధికారియై యున్నాడని వారితో చెప్పెను. | ? |
| **యషువ మెస్సీయ ఆదివారం** | **షబ్బాత్ (విశ్రాంతిదినం) శనివారమున బోధించుట** | |
| 10. మార్కు 3:1: | సమాజమందిరములో ఆయన మరల ప్రవేశింపగా అక్కడ ఊచచెయ్యి గలవాడు ఒకడుండెను. | ? |
| 11. మార్కు 6:2: | విశ్రాంతిదినమున వచ్చినప్పుడు ఆయన సమాజమందిరములో బోధింపనారంభించెను. | ? |
| 12. లూకా 4:15: | ఆయన అందరిచేత ఘనతనొంది, వారి సమాజమందిరములలో బోధించుచూ వచ్చెను | ? |
| 13. లూకా 4:16: | తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. తన వాడుక చొప్పున విశ్రాంతిదినమందు సమాజమందిరములోనికి వెళ్ళి,చదువుటకై నిలుచుండగా ప్రవక్తయైన యెషయా గ్రంథము ఆయన చేతికియ్యబడెను. | ? |
| 14. లూకా 4:31: | అప్పుడాయన గలిలయలోని కపెర్నహూము పట్టణమునకు వచ్చి, విశ్రాంతిదినమున వారికి బోధించుచుండెను | ? |
| 15. లూకా 4:44: | తరువాత ఆయన యూదయ సమాజమందిరములో ప్రకటించుచుండెను | ? |
| 16. లూకా 6:5: | కాగా – మనుష్యకుమారుడు విశ్రాంతిదినమునకును యజమానుడని వారితో చెప్పెను | ? |
| 17. లూకా 6:6: | మరియొక విశ్రాంతిదినమున ఆయన సమాజమందిరములోనికి వెళ్ళి బోధించుచున్నప్పుడు | ? |
| 18. లూకా 13:10: | విశ్రాంతిదినమున ఆయన యొక సమాజమందిరములో బోధించుచున్నప్పుడు | ? |
| 19. యోహాను 9:14: | ఆయన కపెర్నహూములో బోధించుచూ సమాజమందిరములో ఈ మాటలు చెప్పెను | ? |
| 20.యెహాను 18:20: | యషువ బురదచేసి వాని కన్నులు తెరచిన దినము విశ్రాంతిదినము | ? |
| 21.యోహాను 18:20: | యషువ–నేను బాహాటముగా లోకము యెదుట మాటలాడితిని యూదులందరు కూడివచ్చు సమాజమందిరములోను దేవాలయములోను ఎల్లప్పుడును బోధించితిని. | ? |

## యషువ మెస్సీయ ఎప్పుడు చనిపోయి ఎప్పుడు లేచాడు?

యషువ మెస్సీయ పస్కా పశువుగా (1 కొరింథీ 5:7) బైబిలు క్యాలెండరు ప్రకారం బైబిలు మొదటి నెలయైన నీసాన్/అబీబ్ 14వ తారీఖున చనిపోవాల్సిఉంది (లేవీ 23:5, సంఖ్యా 28:16) నీసాన్ 14వ తారీఖు పస్కా సిద్ధపరచు దినమైయున్నది. అదే రోజు ఆయన మ్రానుపై మరణించియున్నాడు. నీసాన్ 15వ తారీఖు పులియని రొట్టెల పండుగ మొదటి దినము (మత్తయి 27:62, మార్కు 15:42, లూకా 23:45, యోహాను 19:31) దానినే హెబ్రీబాషలో ఖోదేష్ మిక్రా (పరిశుద్ధ సమాజపుదినము/పండుగ విశ్రాంతిదినము) అని అంటారు. యోనా ప్రవచనం ప్రకారం (యోనా 1:17&మత్తయి 12:39,40) ఆయన సమాధిలో మూడు రాత్రుళ్ళు, మూడు పగళ్ళు ఉండవలసి ఉన్నది. అంటే 72 గంటలు ఆయన సమాధిలో ఉండవలసిఉన్నది. ఆ ప్రకారంగా ఆయన 3 రాత్రుళ్ళు 3 పగళ్ళు భూగర్భంలో ఉండి నీసాన్ 17వ తారీఖు అంత్యదినమున ఆయన లేచియున్నాడు. కనుక ఆయన చనిపోయినది నీసాన్ 14, ఆయన పునరుత్థానుడైనది నీసాన్ 17, ఆదివారం కాదు. చరిత్రకారులు యషువ మెస్సీయ జననమును BC 04 (పర్ణశాలల పండుగలో) నిర్ణయించుట జరిగినది. ఆయన మరణము AD 31లలో (పస్కాపండుగ) జరిగినది. అక్కడికి ఆయన $33^{1/2}$ సంవత్సరములు ఈ భూలోకమందు జీవించి $3^{1/2}$ సం॥రాలు మాత్రమే ఆయన సేవ చేయడం జరిగినది. పస్కాలో ఆయన చనిపోయిన తరువాత ఆ సంవత్సరం నీసాన్ 17వ తారీఖు వారపు విశ్రాంతి దినమైయున్నది. లూకా 23:56 పస్కానుండి వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ) వరకు 7 విశ్రాంతి దినములు లెక్కింపవలసియున్నది లేవీ 23:15, 21 ఇప్పుడు ఆ క్యాలెండర్‌ను పరిశీలించండి.

| 1వ దినము ఆదివారము | 2వ దినము సోమవారము | 3వ దినము మంగళవారము | 4వ దినము బుధవారము | 5వ దినము గురువారము | 6వ దినము శుక్రవారము | 7వ దినము శనివారము | **ఆదివారం** |
|---|---|---|---|---|---|---|---|
| | | | **నీసాన్ 14**<br>**మరణించుట** | నీసాన్ 15 | నీసాన్ 16 | **నీసాన్ 17**<br>**లేచుట** | |
| నీసాన్ 18<br>1 | నీసాన్ 19<br>2 | నీసాన్ 20<br>3 | నీసాన్ 21<br>4 | నీసాన్ 22<br>5 | నీసాన్ 23<br>6 | నీసాన్ 24<br>7(1వా.వి.ది) | |
| నీసాన్ 25<br>8 | నీసాన్ 26<br>9 | నీసాన్ 27<br>10 | నీసాన్ 28<br>11 | నీసాన్ 29<br>12 | నీసాన్ 30<br>13 | జీవ్ 1<br>14(2వా.వి.ది) | |
| జీవ్ 2<br>15 | జీవ్ 3<br>16 | జీవ్ 4<br>17 | జీవ్ 5<br>18 | జీవ్ 6<br>19 | జీవ్ 7<br>20 | జీవ్ 8<br>21(3వా.వి.ది) | ? |
| జీవ్ 9<br>22 | జీవ్ 10<br>23 | జీవ్ 11<br>24 | జీవ్ 12<br>25 | జీవ్ 13<br>26 | జీవ్ 14<br>27 | జీవ్ 15<br>28(4వా.వి.ది) | |
| జీవ్ 16<br>29 | జీవ్ 17<br>30 | జీవ్ 18<br>31 | జీవ్ 19<br>32 | జీవ్ 20<br>33 | జీవ్ 21<br>34 | జీవ్ 22<br>35(5వా.వి.ది) | |
| జీవ్ 23<br>36 | జీవ్ 24<br>37 | జీవ్ 25<br>38 | జీవ్ 26<br>39 | జీవ్ 27<br>40 | జీవ్ 28<br>41 | జీవ్ 29<br>42(6వా.వి.ది) | |
| సీవాన్ 1<br>43 | సీవాన్ 2<br>44 | సీవాన్ 3<br>45 | సీవాన్ 4<br>46 | సీవాన్ 5<br>47 | సీవాన్ 6<br>48 | సీవాన్ 7<br>49(7వా.వి.ది) | |
| సీవాన్ 8<br>50<br>**పెంతెకొస్తు** | | | | | | | |

| **యషువ మెస్సీయ షబ్బాత్ (విశ్రాంతిదినం) శనివారమున బోధించుట** | | |
|---|---|---|
| 22. లూకా 23:56: **ఆదివారం** | యషువ మెస్సీయ మరణానంతరము నీసాన్ 17వ తారీఖు (లూకా 23:56) విశ్రాంతిదినము నాచరించిరి | ? |
| 23. నీసాన్ 24: | విశ్రాంతిదినము ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములో ఇది మొదటిది.) | ? |
| 24. జీవ్ 1: | విశ్రాంతిదినము ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతి దినములో ఇది రెండవది.) | ? |
| 25. జీవ్ 8: | విశ్రాంతిదినమును ఆచరించిరి (పస్కానండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది మూడవది. | ? |
| 26. జీవ్ 15: | విశ్రాంతిదినమును ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది నాలుగవది | ? |
| 27. జీవ్ 22: | విశ్రాంతి దినమును ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది ఐదవది. | ? |
| 28. జీవ్ 29: | విశ్రాంతిదినమును ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది ఆరవది | ? |
| 29. సీవాన్ 7: | విశ్రాంతిదినమును ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది ఏడవది. | ? |
| 30. అ॥కార్య 2:1: | వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ) సీవాన్ 8 | ? |
| 31. అ॥కార్య 3:1: | యెరూషలేములోని శృంగారమను యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవి 23వ అధ్యాయం యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 32. అ॥కార్య 8:1: | యెరూషలేములోని యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబు 24:1+ యెహెజ్కేలు 46:1,3,9 | ? |
| 33. అ॥కార్య 8:27: | నపుంసకుడు యెరూషలేమునకు ఆరాధించుటకు వచ్చిన యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబు 24:1+ యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 34. అ॥కార్య 9:2,20: | దమస్కులోని యషువ మెస్సీయ సమాజమందిరములు | ? |
| 35. అ॥కార్య 9:28: | యెరూషలేములోని యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబు24:1+ యెహేజ్కేలు 46:1,3,9) | ? |
| 36. అ॥కార్య 9:31: | యూదయ గలిలయ సమరయ సమాజములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9 | ? |
| 37. అ॥కార్య 11:22: | యెరూషలేములోని సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ ఆద్యాయం + యోబు 24:1 +యెహెజ్కేలు 46:1, 3, 9 | ? |
| 38. అ॥కార్య 13:1: | సిరియా దేశములోని అంతియొకయ సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అద్యాయం+ యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9 | ? |
| 39. అ॥కార్య 13:5: | కుప్రలోని సలామి సమాజమందిరము సలామిలో ఉండగా యూదుల సమాజమందిరములలో ఎలోహీం వాక్యము ప్రచురించుచుండిరి | ? |
| 40. అ॥కార్య13:14: | అప్పుడు వారు పెర్గె నుండి బయలుదేరి పిసిదియలోనున్న అంతి యొకయకు వచ్చి విశ్రాంతి దినమందు సమాజ మందిరములోనికి వెళ్ళి కూర్చుండిరి. | ? |

| యషువ మెస్సీయ షబ్బాత్ (విశ్రాంతిదినం) శనివారమున బోధించుట | | |
|---|---|---|
| 41. అ॥కార్య13:27: (ఆధిఖారం) | యెరూషలేములోని కాపురముండువారును, వారి అధికారులును అయినను ప్రతి విశ్రాంతి దినమున చదవబడుచున్న ప్రవక్తల వచనములనైనను గ్రహింపక | ? |
| 42.అ॥కార్య13:42: | వారు సమాజమందిరములో నుండి వెళ్ళుచుండగా ఈ మాటలను మరుసటి విశ్రాంతి దినమున చెప్పవలెనని (అన్య)జనులు వేడుకొనిరి ( ) | ? |
| 43.అ॥కార్య13:44: | మరుసటి విశ్రాంతి దినమున దాదాపుగా ఆ పట్టనమంతయు ఎలోహీం వాక్యమును వినుటకు కూడివచ్చెను | ? |
| 44.అ॥కార్య14:21 : | ఈకొనియాలో జరిగినదేమనగా,వారు కూడి సమాజమందిరములో ప్రవేశించి, తేటగా బోధించినందున అనేకులు యూదులను గ్రీసు దేశస్తులను విశ్వసించిరి. | ? |
| 45.అ॥కార్య14:23: | లుస్ర,దెర్బ,ఈకొనియ సమాజమందిరములో (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయము +యోబు 24:1+ యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 46.అ॥కార్య14:25: | పెర్గెలో వాక్యము బోధించి అత్తాలియాకు దిగివెళ్ళిరి (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయము +యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 47.అ॥కార్య14:27: | అంతియొకయ సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అద్యాయము+యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9 | ? |
| 48.అ॥కార్య15:3 : | అంతియొకయ సమాజమందిరము(తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అద్యాయము+యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9 | ? |
| 49.అ॥కార్య15:4: | యెరూషలేములోని సమాజము(తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అద్యాయము +యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9 | ? |
| 50.అ॥కార్య15:21: | సమాజమందిరములో ప్రతి విశ్రాంతి దినమున మోషే లేఖనములు చదువుట వలన మునుపటి తరముల నుండి అతని నియమును ప్రకటించువారు ప్రతి పట్టణములో ఉన్నారని చెప్పెను. | ? |
| 51.అ॥కార్య15:22: | యెరూషలేములోని సమాజము(తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అద్యాయము+యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9 | ? |
| 52.అ॥కార్య15:23: | అంతియొకయ,సిరియా,కిలికియ సమాజములు (తెరువబడేది యావె నియామక కాలములో(లేవీ 23వ అద్యాయము+యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9 | ? |
| 53.అ॥కార్య16:5: | సమాజములు విశ్వాసమందు స్థిరపడి అనుదినము లెక్కకు విస్తరించుచుండెను | ? |
| 54.అ॥కార్య16:13: | ఫిలిప్పీ సమాజమందిరము విశ్రాంతి దినమున గవిని దాటి నదీతీరమున ప్రార్ధన జరుగుననుకొని అక్కడకు వచ్చి కూర్చుండి, కూడి వచ్చిన స్త్రీలతో మాట్లాడుచుంటిమి | ? |
| 55.అ॥కార్య17:1: | వారు అంఫిపోలి,అపోలోనియ పట్టణములమీదుగావెళ్ళి థెస్సలోనికకు వచ్చిరి.అక్కడ యూదుల సమాజమందిరమొకటి యుండెను | ? |
| 56.అ॥కార్య17:2: | గనుక సౌలు తన వాడుక చొప్పున సమాజపు వారియొద్దకు వెళ్ళి.... మూడు విశ్రాంతి దినములు తర్కించుచుండెను | ? |

| యషువ మెస్సీయ షబ్బాత్ (విశ్రాంతిదినం) శనివారమున బోధించుట | | |
|---|---|---|
| 57.అ॥కార్య17:10: **ఆదివారం** | వెంటనే సహోదరులు రాత్రివేళ సౌలును సీలను బెరయకు పంపించిరి.వారు వచ్చి యూదుల సమాజమందిరములో ప్రవేశించిరి | ? |
| 58.అ॥కార్య17:17: | కాబట్టి సమాజమందిరములలో యూదులతోను భక్తిపరులైన వారితోను ప్రతిదినమున సంతవీధిలో తన్ను కలుసుకొను వారితోను తర్కించుచు వచ్చెను | ? |
| 59.అ॥కార్య18:4: | ఏథెన్సులోని కొరింథి సమాజము అతడు విశ్రాంతి దినమున సమాజ మందిరములలో తర్కించుచూ యూదులను ,గ్రీసు దేశస్తులను ఒప్పించుచుండెను. | ? |
| 60.అ॥కార్య18:18: | కెంక్రేయలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 61.అ॥కార్య18:19: | ఎఫెస్సు సమాజమందిరము తాను మాత్రము సమాజమందిరములో ప్రవేశించి యూదులతో తర్కించుచుండెను | ? |
| 62.అ॥కార్య18:27: | అకయలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలంలో (లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 63.అ॥కార్య19:8 : | అతడు సమాజమందిరములోనికి వెళ్ళి ప్రసంగించుచు ,ఎలోహీం రాజ్యమును గూర్చి తర్కించుచు ధైర్యముగా మాటలాడుచు మూడు నెలలు గడిపెను | ? |
| 64.అ॥కార్య20:6: | త్రోయలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 65.అ॥కార్య20:15: | అస్సు,మిలేతు సమాజమందిరములు(తెరువబడేది యావె నియామక కాలంలో (లేవీ 23వ అధ్యాయం+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 66.అ॥కార్య21:3,4: | తూరులోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 67.అ॥కార్య21:7: | తొలెమాయి సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయము +యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 68.అ॥కార్య21:8: | కైసరియలోని సమాజమందిరము(తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23 వ అధ్యాయము +యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 69.అ॥కార్య21:17: | యెరూషలేములోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబు24:1+యెహెజ్కేలు46:1,3,9) | ? |
| 70.1కొరింథీ16:19: | ఆసియాలోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలంలో (లేవీ 23వ అధ్యాయము +యోబు 24:1+ యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 71.రోమా 16:4: | అన్యజనులోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలంలో (లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1+ యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| **సహోదరుల ఇంట ఉన్న సమాజములు** | | |
| 1. రోమా 16:4: | అకుల, ప్రిస్కిల్ల ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 2. 1 కొరింథీ 16:19: | అకుల్ల, ప్రిస్కిల్ల ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9 | ? |
| 3. ఫిలేమోను 1:2: | ఫిలేమోను ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9 | ? |

| యషువ మెస్సీయ షబ్బాత్ (విశ్రాంతిదినం) శనివారమున బోధించుట | | ఆదివారం |
|---|---|---|
| 4. కొలస్సీ 4:15: | నుంఫా ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,4 | ? |

పై వాక్యాధారములన్నియు మొదటి శతాబ్ధంలో యషువ మెస్సీయ, ఆయన శిష్యులు విశ్రాంతిదినముననే ఆరాధనకు కూడినట్లు ఋజువు చేయుచున్నవి. ఆదివారం ఆరాధన అనునది అపోస్తలులకు అసలు తెలియనే తెలియదు. అదే విధముగా ఆయన పేరు యషువ మెస్సీయ అని మాత్రమే ఆయన శిష్యులైన అపోస్తలులకు తెలుసు. ఆ నామమునే వారు ప్రకటించారు, ఆ నామములోనే వారు బాప్తీస్మములు ఇచ్చియున్నారు. ఆ నామమునే వారు బోధించారు.

అపోస్తలుడైన సౌలు ఆరాధించుటకు యెరూషలేము యావె ఆలయమునకు వెళ్ళాడని అ॥కార్య 22:17, 24:11 వచనములు ఋజువు చేయుచున్నవి. యావె నియామక కాలములను (లేవీ 23వ అధ్యాయము, యోబు 24:1, యెహెజ్కేలు 46:1,3,9) ఆచరించుటకు యెరూషలేములోని యావె ఆలయమునకు వెళ్ళెడివారు అ॥కార్య 18:21, అ॥కార్య 20:16, యషువ మెస్సీయను నమ్మినవారిని సమాజమందిరములలోనే హింసించినట్లు అ॥కార్య 9:23, 22:19, 26:11 వాక్యములు ఋజువు చేయుచున్నవి. గనుక ఆది అపోస్తలులు యావె నియామక కాలములను తెలియపర్చు బైబిల్ క్యాలెండరును అనుసరిస్తూ వారు విశ్రాంతిదినములలో మాత్రమే ఆరాధన చేసినట్లు పై లేఖనభాగములన్నియూ ఋజువుచేయుచున్నవి.

మూడవ శతాబ్దంలో అబద్దబోధకులు బయలుదేరి ఆదివారం ఆరాధనలు మొదలుపెట్టారు. వాళ్ళే ఆదివారం పునరుత్థానదినమని, ఆదివారం రొట్టె విరిచారని, ఆదివారం చందా అని విశ్వాసులను మోసగించడం చేసారు. ఆ మోసంలోనే క్రైస్తవలోకం అంతా మోసపోయింది. మెస్సీయ అను మాటను మరుగుచేసి క్రిస్టోస్ (క్రీస్తు) అని, షబ్బాత్ ఆరాధనను మరుగుచేసి ఆదివారపు ఆరాధనను ప్రవేశపెట్టి, నీసాన్ 14 మరణదినమును మరుగుచేసి గుడ్‌ఫ్రైడే అనియు, నీసాను 17 పునరుత్థానదినమును మరుగుచేసి ఆదివారం ఈస్టర్ అనియు, పస్కాను మరుగుచేసి ప్రభురాత్రి భోజనమనియు, పర్ణశాలల పండుగను మరుగుచేసి క్రిస్మస్ అనియు నీసాన్ 1ని మరుగుచేసి జనవరి 1 జానస్ దేవత ఆరాధనను ప్రవేశపెట్టి అదేరీతిగా ఇంకా ఎన్నో విషయములు ముంచుడు బాప్తీస్మమునకు బదులు చిలకరింపును, మొదలగు ఎన్నో మార్పులు చేసి ఆఖరికి బైబిల్ తర్జుమా అంటూ నామమును మార్చివేసి క్రైస్తవులను నరకాగ్నికి నడిపించుట జరిగినది. అదే నేడును కొనసాగుచున్నది. సత్యము సంత వీధిలో పడియున్నది. దానిని గ్రహించువారు ఇరుకు మార్గములో ప్రవేశించి పోరాడుచున్నారు. విశాలమార్గమైన ఆదివారపు ఆరాధనలో అనేకులు నాశనమునకు పోవుచున్నారు. సత్యవంతులైన మీరు ఈ విషయములను గ్రహించగలరని ఆశిస్తున్నాము.

చాలామంది క్రైస్తవ బోధకులు “షబ్బాతు” కు వ్యతిరేకంగా చాలా పుస్తకాలు వ్రాసారు. చాలా చోట్ల చాలా నీచంగా షబ్బాతీయులపై ప్రసంగాలు చెయ్యడం, ఛాలెంజ్‌లు చేయడం నేను విన్నాను. అయితే వీళ్ళేవరకీ సెవంత్‌డే అడ్వంటిస్ట్‌లు గాని లేక ఇతర గ్రూపులైన షబ్బాతువారు గాని సరియైన సమాధానం చెప్పలేకపోవడంతో, వీరు, బోధించేదే సత్యమని భ్రమపడుచూ అడ్డూ అదుపులేని విధంగా పేట్రేగిపోతున్నారు. ఇట్టి అబద్ధబోధకులకు సరియైన సమాధానం వాక్యప్రకారం చెప్పాలనే దృఢసంకల్పంతో “అబద్ధబోధకుల ఆదివారం ఆరాధన, అబద్ధబోధకుల

గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే, అబద్ధబోధకుల క్రిస్మస్" మొదలగు పత్రికలు నేను ప్రింట్‌చేసి క్రైస్తవ ప్రపంచానికి అందించాను. దానితో కొంచెం ఈ అబద్ధబోధకులకు బ్రేక్ పడింది. విశ్వాసులు సహితం ఆలోచించడం మొదలుపెట్టారు. బైబిలు తిరగేసి పరిశీలిస్తున్నారు. అందునుబట్టి పరమతండ్రికి వందనములు. ముఖ్యంగా "షబ్బాతు" కు వ్యతిరేకంగా బోధించే బోధకులు చెప్పే ఘోరమైన అబద్ధాలు ఏమంటే :

**1. ఆదివారం పునరుత్థాన దినం.......... మార్కు 16:9**

**2. ఆదివారం రొట్టె - ద్రాక్షారసం............... అ॥కార్య 20:7**

**3. ఆదివారం చందా ఎత్తడం ...................... 1 కొరింథీ 16:1,3**

ఈ మూడు రిఫరెన్సుల మీద వీళ్ళ అబద్ధబోధ కట్టబడి ఉంది. దీనికి తోడు మెస్సీయ వచ్చి ధర్మశాస్త్రం కొట్టిపారేశాడని కొలస్సీ 2:15-17, ఎఫెస్సీ 2:14 చూపిస్తారు. సహజంగా క్రైస్తవ విశ్వాసులకు ఉన్న బలహీనత ఏమంటే, ఎవరైనా ఏదైనా ఒక వాక్యం చూపించగానే దాని ముందు వెనుకలు ఆలోచించకుండా నమ్ముతారు. దానిని ఆసరాగా తీసుకొని ఈ అబద్ధబోధకులు క్యాష్ చేసుకుంటున్నారు. వాళ్ళని బోధకులు కీలుబొమ్మల్లా ఆడిస్తున్నారు.ఎవరైఐనా కొంచెం వాక్యంలో బలంగా ఉంటే వాళ్ళకి ఈ అబద్ధబోధకులు దూరంగా ఉంటారు.యోసేపు చొక్కాచూసి యాకోబు మోసపోయాడు (ఆది 37:31-35) యోసేపు చొక్కాచూసి పొతీఫర్ మోసపోయాడు (ఆది 39:6-20) అలా వాక్యం చూసి మోసపోతున్నారేగాని దాని వెనుక ఉన్న సత్యాన్ని గ్రహించుటలేదు.సత్యమైనది దూరముగాను బహులోతుగాను ఉన్నది.దాని పరిశీలన చేయగలవాడెవడని (ప్రసంగి 7:24) ప్రసంగి ప్రశ్నించుచున్నాడు. నిజమనేది నిలకడమీద తెలుస్తాది గాని చూపించే సాక్ష్యం మీద ఆధారపడలేదు.(అది సాక్ష్యమా? అబద్ధ సాక్ష్యమా?) అది వాక్యమా? లేక వారి అబద్ధమును కప్పిపుచ్చుకొనుటకు వాడుకుంటున్న వాక్యమా?అనునది సత్యాన్వేషులు కనిపెట్టాలి.వారు మాత్రమే కనిపెట్టగలరు. దావీదు మహారాజు తెకోవస్త్రీని (2సమూ 14:1-21)కనిపెట్టినంత చక్కగా అమ్నోనును (2సమూ 13:1-21) కనిపెట్టి ఉంటే,తామారు జీవితం నాశనమయ్యేది కాదు.అటులనే విశ్వాసులైన మీరు ముందు మీ బోధకులను కనిపెట్టండి.మీరు ఎంతసేపూ ఇతర బోధకులు చెప్పేది తప్పు,ఇతర బోధకులు అబద్ధబోధకులు అని అనుకుంటున్నారు గాని, మీ బోధకులే/మీ అయ్యగార్లే అబద్ధబోధకులేమో కొంచెం కనిపెట్టి చూడండి సత్యమేదో మీకే తెలుస్తుంది.చూడండి, మన మాదిరి మన గురువు యషువ మెస్సీయ సాతానుని ఎలా కనిపెట్టాడో: మత్తయి 4:1-211. సాతానుకు ఎలా సమాధానం చెప్పాడో చూసారు గదా! పేతురులో ఉన్న సాతానుని కూడా ఎలా పసిగట్టాడో అదీ చదవండి మత్తయి 16:22,23 గనుక అబద్ధ బోధకులు చూపించే వాక్యములలో ఉన్న అబద్ధాలు ఇప్పుడు పరిశీలిద్దాం!

**1. ఆదివారం పునరుత్థాన దినమా?** యషువ మెస్సీయ పస్కాపశువుగా (1కొరింథీ 5:7) బైబిల్ క్యాలెండర్ ప్రకారం బైబిల్ మొదటి నెలయైన నీసాన్/అబీబ్ 14వ తారీఖున చనిపోవాల్సి ఉంది(లేవీ 23:5, సంఖ్యా28:16) నీసాన్ 14వ తారీఖు పస్కా సిద్ధపరచు దినమైయున్నది.అదేరోజు ఆయన మ్రానుపై మరణించియున్నాడు.నీసాన్ 15వ తారీఖు పులియని రొట్టెల పండుగ మొదటి దినము (మత్తయి 27:62, మార్కు 15:42, లూకా23:54,యోహాను 19:31) దానినే హెబ్రీ భాషలో ఖోదేష్ మిక్రా (పరిశుద్ధ సమాజపు దినము/ పండుగ విశ్రాంతి దినము)అని అంటారు.యోనా ప్రవచనం ప్రకారం (యోనా 1:17 మత్తయి12:39,40) ఆయన సమాధిలో మూడు రాత్రుళ్ళు ,మూడు పగళ్ళు ఉండవలసి ఉన్నది.అంటే 72గంటలు ఆయన

సమాధిలో ఉండవలసి ఉన్నది.ఆ ప్రకారంగా ఆయన 3 రాత్రుళ్ళు 3 పగళ్ళు భూగర్భంలో ఉండి నీసాన్ 17వ తారీఖు అంత్యదినమున లేచియున్నాడు. కనుక ఆయన చనిపోయినది నీసాన్ 14, ఆయన పునరుత్థానుడైనది నీసాన్ 17. గనుక "గుడ్‌ఫ్రైడే –ఈస్టర్ సన్‌డే" అనునది అబద్దబోధకులు క్రైస్తవులను మోసగించడానికి ఉపయోగించిన ఒక అస్త్రం. బైబిల్ తేదీ చెప్తుంటే, ఈ అబద్దబోధకులు వారమును చూపించి మోసగిస్తున్నారు. గనుక బైబిల్ క్యాలెండర్ ప్రకారం మొదటి నెలయైన నీసాన్ 14వ తేదీ మరణదినం నీసాన్ 17వతేదీ మెస్సీయ పునరుత్థార దినం. అది ఆదివారం కాదు ఎ.డి 31వ సంవత్సరంలో అది బుధవారం వచ్చినది.

**2. ఆదివారం రొట్టె –ద్రాక్షారసమా?** అ॥కార్య 20:7 వచనం అనేక ఇంగ్లీష్ బైబిళ్ళలో శనివారము సాయంకాలమున అని వ్రాయబడి ఉంది. కొన్ని ఇంగ్లీష్ బైబిళ్ళలో వారములోని మొదటి దినమున అని ఉంది. ఇంతకీ అది ఎప్పుడు? బైబిలు కాలమాన ప్రకారం సాయంత్రం నుండి మరుసటి సాయంత్రం వరకూ ఒక రోజు ఆది 1:5 లేవీ 23:32, లూకా 23:54 గనుక అది ఎప్పుడో ఇప్పుడు చూద్దాం. సాయంకాలంతో రోజు ప్రారంభమవుతుంది. గనుక అ॥కార్య 20:7 అ॥కార్య 20:7 అనేక తర్జుమాలతో

అనేకమైన బైబిలు తర్జుమాలలో ఈ వాక్యము అపోస్తలులు షబ్బాతు దినమున, షబ్బాతు జరిగిపోయిన సాయంత్రమున అనగా శనివారము రాత్రి కూడుకున్నట్లు తెలియపర్చుచున్నది. ఈ ప్రక్కనున్న చార్టు పరిశీలించండి.

**3. ఆదివారం చందా ఎత్తడమా?** 1 కొరింథి 16:1–3 వరకూ చదివారు కదా! ఒక్క నిమిషం ఆగండి. యూదులు షబ్బాతు దినమున మనీ ట్రాన్స్‌యాక్షన్స్ చెయ్యరు. షబ్బాత్ అంటే విశ్రాంతిదినం అయ్యిపోగానే (మత్తయి 28:1) ఆదివారం వచ్చేస్తుంది. గనుక, అప్పుడు ఇచ్చు–పుచ్చుకొను విషయాలు చేస్తారు. గనుక శనివారం సమాజంగా కూడి (హెబ్రీ 10:24) ఆరాధనలు ముగిసిన తర్వాత యెరూషలేములోను, యూదయలోను సహోదరులకు కరువు తటస్థించినందున (అ॥కార్య 11:27–30) వారి కొరకై ప్రోగు చేయుచున్న చందా అది, కానుకలు, దశమ భాగములు మొదలగు అర్పణలన్నీ షబ్బాతు దినమున ఆరాధనలో వారు సమర్పిస్తారు. అది పరమ తండ్రికి చెందినవి. ఈ 1 కొరింథీ 16:1–3 చందా కరువులో ఉన్న పరిశుద్ధుల నిమిత్తమైనది, 2 కొరింథి 9:1–12 అపోస్తలులు కరువులో ఉన్న పరిశుద్ధుల కొరకు చందా పోగుచేసి వారికి పంపిస్తుంటే, ఈ వాక్యం చూపించి ఆదివారం చందా అని కరువులో ఉన్న వారికి యివ్వవలసిన సొమ్ము కూడా ఆ అబద్ధ బోధకులు ప్రజల దగ్గర దోచేస్తున్నారంటే : ఈ ప్రజలకు తెలిసిన వాక్యమేమిటి? వారి బోధకులు చెప్పే సత్యమేమిటి? గనుక ఆలోచించండి. సహోదరులారా! మోసపోకండి.

**యషువ మెస్సీయకు తండ్రి ఉన్నాడా?**
**ఎప్పుడైనా కనిపించాడా?**
**నీ తండ్రి యెక్కడ ఉన్నాడు? యోహాను 8:19**
**తండ్రిని మాకు కనపరచుము మాకంతే చాలు యోహాను 14:8**
**తండ్రి అనే పదము గూడార్థముగా చెప్పిన మాటే గాని యషువ కుమారునిగా ఇంకొక తండ్రి లేదు యోహాను 16:26,27 ఆయనే తండ్రి.**

# అ॥ కార్య 20:7 వాక్యం 13 ఇంగ్లీషు బైబిలులో ఏమని ఉందో చూడండి.

| | | |
|---|---|---|
| 1. ది న్యూ ఇంగ్లిష్ బైబిల్ | : | "శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...." |
| 2. కంకార్డెడ్ వెర్షన్ | : | "షబ్బాతు దినములలో ఒక దినము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు....." |
| 3. ది న్యూ టెస్ట్‌మెంట్ బై విర్లియం బార్క్లీ | : | "శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునమునకు కూడినప్పుడు...." |
| 4.గుడ్ న్యూస్ ఫర్ మోడరన్ మేన్ | : | "శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునమునకు కూడినప్పుడు...." |
| 5.డయాగ్లాట్ | : | "(ఒక ఇంటర్‌లైనర్ ట్రాన్స్‌లేషన్ బై బెన్ విల్సన్)షబ్బాతులలో మొదటన , మేము రొట్టె విరుచుటకు కూడనప్పుడు...." |
| 6.ది కింగ్‌డమ్ ఇంటర్‌లైనర్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ది గ్రీక్ స్క్రిప్టర్స్ | : | "షబ్బాతులలో ఒక షబ్బాతున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...." |
| 7.న్యూ ఇంటర్‌నేషన్ వెర్షన్ ఇంటర్ లైనర్ గ్రీకు/ఇంగ్లిష్ న్యూటెస్ట్‌మెంట్ | : | "షబ్బాతులలో ఒక షబ్బాతును మేము కూడినప్పుడు....." |
| 8.ది ఇంటర్ లైనర్ హిబ్రూ/గ్రీకు ఇంగ్లిష్ బైబిలు | : | "షబ్బాతులలో ఒక షబ్బాతును మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...." |
| 9.ది జ్యూయిస్ న్యూ టెసస్ట్‌మెంట్ | : | "శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు....." |
| 10.ఫెర్రర్ ఫెంటన్ వెర్షన్ | : | "షబ్బాతులలో మొదటన మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...." |
| 11.నో గ్రేటర్ లవ్ బైరుచుంగా పొడైట్ | : | "శనివారము సాయంత్రమున రొట్టె విరుచుటకు కూడినప్పుడు....." |
| 12.హోలీ బైబిల్ ఈజీ టు రీడ్ వెర్షన్ బై డబ్ల్యూ .బి.టి.సి | : | "శనివారము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...." |
| 13.ది న్యూ టెస్ట్‌మెంట్ ఇన్ ది లాంగ్వేజ్ టుడే బై విలియం ఎఫ్ బెక్ | : | "శనివారము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...." |

గమనిక:బైబిల్ కాలమాన ప్రకారం సాయంత్రం 6గంటల నుండి మరుసటి సాయంత్రం 6గంటలకు (24గంటలు)ఒక దినము చదవండి. ఈ వాక్యాలు ఆది1:5,లేవీ 23:32,యోహాను11.9,నెహెమ్యా13:19,నిర్గమ 12:18,బైబిలు పరంగా ప్రతీ దినమునకు ముందు రాత్రి తర్వాత పగలు వచ్చును. అ॥కార్య 20:7-10 వచనములు శనివారం రాత్రి జరిగిన సనివేశాల్ని ఎత్తిచూపిస్తున్నాయి. అ॥కార్య 20:11తెల్లవారు వరకు సంభాషించిన తరువాత సౌలుగారు బయలుదేరి వెళ్ళినట్లు చూడగలము

| శనివారం సాయంకాలం (ఆదివారం మొదలు) | | ఆదివారం పగలు | |
|---|---|---|---|
| - సౌలు రొట్టె విరుచుట అంటే ఆహారము తినుట.............. | అ॥కార్య 20:7 | -సౌలు తెల్లవారిన తర్వాత బయలుదేరుట........................ | అ॥కార్య20:11 |
| -అర్ధరాత్రి వరకు ప్రసంగించుట.................................. | అ॥కార్య20:7 | -సహోదరులను అస్సులో కలుసుకొనుట.................. | అ॥కార్య20:13 |
| - మేము కూడియున్న మేడగదిలో అనేక దీపములుండెను.............. | అ॥కార్య20:8 | -ఓడ ఎక్కి మితులేనేకు వెళ్ళుట............................ | అ॥కార్య20:14 |
| -ఐతుకు మూడవ అంతస్తు నుండి పడిపోవుట.................. | అ॥కార్య20:9 | గమనిక: సౌలు ఎక్కడ విరిచాడు రొట్టె ?ఎక్కడ చేసాడు ఆదివారం ఆరాధన? | |
| -సౌలు క్రిందికి వెళ్ళి అతనిని పైకి తెచ్చుట...................... | అ॥కార్య20:10 | సౌలుగారి వాడుక విశ్రాంతి దినమున సమాజమందిరములోనికి వెళ్ళి | |
| -మరలా రొట్టె విరిచి తినుట,అంటే ఆహారము తినుట........ | అ॥కార్య20:11 | ఆరాధించుట...........................................అ॥కార్య 17:2, 1కొరింథీ 11:1 అపోస్తులుడైన | |
| -తెల్లవారు వరకూ విస్తారముగా సంభాషించి బయలుదేరుట....... | అ॥కార్య20:12 | సౌలు ఆదివారం ఆరాధన చేయలేదు చేయమని ఎక్కడా చెప్పలేదు గనుక మోసపోకండి. | |
| -చిన్నవాడిని బ్రతికించి వారికి విశేషమైన ఆదరణ కలిగించుట...... | అ॥కార్య20:12 | | |

## ఆ ది వా ర ము

అపోస్తులుడైన సౌలు 3వ మిషనరీ ప్రయాణంలోని ఒక సన్నివేశం అయింది. పులియని రొట్టెల పండుగ దినములు (నీసాన్ 15,16,17,18,19,20,21) అయిన తర్వాత మేము ఓడ ఎక్కి ఫిలిప్పీ విడిచి అయిదు దినములలో (నీసాన్ 22,23,24,25,26) త్రోయకు వచ్చి అచ్చట వారి యొద్ద ఏడు దినములు (నీసాన్ 27,28,29,30, జీవ్ 1,2,3) గడిపితిమి. జీవ్ 4న జరిగిన సంగతులు అ॥కార్య 20:7లో రికార్డు చేయబడినది. అది రాత్రివేళ జరిగిన సంఘటన పగలు గనుక సత్యాన్వేషులు ఆలోచించండి. కంపానియన్ బైబిలు : బై ఇ, డబ్ల్యూ బుల్లింగర్ యొక్క నోట్స్ కూడా చదవండి. అ॥కార్య 20:6,7 మరియు అ॥కార్య 2:42 చదివితే "రొట్టె విరుచుట" అంటే సాధారణ ఆహారము వారు భుజించినది మాత్రమే గాని (అ॥కార్య 2:42) గ్రహించవలసియున్నది. "రొట్టె" వారి సాధారణ ఆహారం (కామన్ మీల్).... అందుకే మెస్సీయ రొట్టెలు పంచి యిచ్చేవాడు. చదవండి ఈ వాక్యాలు అయిదువేలమందికి మత్తయి 14:15-21, నాలుగువేలమందికి మార్కు 8:1-9, ఎమ్మాయి మార్గంలో లూకా 27:33-35, అలాగే యోహాను 6:26,27, సౌలుగారు ఓడలో విరిచినది అ॥కార్య 27:33-35, అర్ధరాత్రి తినినది అ॥కార్య 20:7-10, శిష్యులు ఇంటింటా తినినది అ॥కార్య 2:42-46, ఇవన్నీ సాధారణ ఆహారంగా వారు తినిన రొట్టెలు "రొట్టె" అని కనిపించిన చోటెల్లా ప్రభురాత్రి భోజన సంస్కారం అని భ్రమించుట సంస్కారం కాదు, గనుక ఆదివారం అపోస్తులులు రొట్టెవిరిచారని చెప్పుట, ద్రాక్షారసము త్రాగారని బోధించుట వాక్యవిరుద్ధపు బోధయైయున్నది. 3. ఆదివారం చందా ఎత్తడమా? : 1 కొరింథి 16:1-3, వరకూ చదివారు కదా! ఒక్క నిమిషం ఆగండి. యూదులు షబ్బాతు దినమున మనీట్రాన్స్‌యాక్షన్స్ చెయ్యరు. షబ్బాత్ అంటే విశ్రాంతిదినం అయ్యిపోగానే (మత్తయి 28:1) ఆదివారం వచ్చేస్తుంది గనుక, అప్పుడు ఇచ్చు-పుచ్చుకొను విషయాలు చేస్తారు. గనుక శనివారం సమాజంగా కూడి (హెబ్రీ 10:24) ఆరాధనలు ముగిసిన తర్వాత యెరూషలేములోను, యూదయలోను సహోదరులకు కరువు తటస్తించినందున (అ॥కార్య 11:27-30) వారి కొరకై ప్రోగుచేయుచున్న చందా అది, కానుకలు, దశమభాగములు మొ॥గు అర్పణలన్నీ షబ్బాతు దినమున ఆరాధనలో వారు సమర్పిస్తారు. అది పరమతండ్రికి చెందినవి. ఈ 1 కొరింథీ 16:1-3 చందా కరువులో ఉన్న పరిశుద్ధుల నిమిత్తమైనది, 2 కొరింథి 9:1-12 అపోస్తులులు కరువులో ఉన్న పరిశుద్ధుల కొరకు చందా పోగుచేసి వారికి పంపిస్తుంటే, ఈ వాక్యం చూపించి ఆదివారం చందా అని కరువులో ఉన్న వారికి యివ్వవలసిన సొమ్ము కూడా ఆ అబద్ధబోధకులు ప్రజల దగ్గర దోచేస్తున్నారంటే: ఈ ప్రజలకు తెలిసిన వాక్యమేమిటి? వారి బోధకులు చెప్పే సత్యమేమిటి? గనుక ఆలోచించండి. సహోదరులారా, మోసపోకండి.

# ఆదివారం ఆరాధన ఎలా వచ్చింది?




**అబద్ధ బోధకులు పునరుత్థాన దినమని చెప్పినందునా ? లేక రోమన్ కథోలిక్ పోపు మార్చినందునా?**

**"SUNDAY MY MARK OF AUTHORITY AND POWER" అని అంటున్న కాన్‌స్టంటైన్ చక్రవర్తి A.D. 321**


మత్తయి 28:1 ప్రకారం విశ్రాంతిదినము శనివారం దానియేలు 7:25 ప్రవచన నెరవేర్పుగా రాజైన కాన్‌స్టంటైన్ సృష్టికర్త పండుగ కాలములను, న్యాయపద్ధతులను నివారణ చేయబూను కొని క్రీ॥శ॥ 321లో శనివారమున షబ్బాతు ఆరాధన కూడు పద్ధతిని ఆదివారమున ఆరాధనకు మార్చినట్లు చరిత్రలు, ఎన్‌సైక్లోపీడియాలు, బైబిలు డిక్షనరీలు ఋజువు చేయుచున్నవి. లేఖనాలు పరిశీలిస్తుంటే ఆదివారమున ఆరాధనకు కూడవలెనన్న ప్రసక్తి లేనేలేదు. ఆదివారము అన్నమాట క్రొత్త నిబంధనలో 8 సార్లు మాత్రమే కనిపించును. అయిననూ అవి ఆరాధనకు సంబంధించిన రిఫరెన్సులు కానే కావు. చదవండి. మత్తయి 28:1, మార్కు 16:2,9, లూకా 24:1, యోహాను 20:1,19, అ॥కార్య 20:7, 1 కొరింథీ 16:2. మన రక్షకుడైన యషువ మెస్సీయ శనివారముననే ఆరాధనకు కూడినాడు, వెళ్ళినాడు, బోధించినాడు. అది ఆయన వాడుక, క్రమము. మత్తయి 4:23, 9:35, 12:9-14, 13:53, మార్కు 1:21, 39, 3:1-6, 6:2 లూకా 4:15,16,31. 6:6-11, 13:10-17, యోహాను 6:59, 9:14, 18:20. ఎందుకంటే యషువ మెస్సీయ విశ్రాంతి దినమునకు యజమానుడై యున్నాడు. మత్తయి 12:8, మార్కు 2:28, లూకా 6:5. ఆయన శిష్యులైన అపోస్తులులంతా శనివారమునే ఆరాధన కూడినారు. వెళ్ళినారు. అది వారి వాడుక క్రమము, చదవండి అ॥కార్య 9:20, 13:5, 14, 42,44, 14:1, 16:13-15, 17:1-4, 10, 18:4,19. 19:8. అపోస్తులులంతా యషువ మెస్సీయను పోలి మరియూ ఆయన అడుగుజాడల మాదిరిలో ఒకే ఆత్మతో నడిచారు. (1 కొరింథీ 11:1, +1 పేతురు 2:21 + అ॥కార్య 4:32) విశ్వాసులందరినీ అదే పునాది మీద కట్టినారు. (ఎఫెస్సీ 2:20) ఆ బోధ నిమిత్తమే పోరాడమన్నారు. (యూదా 3) అన్ని సమాజములకు అదే క్రమమును నేర్పినారు. (1 కొరింథీ 4:17, 7:17) వాక్య ప్రకారం ఆదివారం పనిచేయవలసిన రోజు, అలా లేఖనాలలో ఆజ్ఞాపించబడియున్నది. నిర్గమ 20:9, సృష్టికర్త పనిచేసినరోజు ( ఆది 1:3-5) యావె ఆలయము మూయబడినరోజు (యెహె 46:1) పనిచేసుకునే రోజు (లూకా 13:14) ఆదివారం ఆరాధనకు కూడుట అనునది సాతాను క్రియ. అది పరలోకపు తండ్రి ఆజ్ఞ కాదు.

అబద్ధ బోధకులు అ॥కార్య 20:7 చూపించి ప్రభురాత్రి భోజన మనీ, 1 కొరింథీ 16:2 చూపించి ఆదివారపు చందా అని, మార్కు 16:9 చూపించి పునరుత్థాన దినమనీ మోసగించుచున్నారు. (ఇండియా బైబిలు లిటరేచర్ వారి "The Family Devotional Study Bible" మరియు "Good News Bible" తీసి మార్కు 16:9-20 గూర్చి ఏమి వ్రాయబడినదో చదవండి చదివి ఆదివారము పునరుత్థానము అనే మోసపు మాటలు వినండి) అబద్ధబోధకులలో ఆరితేరిన వారైతే దినములతో సంబంధములేదు, అన్ని దినములు సమానమే అన్ని దినాలు ఆరాధన చేయవచ్చునని మోసగిస్తున్నారు. వేశ్యలకు అన్ని దినములు సమానమే (యెహెజ్కేలు 23:38) నని వాక్యం బోధించుచున్నది.

నిత్యజీవంలో ప్రవేశించాలంటే ధర్మశాస్త్రములోని (లూకా 10:25-28) ఆజ్ఞలు గైకొనవలసి ఉన్నదని మెస్సీయ బోధించాడు. మత్తయి 19:16-20 అలాగే అపోస్తులులు బోధించారు. 1 కొరింథీ 7:19, ప్రకటన 12:17, 22:14 (See in English) పది ఆజ్ఞలలో గల నాల్గవ ఆజ్ఞ విశ్రాంతి దినమైన శనివారమున ఆరాధన కూడుటయై యున్నది. నాశనమునకు పోవు ఆదివారపు ఆరాధన ద్వారము వెడల్పు విశాలమైయున్నది. ప్రపంచంలో క్రైస్తవులందరూ అదే దారిలో నరకమునకు ప్రయాణం చేస్తూ ఉన్నారు. మత్తయి 7:13,14 మీరు నేడైనా కళ్ళు తెరచి సత్యము గ్రహించండి.

ఆదివారము ఆరాధనకు పిలుచు ప్రతీవాడూ అబద్ధబోధకుడే. నిజ విశ్వాసుల ఆరాధనా దినము శనివారమే సమాజముగా కూడుట మానక.... (హెబ్రీ 10:24), సమాజ మందిరములన్నియు సబ్బాతు దినముసే ఆరాధనకు కూడుకొనును. యెహెజ్కేలు 46:1,3,9, లూకా 23:56, అ॥కార్య 13:42,44

# యేసునామ బ్రన్‌హమైట్స్ వారలారా! భ్రమపర్చకండి





యేసుక్రీస్తు నామములో బాప్తీస్మములు ఇచ్చారా? నిజంగా మీకు బైబిల్ చరిత్ర తెలుసా? లేకపోతే నేర్చుకోండి అంతేగాని తప్పుడు బోధలు అబద్దపు ప్రకటనలు చేయకండి. అనేకమందిని మీ దుర్బోధతో నరకమునకు పాత్రులనుగా చేయకండి. తెలుగు బైబిలు A.D 1712- 1953 కాలము నాటిది. "బైబిల్ సమాచార్" పుస్తకం 135-143 పేజీలలో గల తెలుగు బైబిలు చరిత్ర చదవండి. తెలుగు బైబిల్‌కి ముందు మనదేశంలో బ్రిటీషర్స్ ఉన్నారు. వారి వద్ద ఇంగ్లీషు బైబిల్ ఉంది. ఇంగ్లీషు బైబిల్‌కి ముందు గ్రీకు బైబిలు ఉంది. గ్రీకు బైబిల్‌కి ముందు హెబ్రీ బైబిల్ ఉంది. ఆది అపోస్తలులంతా హెబ్రీ బైబిల్‌ను (తోరా/ధర్మశాస్త్రము-ప్రవక్తల వచనములు) ఆధారం చేసుకునే బోధలుచేసారు అపోకార్య 13:14,15 అందులో 325లకు పైగా ప్రవచనములను తీసుకుని క్రొత్తనిబంధన పుస్తకములను వ్రాసారు. ఆది అపోస్తలులు ముందుగా వ్రాసిన పత్రిక : అన్యజనులకు సున్నతి అవసరం లేదనే పత్రిక అ॥కార్య॥15:19,20, 23-31. తరువాత క్రొత్తనిబంధన పుస్తకములు A.D 40-100వరకూ వ్రాయబడినవి. తరువాత అవి గ్రీకులోనికి, ఇతర భాషలలోనికి, ఇంగ్లీషు, తెలుగు, హిందీ మొ॥గు భాషలలోకి అనువదించబడినవి.

బోధకులు ముఖ్యంగా, యేసునామం గ్రూపువారు బ్రన్‌హామ్‌ని ఏడవ సంఘకాలదూత అని తప్పుడు ప్రచారం చేస్తూ, అపోస్తలులు యేసుక్రీస్తు నామంలో బాప్తిస్మములిచ్చారని A.D 1712-1953లో వచ్చిన తెలుగు బైబిలును చూపిస్తూ, అది అపోస్తలులు బోధించిన "యషువ మెస్సీయ" నామమును మరుగుచేయుచూ అనేకమందిని అనేక మతశాఖలనుండి దొంగిలించుకొని వచ్చి రెండంతలు నరక పాత్రులనుగా చేయుచున్నారు. వీరికి అసలు ఆది అపోస్తలుల బోధ గాని, మాదిరిగాని తెలియదు. ఆఖరికి బ్రన్‌హామ్ కూడా ఆది అపోస్తలుల బోధగాని, మాదిరిగాని క్రైస్తవమతశాఖల వారికి చూపించలేక పోయాడు. అతను ఒక బాప్టిస్ట్ మతశాఖ నుండి వచ్చిన వ్యక్తి. జీసస్ నేమ్ అనే మతశాఖను స్థాపించాడు. గనుక జీసస్ నేమ్ (యేసునామం) కూడా ఒక మతశాఖే గాని ఆది అపోస్తలులు స్థాపించిన సమాజము కాదు. గనుక యేసునామం వారి మోసమునుండి బయటకు రండి. సత్యాన్వేషణ చేయండి.

అపోస్తలులంతా "యషువ మెస్సీయ" నామమును బోధించారు ఆ నామములోనే బాప్తిస్మములిచ్చి, రక్షణ నామముగా ప్రకటించారు. ఆ నామముకొరకే పోరాడమన్నారు. (అ॥కార్య॥ 2:38, 4:12, యూదా 1:3) అపోస్తలులు ఉపయోగించిన "యషువ మెస్సీయ" నామమున రెండవ శతాబ్ధంలో ఈసోస్ క్రిస్టోస్‌గాను, 16వశతాబ్దం వరకు ఈసస్ట్ క్రైస్ట్‌గాను (Inri) 17వ శతాబ్ధంలో జీసస్ క్రైస్ట్‌గాను, తర్జుమాదారులు మార్పుచేసి అసలు నామమును మరుగుచేసారు. మనుష్యులు తర్జుమాచేసి పెట్టిన ఈ నకిలీ నామములలో (ఈసోస్ క్రిస్టోస్. ఈసస్ క్రైస్ట, జీసస్ క్రైస్ట్, యేసుక్రీస్తు, ఈసామస్సీ మొ॥నవి) రక్షణలేదు ఉండదు. (అ॥కార్య॥ 4:12) గనుక యేసు నామం వారి మోసంలోబడి మోసపోక నేడైనా సత్యమును గ్రహించి, ఆ నీచమైన మతశాఖ నుండి బయటకు వచ్చి సత్యమును అంగీకరించవలసినదిగా కోరుచూ మీకై ఈ పత్రిక వ్రాయుచున్నాము.

# యషువ మెస్సీయ నిజమరణ-పునరుత్థాన దినములు

## The Inpalement and Resurrection of Yahshua Messiah



యషువ మెస్సీయ పస్కా పశువుగా (1కొరింథీ 5:7)బైబిలు క్యాలెండరు ననుసరించి మొదటినెల 14వ దినమున (సంఖ్యా 28:16) మరణించాడు. లేఖనముల ప్రకారంగా ఆయన పుట్టి ఆయన మరణించవలసి ఉంది(1కొరింథీ 15:3,4) అక్షరానుసారమైన ప్రవచనం ప్రకారం ఆయన అర్ధవారమున (బుధవారము) బలులు నైవేద్యములు నిలిపివేయవలసి ఉన్నది(దానియేలు 9:27) మొదటి నెల 14వ తేదీ లేఖనాల ప్రకారం అర్ధవారమై యుండాలి గాని శుక్రవారము కానేకాదు.గనుక గుడ్ ఫ్రైడే-ఈస్టర్ సన్ డే అనునది కేథలిక్కుల అబద్ధాన్ని నమ్మి ప్రచారం చేయుట సాతాను పని. పస్కా(PASSOVER) అని ఉండవలసిన చోట ఈస్టర్ అనే పదాన్ని బైబిలు తర్జుమాదారులు కలిపి చెరిపారు అ॥కార్య 12:4లోని వాక్యం తెలుగు బైబిల్లోని,ఇంగ్లీషు బైబిల్లోను చూడండి,మెస్సీయ మరణ దినమును తేదీతోను అర్ధవారముతోను ముడిపడి బైబిలు చెపుతుండగా ఈ బోధకులందరూ గుడ్ ఫ్రైడే అంటూ వారమును పట్టుకొని ప్రజలను మోసగించుట ఏమిటి? సర్వలోక మును మోసపుచ్చుచున్న సాతాను (ప్రకటన 12:9) బోధన ప్రజలు నమ్ముట ఏమిటి? నీసాన్ 14వ తేదీ అర్ధవారమైన బుధవార మని బైబిలు చెపుతుంటే శుక్రవారమెలా అవుతుంది? అయినా ప్రతీ సం॥ము నీసాన్ 14 శుక్రవారమే ఎలా వస్తుందో మరి ఈ బోధకులే వివరించాలి. వ్యభిచారులైన చెడ్డ తరము వారు మెస్సీయను సూచక క్రియ చూపించమని అడిగినప్పుడు, ప్రవక్తయైన యోనాను గూర్చిన సూచక క్రియను వారికి అనుగ్రహిస్తానని చెపుతూ (యోనా 1:17, మత్తయి 12:40) మూడు రాత్రుళ్ళు - మూడు పగళ్ళు భూగర్భంలో ఉంటానని చెప్పిన ఆయన మాట ఈ అబద్ధపు బోధకులకు, అబద్ధములను నమ్మే విశ్వాసులకు అవసరం లేదా? అరణ్యములో మోషే ఇత్తడి సర్పమును ఎలా ఎత్తెనో అలా మెస్సీయ ఎత్తుబడునని (సంఖ్యా 21:8,9, యోహాను 3:14,15) బైబిలు చెపుతుంటే "సిలువ" మీద చనిపోయాడంటూ మ్రానును మరుగుచేసారు. గనుక ప్రియులారా ! అబద్ధములను వదిలి, సత్యమును వెంబడించండి. క్రింది భాగంలోని చార్టును పరిశీలించండి.

| | |
|---|---|
| నీసాన్ 14 బుధవారం : | రమారమి 3 గం॥లకు ఆయన చనిపోయాడు. అది పస్కాను సిద్ధపరచు దినం. (మత్తయి 27:46,50) |
| నీసాన్ 15 గురువారం : | పులియని రొట్టెల పండుగ మొదటి విశ్రాంతిదినం (యోహాను 19:31) |
| నీసాన్ 16 శుక్రవారము : | స్త్రీలు సుగంధ ద్రవ్యాలు సిద్ధపర్చిన దినం (మార్కు 16:1) |
| నీసాన్ 17 శనివారము : | షబ్బాతు రోజు అందరు విశ్రమించిన దినం (లూకా 23:56) అంత్య గడియలలో ఆయన లేచాడు. |
| నీసాన్ 18 ఆదివారము : | స్త్రీలు ఖాళీ సమాధిని దర్శించిన దినం (మార్కు 16:9,20 వచనములు ప్రాచీన ప్రతులలో లేవు) గనుక గుడ్ ఫ్రైడే - ఈస్టర్ సన్డే అనునది |

అబద్ధ బోధకుల కట్టుకథ ఈ పాస్టర్లు చెప్పే కథలన్నీ కల్పనాకథలు, అల్లినవి. అవి వాక్యంలో లేనివి, వాక్యం ద్వారా ఋజువైన సత్యమేమిటంటే మెస్సీయ మరణదినము నీసాన్ 14 ఆయన పునరుత్థానదినము నీసాన్ 17 అని బైబిలు చెబుతుంది. గనుక గుడ్ఫ్రైడే - ఈస్టర్ సండే అనునది వాక్యం విరుద్ధ ఆచారం. గనుక మీకేది కావలో మీరే నిర్ణయించుకోండి.

మూడు భాషలలో వ్రాయబడెను : యోహాను 19:20

1. హెబ్రీ : యషువ హ నజ్రీ మెలెక్ హ యహూదిమ్
2. గ్రీకు : యషువ హ నజరోయస్ హు బసిలియస్ ఐయోడయన్
3. రోమా : యషువ నజరీనస్ రెక్స్ ఇడోరమ్ (INRI)


అరణ్యంలో మోషే ఇత్తడి సర్పముపు ఏలాగు ఎత్తెనో మనుష్య కుమారుడు అలా ఎత్తబడవలెను.



# మన ఎలోహీం మరియు సర్వాధికారియైన యషువ మెస్సీయ నిజమరణ పునరుత్థాన దినములు

## మూడు రాత్రుళ్ళు మూడు పగళ్ళు ( 72 గంటలు)

## యోనా 1:17, మత్తయి 12:40



ప్రారంభం : రాత్రి ముందు పగలు తరువాత ఆది 1:5, లేవీ 23:32, నెహెమ్యా 13:19, యోహాను 11:9 (పగలు 12 గం...

| నీసాన్ 14 | నీసాన్ 15 | నీసాన్ 16 | | నీసాన్ 17 | | నీసాన్ 18 | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు |
| పస్కా భుజించుట గెత్సేమనేలో ప్రార్థించుట ఆ రాత్రి పట్టబడుట | మ్రానుపై వ్రేలాడుట మరణించినసమయముసమాధి చేయబడిన సమయం | మొదటి దినము | | రెండవ దినము | | మూడవ దినము | పునరుత్థానుడైన సమయం | ఖాళీ సమాధి | **ఉదయం** మత్తయి : 28:5,10 మార్కు 16:2,8 లూకా 24:1,12 యోహాను 20:1,18 **సాయంత్రం** మత్తయి 28:16,20 లూకా 24:13,53 యోహాను 20:19,25 |
| **బుధవారము** | | **గురువారము** | | **శుక్రవారము** | | **శనివారము** | | **ఆదివారము** | |
| అర్ధవారము దానియేలు 9:27(అక్షరార్థం) పస్కాను సిద్ధపరచు దినం సంఖ్యా 28:16 లేవి 23:5, మార్కు 15:42 లూకా 23:54, యోహాను 19:14,42 **మరణదినము** | | పులియని రొట్టెల పండుగ విశ్రాంతి దినము ఖోడేష్ మిక్రా (పరిశుద్ధ సమాజపు దినము) లేవి 23:7, సంఖ్యా 28:18 మార్కు 15:42, లూకా 23:54 | | సుగంధ ద్రవ్యాలు కొనిన రోజు, మార్కు 16:1 లూకా 23:55 | | వారపు విశ్రాంతిదినము మత్తయి 28:1 షబ్బాతు (వారపు విశ్రాంతి దినము) షబ్బాతుని ఆచరించిన దినము లూకా 23:56 ప్రభువు దినము మార్కు 2:28, ప్రకటన 1:10 **పునరుత్థాన దినము** | | సూర్యారాధన దినము ఖాళీ సమాధిని దర్శించిన దినము మార్కు 16:9,20 వచనములు ప్రాచీన ప్రతులో లేవు | |

Designed by

Bro Isaac E. Kusuma
Website : www.aotle-india.org
e-mail:isaacekusuma@gmail.com

# ఈ క్రొత్త సంవత్సరము ఎవరిది? ఎవరు ప్రవేశపెట్టారు?

ఈ లోకాధికారి సాతాను. వాడు సర్వలోకమును మోసపుచ్చుచున్న మోసగాడు అని ప్రకటన 12:9 తెలియ పర్చుచున్నది. ఏర్పాటు చేయబడిన విశ్వాసులను సహితం మోసం చెయ్యగలుగుతున్నాడంటే ఆశ్చర్యపడనవసరం లేదు. వాడు నీతిపరిచారకుల వేషం ధరించి సంస్థానాధిపతిగా, బిషప్‌గా, పాస్టర్‌గా, రెవరెండ్‌గా, అపోస్తలునిగా, ప్రవక్తగా, అబ్బో బైబిలు బోధకునిలా బైబిల్ చేతపట్టి ప్రజల్ని మోసం చేసేస్తున్నాడు. వాడోక పెద్ద డూప్లికేట్ బోధకుడు. సంస్థలను నడిపిస్తున్న సంస్థానాధిపతి. కూలి బోధకులకు జీతాలిచ్చి సంస్థల్లో పోషిస్తున్న గొప్ప స్పాన్సర్, ఈ డినామినేషన్లు అన్నింటికీ వాడే శిరస్సు. వీడు సంస్థానాధిపతిగా, బిషప్‌గా, రెవరెండ్‌గా, సూపర్‌వైజర్‌గా, హెడ్‌గా అనేక సంఘాలను నాశనానికి నడిపిస్తున్న బైబిల్ బోధకుడు. వీడి బోధ అంతా బైబిల్‌కి వ్యతిరేకమే. బైబిల్ పట్టుకున్న తండోపతండాలైన జనసమూహములను వాడి యుక్తి, కుయుక్తి, కుట్ర ఆలోచనలతో దారితప్పించివేస్తున్నాడు. బైబిల్లో పరమతండ్రి యిచ్చిన క్యాలెండరు ఉంది. దానికి డూప్లికేట్ క్యాలెండర్, జూలియస్ సీజర్ ద్వారా బి.సి. 45లో జూలియన్ క్యాలెండర్‌ను, ఎ.డి. 1582లో పోప్ గ్రిగోరీ 8 ద్వారా గ్రిగోరియన్ క్యాలెండర్‌ను తయారుచేయించి బైబిల్ క్యాలెండర్‌ను ప్రజలకు మరుగుచేసినాడు. తద్వారా వచ్చినవే జనవరి, ఫిబ్రవరి, మార్చి ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిశంబర్ అను నెలలు. ఈ సాతానుడు డూప్లికేట్ క్యాలెండర్ ద్వారా అసలు క్యాలెండర్‌ని ప్రజలకు అందనివ్వకుండా చేసినాడు. దానికి బైబిల్ పట్టుకొని బోధలు చేస్తున్న ఈ అబద్ధ బోధకులందరూ దానోహం చేస్తున్నారు. జనవరి క్రొత్త సంవత్సరము అని గాని, సంవత్సరానికి మొదటి నెల జనవరి అని గాని బోధించే బోధకులందరూ సాతాను ఉచ్చులో ఉన్నవారే. చూడండి బైబిల్లో ఉన్న క్యాలెండర్.

| బైబిల్ నెలలు | దినములు | రిఫరెన్స్ | రోమన్-క్యాలెండర్ |
|---|---|---|---|
| 1. నీసాన్/అబీబ్ | 30 దినములు | ఎస్తేరు 3:7 | మార్చి-ఏప్రిల్ |
| 2. జీఫ్/ఇయ్యార్ | 29 దినములు | 1 రాజులు 6:1 | ఎప్రిల్-మే |
| 3. సీవాన్ | 30 దినములు | ఎస్తేరు 8:9 | మే-జూన్ |
| 4. తమ్మూజ్ | 29 దినములు | జెకర్యా 8:19 | జూన్-జూలై |
| 5. అవ్ | 30 దినములు | యిర్మీయా 52:12 | జూలై-ఆగష్టు |
| 6. ఏలూల్ | 29 దినములు | నెహెమ్యా 6:15 | ఆగష్టు-సెప్టెంబర్ |
| 7. ఏతనీమ్/త్రిషీ | 30 దినములు | 1 రాజులు 8:2 | సెప్టెంబర్-అక్టోబర్ |
| 8. బూల్/మార్హ్వెసెహాన్ | 29 దినములు | 1 రాజులు 6:38 | అక్టోబర్-నవంబర్ |
| 9. కిస్లేవ్ | 30 దినములు | జెకర్యా 7:1 | నవంబర్-డిశెంబర్ |
| 10. టిబెత్ | 30 దినములు | ఎస్తేరు 2:16 | డిశెంబర్-జనవరి |
| 11. శెబాట్ | 30 దినములు | జెకర్యా 1:7 | జనవరి-ఫిబ్రవరి |
| 12. ఆదార్ | 29 దినములు | ఎస్తేరు 3:13 | ఫిబ్రవరి-మార్చి |

బైబిల్లో చెప్పబడిన మొదటినెల (నీసాన్/అబీబ్) రిఫరెన్సులు :

1. నీ ఎలోహీం అయిన యావె యొక్క కన్నులు సంవత్సరాది (నీసాన్/అబీబ్ 1 నుండి) మొదలుకొని సంవత్సరాంతము (ఆదార్ 29 వరకు) ఎల్లప్పుడు దానిమీద ఉండును......... ద్వితీ 11:12
2. సంవత్సరమును దయాకిరీటము ధరింపజేసియున్నావు...... కీర్తనలు 65:11
3. నెలలో ఈ నెల మీకు మొదటిది ఇది మీ సంవత్సరమునకు మొదటి నెల... నిర్గమ 12:2

4. నీసాన్ మాసమున (జనవరి కాదు) అనగా ప్రథమ మాసమున... ఎస్తేరు 3:7
5. అబీబ్ అను నెలను ఆచరించి నీ ఎలోహీం అయిన యావెకు పస్కాపండుగ జరిగింపవలెను....ద్వితీ 16:1

ప్రియ సహోదరుడా, సహోదరీ !

లేఖనములపరంగా ప్రపంచానికి సూర్యుడు ఒక్కడే చంద్రుడు ఒక్కడే. వాటివలననే సూచనలు, కాలములు, దినములు, వారములు, నెలలు, సంవత్సరములు, లెక్కించబడుచున్నవి. ఆదికాండం 1:14-18, నెలపొడుపు (The beginnigng of the months) ద్వారా నెల ఆరంభమగుచున్నది (సంఖ్యా 10:10+28:11) సూర్యాస్తమయమునుండి సూర్యాస్తమయమువరకు ఒక దినము, అంటే 24 గంటలు, (ఆది 1:5, 8:13, 19,23, 31+2:2) నెలకు 30:29 దినములు, సంవత్సరమునకు 12 నెలలు, ( 1 దిన 27:2,4,5,7,8,9, 10.11.12.13.14.15) దినమునకు 24 గంటలు (యోహాను 11:9) ఇది బైబిలు చెప్పుతున్న నగ్నసత్యము. పాపం ఈ అబద్ధబోధకులు చాలా తేలికగా చెప్పేస్తున్నట్లు "జనవరి" అంటే సంవత్సరాది కాదు, సంవత్సరాది అంటే నీసాన్/అబీబ్ సంత్సరాంతము అంటే ఆదార్‌ను సూచిస్తుంది. సాతానుడు సూపర్ డూప్లికేట్, గనుక వాడి కాలెండర్‌ను వాడుచున్నారు.

ఉదాహరణకి ఒక్కవిషయం : 1 రాజులు 12:32 ఇక్కడ సాతాను మిషనరీ సంస్థానాధిపతి రెండు ఆలయాలు కట్టించి కూలిబోధకులను ఏర్పరచి లేవీయులైన అసలు బోధకులు 7వ నెల 15వ దినమును పర్ణశాలల పండుగ బైబిలు ప్రకారముగా ఆచరించుచున్నటులగా ఈ డూప్లికేట్ మిషనరీ 8వ నెల 15వ దినమును ఆచరించుచున్నాడు. చూసారా ! వీడి డూప్లికేట్ పండుగ తేది? అసలు పండుగ 7వ నెల 15వ దినమయితే, వీడిది 8వ నెల 15వ తేది. అలాదారి తప్పించాడు అనాటి ఇశ్రాయేలీయులను. ఈనాడు క్రైస్తవ బోధకులందరూ ఇదే పని చేస్తున్నారు. సంస్థలన్నీ ఇంతే. వీళ్ళ పండుగదినాలకు బైబిలు ఆధారాలు. లేవు. ఉంటే చూపించమనండి. డిశెంబర్ 25న మెస్సీయ జన్మించలేదు. అది వీళ్ళ దొంగబోధ.

పాఠకులైన మిమ్ములను ఒక ప్రశ్న అడగనివ్వండి. నేను మార్చి 17 శనివారం పుట్టాను. నా పుట్టిన రోజు ప్రతీ సం॥ శనివారమే వస్తుందా? మరి మెస్సీయ శుక్రవారం చనిపోయాడని అబద్ధాలు బోధిస్తున్న ఈ అబద్దబోధకుల అందరికీ ఆయన మరణదినం ప్రతీ సం॥ము శుక్రవారమే ఎలా వస్తుందో కొంచెం వివరించి చెప్పమనండి. చదువుకున్నవారికి జ్ఞానం లేదా? చదువులేని వారికి దీనిని వివరించి చెప్పలేరా? ఏదో గొప్ప వేదాంత విద్య అభ్యసించామని గొప్పలు చెప్పుకునే రెవరెండ్లకు బుర్ర ఎక్కడుంది? మెస్సీయ పస్కా పశువుగా మొదటి నెల అంటే నీసాన్ లేక అబీబ్ 14వ తేదీన చనిపోయాడు. అబీబ్ 14 ప్రతీ సం॥ము శుక్రవారమే ఎలా వస్తుంది? తేదీ బైబిలు చెప్తుండగా, సాతానుబోధయైన వారమునకు ప్రాముఖ్యత ఏమిటి? లోకమంతా మోసపోలేదా? గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే మోసం కాదా? ఆలోచించండి. బైబిలు పండుగలు తెలియవు గాని బైబిలు బోధకులు : క్రొత్త నిబంధనకీ - పాతనిబంధనకీ తేడా తెలియనివాడు పాస్టర్ సోదె చెప్పే సోదెగాళ్ళు సూపర్‌వైజర్లు, అబద్దాలు, మాయ, మోసం చేసేవాళ్ళు సంస్థానాధిపతులు : వీరంతా అయ్యగార్లు, అమ్మగార్లు,నేను 25సం॥రాల నుండి వెతుకుతున్నాను.ఎవరైనా సత్యం చెప్పే బోధకులు ఉన్నారా అని?నాకు ఇంతవరకు ఎవరూ కనిపించలేదు అడిగితే చెప్పరు నిజం చెపితే నమ్మరు.సాయంత్రం నుండి మరుసటి సాయంత్రం వరకు ఒక రోజని బైబిలు చెప్తుంటే, రాత్రి 12 గం॥ల నుండి రోజు ప్రారంభమగుట అబద్ధముకాదా? ఈ అబద్దాలు బైబిలు తెలిసిన మేమెలా నమ్మాలి? ఎలా నమ్మగలం? వాక్యానికి ఏదీ కలుపకూడదు, తీయకూడదు అని చెప్తున్నారే? ఆ పని చేసేది వీరేగదా! పాత నిబంధనకాలంలో కొంతమంది

తిండిబోతు బోధకులు ప్రజల్ని పాపాలకు పురికొలిపేవారట. వాళ్ళు పాపం చేయడం వలన వీళ్ళకి మాంసం దొరికేదట. ఈనాడు పాస్టర్లు కూడా ఇలాగే ఉన్నారు. "నా జనుల పాప పరిహార బలి మాంసమును (యాజకులు) తిందురు గనుక జనులు మరి అధికముగా పాపము చేయవలెనని వారు కోరుదురు" హోషేయ 4:8 తెలుగు రిఫరెన్సు బైబిలులో చదవండి. ఈ వాక్యం మీ బైబిల్లో అలా లేదులేండి. అయినా ఫుట్‌నోట్‌లో కూడా చూడండి. బైబిలు సొసైటీవారిలో కూడా సాతాను పనిచేస్తూ ట్రాన్స్‌లేషన్ రూపంలో అర్థాలు మార్చేస్తున్నారు. అదే విధంగా నేడు పాస్టర్లు ప్రజలను తప్పుదారికి మళ్ళించి దండుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇలా ప్రజలు తప్పుదారిలో ఉంటే వాళ్ళకి ఎన్నో కానుకలు, ఎంతో డబ్బు, వస్తాయికదా! క్రిస్మస్, క్రొత్త సంవత్సరం పండుగల పేరున ఎంతో దోచుకోవచ్చు? ఇలా అర్థం కాని రీతిలో బోధకులు ప్రజలను తప్పుడు సిద్ధాంతాల దారిలో ఉంచి వీళ్ళు భ్రష్టబోధలు చెయ్యడమే గాక విశ్వాసులను భ్రష్టులుగా చేస్తున్నారు. నిజం చెప్పవలసిన బోధకుడే అబద్దాలను బోధిస్తుంటే (కంచె చేను మేసేస్తుంటే) ఈ వ్యవస్థ ఎలా మారగలదు? పొట్టకూటికోసం అన్యాచారాలకు బానిసలై వాటిని ఆచరించడం వలన వాక్యమునకు ఏ విధమైన ప్రాముఖ్యత ఉండదు. వాక్యం నిరర్థకమైపోతుంది. మత్తయి 15:9 వ్యర్థారాధన చేస్తూ, చేయిస్తూ అబద్ధాలతో జీవిస్తూ పరలోకం ఎలా వెళ్ళగలరు.? గనుక క్రిస్మస్, క్రొత్త సం॥ము జనవరి 1 మనది కాదు. అది సాతాను ప్రవేశపెట్టిన డూప్లికేట్ సంవత్సరం. వాడి డూప్లికేట్ పండుగలకు బైబిల్ రిఫరెన్సులు వాడుకోకండి. అది కలిపి చెరపడం అవుతుంది. వాక్యానికి వ్యతిరేకంగా పండుగలు జరిపించునవి ఆయన సంఘాలు కావు. ఆయన నామంలో సాతాను సంఘాలు మాత్రమే యెషయా 4:1లోని స్త్రీల వంటి సంఘాలు. ఈ ఏడుగురు స్త్రీలు (వీళ్ళు కన్యకలు కారు, ఆఖరికి బుద్ధిలేని కన్యకలు కూడా కారు) ఒక్క పురుషుడైన మెస్సీయను పట్టుకొని, ఆయన పేరు చెప్పుకుంటూ వాళ్ళ అన్నము, వాళ్ళ వస్త్రాలు వాళ్ళే సంపాదించుకుంటూ బ్రతికేస్తున్నారు. ఈ స్త్రీలు సంఘాలకు సాదృశ్యంగా ఉన్నారు. పేరుకి క్రైస్తవ సంఘాలే గాని అందులో ఆయన లేడు. ఆయన బోధ లేదు. ఆయన అధికారం లేదు, ఆయన యాజకులు లేరు, ఆయన వాక్యం అంతకన్నా లేదు అంతా డూప్లికేట్. యరోబాము దేవాలయమువలె (1 రాజులు 12:25-33) ఈ మిషను సంఘాలు ఉన్నాయి. అన్నీ మిషనులోనే దొరికేస్తున్నాయి. అటాచడ్ బాత్‌రూమ్ వలె అటాచడ్ నరకం కూడా ఈ మిషనులన్నింటికీ అమర్చబడి ఉంది. ఇది ఎవరికి కనిపిస్తుంది? ఆయన ఉగ్రతదినమందు సంస్థానాధిపతులను, సంస్థలో పనిచేస్తున్న కూలి బోధకులను, సంస్థల బోధల ద్వారా మోసపోయిన విశ్వాసులను అగ్నిగుండము లోకి త్రోసేస్తాడు. అందుకే అబద్దాలనుండి బయటకు రండి. ఆరని అగ్నికి ఆహుతైపోకముందే సత్యాన్ని వెంబడించండి. బైబిల్లోని పండుగలను వెదకి వెంటాడండి. అబద్ధ బోధకుల బారి నుండి వెడలి రండి.

**యావె ఒక్కడే : ఇద్దరు కాదు లేక ముగ్గురు కారు**
**మన స్వరూపమందు పోలికె చొప్పున నరులను చేయుదము అనిన యావె :**
**తన స్వరూపమందు నరుని సృజించెను. ఆది 1:26,27**

**"సత్యమునకై పోరాటం" పత్రిక**
**చదవండి - చదివించండి**
**పరమ తండ్రి దీవెనలు పొందండి**
**సంవత్సర చందా రూ. 100/-లు మాత్రమే**

# డిశెంబర్ 25న ఎవరు పుట్టారో మీకు తెలుసా?

డిశెంబర్ నెల వస్తుందగానే మనకు తరచుగా వినిపించే మాట క్రిస్టమస్. "మాస్సె క్రిష్ట" అను రెండు లాటిన్ పదములనుండి క్రిస్టమస్ అనే మాట వచ్చింది. క్రిస్టమస్ అనగా క్రిస్టోస్ మాస్ అంటే "సూర్యదేవుని పండుగ" అని అర్థం, ఈ తప్పుడు పండుగను క్రీ॥శ॥ 354లో లైబేరియస్ మరియ కాన్‌స్టంటైన్ చక్రవర్తి మొదలగువారు డిశెంబర్ 25న మెస్సీయ జన్మదినంగా చేయాలని సంఘాలకు ఆదేశించారు. అపోస్తలులు ఎవరూ దీనిని ఆచరించలేదు. మెస్సీయ ఆచరించమని బైబిలులో ఎక్కడా ఆజ్ఞాపించలేదు. మొదటిశతాబ్ధపు సంఘచరిత్రగాని, ఎన్‌సైక్లోపీడియాలుగాని ఇది క్రైస్తవుల/యూదుల పండుగ కాదని ఖండిస్తున్నవి.

**క్రిస్మస్ చరిత్ర :** నిమ్రోదు తన తల్లియైన సెమిరామిస్‌తో అక్రమసంబంధం వలన అతని మరణానంతరము తమ్మూజు అను బిడ్డను కనినది. ఈ సెమిరామిస్ (ఆకాశపురాణి) నిమ్రోదు తన గర్భం ద్వారా తన ప్రజలను ఏలుటకు వచ్చుచున్నట్లుగాను, ఎండిపోయిన ఒక మొద్దునుండి సతతహరిత వృక్షము (ఇదే క్రిస్మస్ చెట్టు) మొలిచినట్లును ఆ పచ్చని వృక్షమును ఆరాధన స్థలమందుంచిన యెడల నిమ్రోదు దీవెనలు ఉంచుననియూ కలగని ప్రజలకు బోధించినది. డిశెంబరు 24 రాత్రి తమ్మూజు పుట్టగా డిశెంబర్ 25న అతనికి T-Mass (Tammuz-Mass) అను పేరుతో పండుగ జరుపమొదలిడిరి. అంతకు ముందు ఇది యూలీ పండుగ తర్వాత ఇదే పండుగ X-Mass (తెలియని ఎవరో ఒక వ్యక్తికి పండుగ) గాను, అటు తరువాత రోమన్‌కథోలిక్ మతగురువుల ద్వారా XT-Mass గాను తదుపరి క్రిస్టమస్‌గా అవతారమెత్తింది. ఇది అన్యుల పండుగ మాత్రమే.

చరిత్రలోనికి వెళ్ళు చూస్తే యూరఫ్ వాళ్ళు తమవైన ఆచారాలను, సాంప్రదాయాలను క్రైస్తవ్యంలో కలిపేసారు. విగ్రహారాధికులైన/అన్యులైన సూర్యదేవుని పండుగను మెస్సీయ పుట్టుకకు మెలిపెట్టి ఆచరిస్తున్నారు.

**దీపాలు, కొవ్వొత్తులు :** థీర్ సాంప్రదాయంలో ఇవి సూర్యునికి గుర్తు

**క్రిస్మస్ తాత :** 5వ శతాబ్దానికి చెందిన సన్యాసి నికోలాస్ డచ్ దేశస్తుడు. ఇతనికి పిల్లలంటే ఇష్టం పేద పిల్లలకు బహుమతులు ఇచ్చేవాడు. ఈయనకు సెయింట్ నికోలాస్ అని పేరు. డచ్ భాషలో దీనిని సాంట్ నిక్లాస్ అని ఉచ్చరిస్తారు. అదే "శాంతాక్లాజ్" గా మారిపోయింది. ఇతడే క్రిస్మస్ తాత. మొదటి శతాబ్ధంలో లేదు.

**క్రిస్మస్ ట్రీ :** ఇది జర్మనీలో పుట్టిన ఆచారం 8–9 శతాబ్దాలలో సెయింట్ బొనిఫెస్ అనే క్రైస్తవసన్యాసి ఫిర్ చెట్టు కొమ్మలతో "క్రిస్మస్‌చెట్టు" మొట్టమొదటిసారిగా తయారు చేసాడు. భూతప్రేతాలు రాకుండా పచ్చనిచెట్లతో అలంకరించుకునే ఆచారం యూరఫ్‌లో ఉంది.

**గ్రీటింగ్ కార్డు :** 1843లో జాన్ కాల్‌కట్ హెూర్స్లే అనే ఇంగ్లిష్ చిత్రకారుడు మొట్టమొదటిసారిగా క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర కార్డు తయారు చేసాడు. ఆ సంవత్సరము వెయ్యికార్డులు మాత్రమే లండన్‌లో అమ్ముడయ్యాయి.

1843లో జాన్ కాల్‌కట్ హూర్స్లే తయారుచేసిన మొట్టమొదటి క్రిస్మస్ మరియు నూతన సంవత్సర గ్రీటింగ్‌కార్డు.

**కారల్స్ :** యివి ప్రాచీన గ్రీకు నాట్యం కొరాలిస్‌లో నుండి పుట్టినవి. ఫ్రెంచి వారు వేణు వాద్యాన్ని తీసేసి పాటను బోధించారు. అవే కీర్తనలు (కారల్స్) గా ప్రచారంలోకి వచ్చాయి. వీటినే క్రైస్తవులు కాపీకొట్టి కారల్స్‌గా పాడుతున్నారు.

**నక్షత్రం :** కూడా అన్య ఆచారాలలో ఒకటి. ఇది సూర్యదేవుని జన్మదినం (వాటిలస్ ఇన్ విక్టీ) ఇది చరిత్ర చెబుతున్న సాక్ష్యం.

ఇక క్రైస్తవబోధకుల అబద్ధాలంటారా? లూసీఫర్‌ని మించిపోయారు. అది అపోస్తలుల అనంతరం అనేకమంది అబద్ధబోధకులు (మత్తయి 24:11, 1 యోహాను 4:1)బయలుదేరి అనేకమందిని (మత్తయ 7:13) మోసపర్చుచూ నాశనమునకు నడుపుచున్నారు. ఈ అనేకులు ఒకానొక దినమున మేము నీ నామంలో ప్రార్థించలేదా? నీ నామంలో దయ్యములను వెళ్ళగొట్టలేదా, మేము నీ ప్రజలమేగదా అని అంటారు. అయితే పరమతండ్రి అంటున్నాడు –

"అక్రమము చేయువారలారా, మీరెవరో నేనెన్నడును ఎరుగునని" వారితో చెప్పును. ఎందుంకటే క్రమము కానిదానిని వెంబడించువారు పరలోకం చేరరు. మత్తయి 7:21,22,23, సౌలు రాజు ఆజ్ఞను అతిక్రమించి పైగా తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి పరమతండ్రి కొరకే చేసాను అన్నాడు ( 1 సమూ 15:1–3, 10:–35) నేడు వాక్యమునకు వ్యతిరేకముగా జీవించు ప్రతీ సంస్థబోధకులు, విశ్వాసులు సౌలువలెనే ( 1 సమూ 15:15,21) వారి తప్పును కప్పిపుచ్చుకోవడానికి సాకులు చెపుతున్నారు. "డిశెంబరు"లో ఆయన పుట్టలేదని మాకు తెలుసు, ఆ వంక మీదుగా అనేకమందికి సువార్త చేస్తున్నాము గదా! అందులో తప్పేమిటి? ఆ రోజు ద్వారా ప్రపంచంలో ఎంతో సువార్త జరుగుతుంది గదా!" అంటూ మోసకరమైన మాటలు చెపుతూ ఉన్నారు.అబద్ధమును ప్రేమించువారు,దానిని జరిగించువారు అగ్నిగుండమునకు వెళ్ళవలసి ఉంటుంది.చర్చిలోను,సి.డి.ల్లోను,క్యాసెట్లలోను,రేడియోల్లోను,టి.వి.ల్లోను పత్రికల్లోను,ఎలా మోసం చేస్తూ ప్రసంగాలు చేస్తున్నారో ప్రజలే తెలుసుకోవాలి.లోలోపల డినామినేషన్ బోధకులకు ఐక్యత లేకపోయినా "ఐక్య క్రిస్మస్"కి మాత్రం వీరి ఐక్యత చూస్తుంటే మెస్సీయను మ్రానుకెక్కించండి అని ఏకకంఠంతో కేకలు వేసిన వారి ఐక్యత వలె ఉంటుంది.తప్పుడు ప్రచారానికి జనం ఎక్కువే ఉంటారు (యిర్మీయా 20:10) మెస్సీయ $33^{1/2}$ సం॥లు ఈ లోకంలో జీవించాడనీ, $3^{1/2}$ సం॥లు సేవ చేసాడనీ చెపుతారు గదా! మరి డిశెంబర్ 25న పుడితే ఆయన మరణం వీరి బోధ ప్రాకరం 6 నెలల తర్వాత అయిన జూన్ 25న వీరికి గుడ్ ఫ్రైడే రావాలి. మీ చరిత్రలో ఎప్పుడైనా వచ్చిందా? అక్కడా మోసమే, అదీ మోసమే, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ సన్‌డే మోసాన్ని కూడా మీరు గుర్తించాలి. ఇక సంస్థానాధిపతులు, రెవరెండ్లు, బిషప్పులు, డాక్టర్లు, సూపర్‌వైజర్లు, పాస్టర్లు, సువార్తికులు, వీరి బోధలు వింటుంటే బలే హాస్యాస్పదంగా ఉంటాయి. "గొఱ్ఱెల కాపరులు మంట కాచుకుంటున్నారట, అది చలికాలమట, పశువులశాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందట" మరి ఎక్కుడన్నాయో ఈ ఘోరమైన అబద్ధములు? ఏ బైబిలులో చదివారో ఈ పచ్చి అబద్ధాలు?

1. మంట కాచుకుంటున్నారా? మంద కాచుకుంటున్నారా? లూకా 2:8

2. చలికాలమా? ఎక్కడుంది ఈ మాట బైబిల్లో? రిఫరెన్సు చూపించండి (అసలు చలికాలం, చలిమంట మార్కు 14:67, లూకా 22:55, యోహాను 18:18లో ఉంది. అది 6 నెలలు

తరువాతైన నీసాను మాసం (మార్చి ఏప్రిల్) నెలల మధ్యలో వస్తుంది.

3. పశువులశాలలో మరియమ్మ మెస్సియను ప్రసవించిందా? లూకా 2:6,7లో అలాగే వ్రాసివుందా?

అయితే మరి మెస్సయ ఎప్పుడు పుట్టాడు అంటారా! చాలా సింపుల్.

పస్కా పశువునకు సాదృశ్యమైన మెస్సీయ (1 కొరింథీ 5:7) బైబిలు మొదటి నెలయైన నీసాను/అబీబు 14వ తేదీ. ఆయన ఈ భూలోకంలో జీవించిన కాలం 33 $^{1/2}$ సం॥లు అంటే ఆయన మరణానికి–జననానికి 6 నెలల వ్యత్యాసం ఖచ్చితంగా ఉంటుంది. ఆ లెక్క ప్రకారం నీసాను 14న ఆయన చనిపోతే ఏతనీమ్ 15వ తారీఖున ఆయన జన్మదినమవుతుంది. అది బైబిలు నెలల ప్రకారం ఏతనీమనే ఏడవ నెల 15వ తేదీ పౌర్ణమి. అదే పర్ణశాలల పండుగ మొదటి దినం.

| | | | |
|---|---|---|---|
| 1వ నెల | నీసాన్ 14 | ఎస్తేరు 3:7 | మరణం |
| 2వ నెల | జీవ్ | 1 రాజులు 6:1 | |
| 3వ నెల | సీవాన్ | ఎస్తేరు 8:9 | 6 నెలల గ్యాప్ |
| 4వ నెల | తమ్మూజ్ | జెకర్యా 8:19 | |
| 5వ నెల | అవ్ | యిర్మియా 52:12 | |
| 6వ నెల | ఏలూల్ | నెహెమ్యా 6:15 | |
| 7వ నెల | ఏతనీమ్ 15 | 1 రాజులు 8:2 | జననము |

**ఏతనీమనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్ - అక్టోబర్ నెలలో వస్తుంది. ఎప్పుడూ డిశెబర్‌లో రాదు. గనుక అబద్ధబోధకుల క్రిస్మస్ నుండి, క్రొత్త సంవత్సరం నుండి బయటకు రండి. వారి పాపంలో పాలిభాగస్తులు కాకుడి.**

**- బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ గారు 1980-82 సం॥ల మధ్యలో ఎలోహీమ్ పిలుపుకు లోబడి 1982-84 వరకు దూన్ బైబిల్ కాలేజి, డెహరాడూన్ ఉత్తరప్రదేశ్ నందు బైబిల్ ట్రయినింగ్ పొంది 1984 నుండి నేటి వరకు పరమతండ్రియైన యావె (యషువ మెస్సీయ) యొక్క సేవ చేయుచూ ఉన్నారు. బైబిల్ కాలేజీలో ఉండగానే, ఆయన సత్యము నిమిత్తము అన్వేషణ ప్రారంభించి అన్ని డినామినేషన్ల గూర్చి క్షుణ్ణంగా చదివి, అటులనే నేక బైబిళ్ళను రీసెర్చి చేసి, వాటి చరిత్రతో సహా బయటకు తీసి "కావలివాని బూరధ్వని" అనే పత్రికను నడిపించి క్రైస్తవ ప్రపంచమునకే సత్యమును అందజేసిన యావెజనులు. అటు తర్వాత "సత్యమునకై పోరాటం" అను పత్రిక ద్వారా ఇప్పుడు సత్యమును ప్రకటించుచున్నారు. ఈయన పరిచర్యలోని ముఖ్య విధానము "ఆది అపోస్తలులు అనుసరించిన విధానము మరియు పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము పోరాడుట". అనేకమంది అబద్ధ బోధకులు క్రైస్తవ ప్రపంచమును ఎలా మోసం చేస్తున్నారో వాక్య వెలుగులో చూపించుటయే పరమతండ్రయైన యావె వారికిచ్చిన పరిచర్య. 1984 నుండి ఎంతోమందితో వాక్యం కోసం పోరాడుతూ, ఎన్నో శ్రమలను, కష్టకాలములను ఓర్చి సాతాను ప్రవాహమునకు అడ్డుగా ధైర్యముగా నిలిచిన యావె జనులు. ఈయన బోధలను పత్రిక ద్వారా చదివిన అనేకమంది సత్యాన్వేషకుల కోరిక మేరకు, ఆయన బోధించిన బోధలను పుస్తక రూపములో మీకు అందించాలనే దృక్పథంతో చేసిన ప్రయత్నమే ఈ "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ - 1" ఇదే రీతిగా ఈయన బోధనలన్నీ బుక్ నెంబర్ -1, నెంబర్ -2 రూపంలో విడుదల చేయాలని నిర్ణయించాము. చదువరులు ఈ పుస్తకములను వాక్యరిఫరెన్సులతో చదివి సత్యాన్వేషులు కావలమునని మా ప్రార్థన.**

## అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ ఎలోహీమ్

# ఆది అపోస్తలుల కాలంలో అబద్ధబోధకులు?

క్రైస్తవలోకంలో ఎన్నో మిషనలు, గ్రూపులు, సహవాసములు, డినామినేషనులు ఉన్నాయి. ప్రతీ గ్రూపువారు "అబద్ధబోధకులున్నారు జాగ్రత్త" అని హెచ్చరించేవారే. విశ్వాసులు, బోధకులు చెప్పే ప్రతీదానికి తల ఊపడమేగాని, విషయాన్ని సీరియస్‌గా తీసుకుని వాక్య ప్రకారం అవునో కాదో తేల్చుకుంటే ఎవరు అబద్ధబోధకులో తేలిపోతుంది. మెస్సీయ తర్వాత అపోస్తలులే మనకు మాదిరి, క్రమం, గనుక అపోస్తలుల కాలంలోని అబద్ధబోధకులే నేడు మనకి అబద్ధబోధకులు. కావున లేఖనాల ద్వారా వారిని పరిశీద్దాం. అపోస్తలులను, వారి బోధలను ఎదిరించిన గుంపులు ఇప్పుడు చూద్దాం.

**1. యషువ నామమును బట్టి మాట్లాడకూడదనే గుంపు :** అ॥కార్య 4:18, 5:28, 5:40

అపోస్తలులంతా యషువ మెస్సీయ నామం కొరకే బోధించారు. ఆ నామం కొరకే హింసలు పొందారు. ఆ నామంలోనే రక్షణ ఉందని చాటించారు. ఆఖరికి ఆ నామంలోనే బాప్తీస్మములు కూడా ఇచ్చారు. ఈ వచనాలన్నీ చదవండి. అ॥కార్య 4:12, 5:41, 2:38, 18:48, 19:5

కాబట్టి ఈనాడు యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మమును తప్పుఅని, యషువ నామము అబద్ధబోధ అనెడివారు అబద్ధబోధకులు.

**2. మృతుల పునరుత్థానం నమ్మని గుంపు :** అ॥కార్య 4:2, మత్తయి 22:23–33, అ॥కార్య 17:18,32. 23:8. 24:14, 2 తిమోతి 2:17,18

అపోస్తలులంతా మృతుల పునరుత్థానాన్ని నమ్మారు, బోధించారు 2 థెస్స 4:13–18, 1 కొరింథీ 15:12–58, హెబ్రీ 11:35

కాబట్టి మృతుల పునరుత్థానం నమ్మనివారు అబద్ధబోధకులు.

**3. సున్నతి పొందితేనే రక్షణ లేనియెడల రక్షణలేదనే గుంపు :** అ॥కార్య 15:1,5, 11:1–8.

అపోస్తలులంతా అన్యజనులకు సున్నతి అవసరం లేదని (అ॥కార్య 15:19–32) బోధించారు. ముఖ్యంగా దాని విషయమై రోమా, గలతీ, ఫిలిప్పి పత్రికలు వ్రాయబడ్డాయి. సౌలు వీరి విషయమై జాగ్రత్తపడ మన్నాడు. ఫిలిప్పీ 3:2,3., కొలస్సీ 3:11, తీతు 1:10–15, ధర్మశాస్త్రసంబంధమైన నీతి (సున్నతి వలన ఎవడూ నీతిమంతుడుగా తీర్చబడడని రోమా 3:20, గలతీ 2:16) ఋజువు చేయుచున్నది.గనుక సున్నతి అవసరంలేదని బోధించారు. అ॥కార్య 15:23–29, గలతీ 5:6 కాబట్టి సున్నతి పొందాలనేవారు అబద్ధబోధకులు

**4. యషువయే మెస్సీయ అని నమ్మని గుంపు :** 1 యోహాను 2:22

యూదులంతా యషువను మెస్సీయగా నమ్మలేదు. వడ్లవాని కుమారుడని, బెయెల్జెబూలనీ, మనుష్యుడనీ, వెఱ్ఱివాడనీ, ప్రవక్తనీ, నమ్మారేగాని యషువయే మెస్సీయ అనిగాని, శరీరము ధరించి వచ్చిన యావె అని నమ్మలేదు. గనుకనే అపోస్తలులంతా యషువయే మెస్సీయ అని బోధించారు. 1 యోహాను 4:15, 5:1 అ॥కార్య 5:42, 9:20,22, 17:3, 18:5+28. కాబట్టి యషువయే మెస్సీయ అని నమ్మని వారు అబద్ధబోధకులు

**5. తండ్రిని కుమారుని ఒప్పుకొనని వీరే మెస్సీయ విరోధి గుంపు :** 1 యోహాను 2:23, 18:19, 2 యోహాను 9

యూదులు ఒకే ఒక ఎలోహీంని (తండ్రిని) ఒప్పుకున్నారేగాని, కుమారుడిగా వచ్చిన తండ్రిని

అంగీకరించినవారు కారు. అందుకే అపోస్తలులంతా తండ్రిని మాత్రమే కాదు, తండ్రిగా వచ్చిన కుమారుని కూడా అంగీకరించవలసి ఉంది. అలా అంగీకరించని వీరే మెస్సీయ విరోధులు అని బోధించారు. కీర్తనలు 1:12, 1 యోహాను 4:15, 5:10-13+20. యషువయే శిశువు. కుమారుడు, ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన ఎలోహీం, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి యెషయా 9:6

గనుక తండ్రిని కుమారుని ( 1 యోహాను 2:23) అంగీకరించనివారు అబద్ధబోధకులు

**6. యషువ మెస్సీయ శరీరధారియై వచ్చెనని నమ్మని వంచకుల గుంపు:** 1 యోహాను 4:1-3, 2 యోహాను 7,8

యషువ మెస్సీయ అంటే వాక్యము యోహాను 1:1, ఆ వాక్యమే ఎలోహీంయై ఉండెను. ఎలోహీం శరీరధారియై కృపాసత్యసంపూర్ణుడుగా మనమధ్య నివశించెను, 1:14 ఆత్మయైయున్న ఎలోహీం శరీరం ధరించి వచ్చాడని నమ్మని వంచకులు ఈనాడు కూడా ఎందరో ఉన్నారు. వీరే అబద్ధ బోధకులు. గనుక ఎలోహీం శరీరధారియై వచ్చెనని నమ్మని వంచకులు అబద్ధబోధకులు

**7. ధర్మశాస్త్ర సంబంధమైన నీతిని అనుసరించే యూదుల గుంపు :**

(బలుల, నైవేద్యములను గూర్చి) రోమా 3:20,28, అ॥కార్య 13:39)

సత్యమును అంగీకరింపని యూదులు, ఇశ్రాయేలీయులు, మెస్సీయ గూడార ఖర్మకాండ ధర్మశాస్త్రము నకు సమాప్తియై యున్నాడని ఎరుగక, ఇంకనూ మేకలయొక్కయూ, కోడెలయొక్కయూ రక్తము వలననే నీతి కలుగునని వాటిని బలి ఇచ్చుచున్నారు. అపోస్తలులంతా అది కొట్టివేయబడినది, క్రొత్తనిబంధనా రక్తము యషువ మెస్సీయయే అని, తద్వారానే నీతిమంతులూ తీర్చబడుచున్నాయని బోధించారు. 1 యోహాను 1:7, హెబ్రీ 10:29, 2 కొరింథీ 3:14-16 పాతనిబంధన రక్తం ముసుగులో యున్న యూదులను యషువ రక్తంవైపుకు మళ్ళించారు. అపోస్తలులు లోక పాపములను తీసివేయు ఎలోహీం గొఱ్ఱెపిల్లయైన యషువ రక్తమునందే రక్షణ, నీతి అని చాటించారు. అ॥కార్య 13:38,39.

**గనుక ధర్మశాస్త్రసంబంధ బలులు అర్పించేవారే అబద్ధబోధకులు. వీరు తప్ప అపోస్తలుల కాలంలో అబద్ధబోధకులు లేరు, మరి నేటి పరిస్థితి ఏమిటి? మీరే యోచించుకోండి.**

## యావె మెస్సీయ

**దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు;**
**ఈయన యావె మెస్సీయ లూకా 2:11**
**– మెస్సీయానిక్ జూయిష్ ట్రాన్స్‌లేషన్**

## యషువయే యావె

**పరిశుద్ధాత్మ వలన తప్ప ఎవడును యషువను యావె అని**
**చెప్పలేదనియు నేను మీకు తెలియజేయుచున్నాను. 1 కొరింథి 16:3**
**– మెస్సీయానిక్ జూయిష్ ట్రాన్స్‌లేషన్**

# ఒకే ఒక నిజమైన సమాజము

యషువ మెస్సీయ ఒకే ఒక నిజమైన సమాజమును స్థాపించెను. మీరు ఆ సమాజమునకు చెందియున్నారా? లేనిచో నేడైననూ మీ రక్షణను గూర్చి ఆలోచించి ఆ నిజమైన సమాజమునకు సభ్యులుగా చేరు ప్రయత్నము చేయండి. మతశాఖలలో రక్షణలేదని గ్రహించండి.

**1. ఆ నిజమైన సమాజ స్థాపకుడు యషువ మెస్సీయయే**

- నేను నా సమాజమునకు పునాది యషువ మెస్సీయయే. ( 1 కొరింథి 3:11)
- ఆ నిజమైన సమాజమునకు ముఖ్యమైన మూలరాయి యషువ మెస్సీయయే (ఎఫెసీ 2:20)
- ఆ నిజమైన సమాజమునకు శిరస్సు యషువ మెస్సీయయే. (ఎఫెస్సీ 5:23)
- ఆ నిజమైన సమాజమునకు శిరస్సు యషువ మెస్సీయయే. (మత్తయి 23:10)
- ఆ నిజమైన సమాజమునకు బోధికుడును సర్వాధికారియు యషువ మెస్సీయయే (యోహాను 13:13)
- ఆ నిజమైన సమాజమునకు రక్షకుడు యషువ మెస్సీయయే. (ఎఫెస్సీ 5:24)
- ఆ నిజమైన సమాజమును తన స్వరక్తమిచ్చి సంపాదించుకొనెను. (అ॥కార్య 20:28)

**2. ఆ నిజమైన సమాజము ఎప్పటి నుండి ఉన్నది?**

- బాప్తీస్మమిచ్చు యోహాను బాప్తీస్మమిచ్చు నాటినుండి ఉంది.
- మెస్సీయ మరణానంతరం సబ్బాతునకు కూడినది. (లూకా 23:56)
- మెస్సీయ మరణానంతరం పెంతెకోస్తు పండుగ నాడు 120 మందితో కూడినది. (అ॥కార్య 2:1)
- పెంతెకోస్తు పండుగ నాడు 3,000 మంది చేర్చబడిరి. (అ॥కార్య 2:41)
- తరువాత అనేక మంది చేర్చబడినారు. (అ॥కార్య 2:47, 4:4, 5:14, 6:1,7, 8:12-14,38, 9:18,31,42 10:47,48, 11:21,26, 12:24, 13:12,43, 48, 14:1,21, 16:5,14-15, 32-34, 17:4,5,11,12,34, 18:4,8, 19:6, 21:20

**3. బైబిలు క్యాలెండరును కలిగి ఉన్నది.**

- పెంతెకోస్తు పండుగ (అ॥కార్య 2:1, 20:16, 1 కొరింథి 16:9)
- పులియనిరొట్టెల పండుగ దినములు (అ॥కార్య 12:3, 20:6, 1 కొరింథీ 5:7,8)
- పస్కాపండుగ (అ॥కార్య 12:4, 1 కొరింథి 5:7)
- పాపప్రాయశ్చిత్తార్థ దినము (ఉపవాసదినము) ( అ॥కార్య 27:9)
- పర్ణశాలల పండుగ (అ॥కార్య 18:21 ఈ వాక్యం ఇంగ్లీషు బైబిలులో చూడండి.)

**4. ఆరాధన దినము**

- సబ్బాతు దినము (లూకా 23:56)
- సమాజముగా కూడుట, హెబ్రీ 10:24, సి.పి. లేవీ 23 అధ్యాయం 1 కొరింథీ 14:26, 11:17

- యెరూషలేములో నపుంసకుడు ఆరాధించుట అ.కార్య 8:27
- యెరూషలేములో సౌలు ఆరాధించుట. అ.కార్య 24:11
- నియామక కాలమైన వారముల పండుగ (అ॥కార్య 2:1)
- దమస్కులోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 9:20)
- యెరూషలేములోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 9:26)
- యూదయ, గలిలయ, సమరయ దేశములలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 9:31)
- సిరియాలోని అంతియొకయ సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 13:1-3, 13:15)
- సలమీలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 13:5)
- పిసిదియలోని అంతియొకయ సమాజ మందిరములో ఆరాధన (అ॥కార్య 13:14, 42, 44)
- ఈకొనియలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 14:25)
- మాసిదోనియాలోని ఫిలిప్పి సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 16:12,13)
- థెస్సలోనికలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 17:1-4)
- బెరయలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 17:10)
- ఎథెన్సులోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 17:17)
- కొరింథులోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 18:1-4)
- ఎఫెస్సులోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 18:19)
- గ్రీసులోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 20:3)
- ఫిలిప్పిలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 20:5)
- త్రోయలోని సమాజమందిరములో ఆరాధన (అ॥కార్య 20:6)

**5. ఈ నిజమైన సమాజ స్థాపిత కేంద్రం సువార్త ప్రచారం**

- యెరూషలేం నుండి (అ॥కార్య 1:4,8, యెషయా 2:2,3)
- అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు మాత్రమే సేవకులు. (ఎఫెసీ 4:13)
- భూదిగంతముల వరకు రక్షణార్థముగా ప్రకటించబడును. (అ॥కార్య 1:8, 13:47)

**6. సమాజమునకు ఇవ్వబడిన పేర్లు**

- నా సమాజము (మత్తయి 16:18)
- పరలోక రాజ్యము (మత్తయి 16:19)
- ఒకే ఒక్క సమాజము (ఎఫెసీ 4:4)
- సర్వాధికారి సమాజము (అ॥కార్య 20:28)
- మెస్సీయ సమాజములు (రోమా 16:16)
- ఎలోహీం సమాజము ( 1 కొరింథి 1:2)
- ఎలోహీం మందిరము ( 1 తిమోతి 3:15)
- విశ్వాస గృహము (గలతీ 6:10)

- ఎలోహిం ఇల్లు (హెబ్రీ 3:6)
- జీవముగల ఎలోహిం సమాజం ( 1 తిమోతి 3:15)

**7. సమాజ సభ్యులను ఏమని పిలిచిరి?**

- విశ్వాసులు (కొలస్సీ 1:1)
- శిష్యులు (మత్తయి 28:19, అ॥కార్య 6:1,7, 9:26, 36, 38, 14:20-22, 28)
- మెస్సీయ అనుచరులు అ॥కార్య 11:26, 26:28, 1 పేతురు 4:16
- పరిశుద్ధులు (అ॥కార్య 9:41, రోమా 1:7, 1 కొరింథి 1:2, 2 కొరింథి 1:1, ఎఫెస్సీ 1:1, ఫిలిప్పి 1:1 కొలస్సీ 1:1)
- సహోదరులు (అ॥కార్య 1:15, గలతీ 1:2, కొలస్సీ 1:1)
- భక్తిపరులు (అ॥కార్య 10:1)
- ఎలోహీం ప్రియులు రోమా 1:7)
- ప్రార్థించువారు ( 1 కొరింధి 1:)
- ఎలోహీం సమాజము (2కొరింధి 1:1, 1 థెస్సలో 1:1, 2 థెస్సలో 1:1)
- ఏర్పరచబడిన వారు, యాత్రికులు 1 పేతురు 1:1)

**8. ప్రభురాత్రి భోజనము (పస్కా) నీసాను 14వ తేదీన**

- మత్తయి 26:1-30, మార్కు 14:1-25, లూకా 22:1-23, యోహాను 12:1, 13:1-35, అ.కార్య 12:4, 20:6, 1 కొరింధీ 11:23-31

**9. ఇబ్బందుల్లో వున్న ఇతర సమాజములకు సహాయము చేయుట.**

- అ.కార్య. 11:27-29, 12:25, 1 కొరింధి 16:1-6, 2 కొరింధి 8:1-24, 9:1-15

**10. బాప్తీస్మము**

- యషువ మెస్సీయ నామమున ముంచి ఇచ్చుట. అ.కార్య 2:38, 10:48, 22:16

**11. పండుగలు :** (లేవీ 23:5, 6-8, 9-21, 23-25, 26-32, 33-35, 39-44, 36+39, యోబు 24:1)

- పస్కా (ప్రభురాత్రి భోజనము) మత్తయి 26:1-30, మార్కు 14:1-25, లూకా 22:1-22, యోహాను 12:1, 13:1-35, అ.కార్య 12:4, 20:6, 1 కొరింథి 11:23-31
- పులియని రొట్టెల పండుగ : అ.కార్య 12:3, 20:6, 1 కొరింధి 5:8
- పెంతెకోస్తు పండుగ : అ.కార్య 2:1, 20:16, 1 కొరింధీ 11:23-31
- జ్ఞాపకార్ధ శృంగధ్వని : 2 థెస్స 4:16
- పాప ప్రాయశ్చిత్తార్ధదినము (ఉపవాసదినము) అ.కార్య. 27:9
- పర్ణశాలల పండుగ (గుడారాల పండుగ) యోహాను 7:2-14, 37, అ.కార్య 18:21 ఇంగ్లీషు బైబిల్లో చదవండి.
- అంత్యమహా దినము యోహాను 7:37

**12. పలకరింపు :**

- షలోం (మీకు సమాధానము కలుగును గాక) లూకా 10:5,6 లూకా 24:36

# మీరు పొందిన బాప్తీస్మం వాక్యానుసారమేనా?

మారుమనస్సు పొందిన తరువాత మెట్టు బాప్తీస్మము రక్షణలో ఒక భాగం (అ॥కార్య॥ 2:40+1 పేతురు 3:21) అయితే ఇక్కడ ఒక పెద్ద చిక్కుముడి ఉంది. బైబిలు ఏమి చెప్తుందో చూద్దాం. అ॥కార్య 4:12 ప్రకారం "ఈ నామమునసే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను." అయితే అది ఏ నామము? తెలుగు బైబిల్లో యేసుక్రీస్తు అనీ, ఇంగ్లీషు బైబిల్లో జీసస్ క్రైస్ట్ అనీ, హిందీ బైబిల్లో ఈసా మస్సీ అని ఉంది. ఇంతకీ ఆయన అసలు నామం ఏది? మీ పేరు ఏ భాషలోనూ మారనపుడు ఆయన పేరుఎలా మారింది? ఎలా మారిపోతుంది? గనుక ఆయన అసలు నామం ఏమిటో తెల్సుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. రక్షణ ఆయన నామంలోనే ఉన్నది. ఆయన నామం నీవు/ మీరు ఎరుగకపోతే రక్షణ పోగొట్టుకున్నట్లే, ఆయన నామంలో బాప్తీస్మం పొందకపోతే రక్షించబడకుండానే భ్రమపడ్డామని పశ్చాత్తాప పడినా ఉపయోగం ఉండదు.

మీ డినామినేషన్లు, మిషన్లు, మీ అనుకూల బోధకుల మాటలను ఒక ప్రక్కనబెట్టి అసలు బైబిలేమి చెప్తుందో పరిశీలించే మనసు మీకు ఉంటే కొన్ని క్షణాలు నాతో ఆలోచించండి. నిజము మీకే అర్థం కాగలదు.

మన బైబిలు " ఆదిమ హెబ్రీ గ్రీకు భాషలలో నుండి భాషాంతరము చేయబడినది." అని వ్రాయబడినది. హెబ్రీ గ్రీకు ఇంటర్ లైనర్‌బైబిలు పరిశీలిస్తే మనము ఉపయోగించే బైబిలు అనేకమైన తర్జుమా తప్పులతో నిండి ఉన్నట్లు, ముఖ్యంగా రక్షణ నామమైన ఆయన నామాన్ని తప్పుడు తర్జుమా చేసి దారి మళ్ళించినట్లు అర్థం అవుతుంది. ఉదాహరణకు :

| **హెబ్రీ బైబిల్** | | **తెలుగు బైబిల్** |
|---|---|---|
| 1. యావె | అని ఉన్నచోట | యెహోవా |
| 2. ఎలోహీం | అన్నిఉన్నచోట | దేవుడు |
| 3. సర్వాధికారి | అని ఉన్నచోట | ప్రభువు |
| 4. యషువ | అనిఉన్నచోట | యేసు |
| 5. మెస్సీయ | అనిఉన్నచోట | క్రీస్తు |
| 6. సమాజము | అనిఉన్నచోట | సంఘము |
| 7. మ్రాను | అనిఉన్నచోట | సిలువ |

అని తప్పుగా మార్చినట్లు కన్పిస్తుంది. గనుక రక్షణ నామం మరుగున పడిపోయింది. హల్లెలూయ అంటే ఏమిటి? అని అడిగితే ప్రకటన 19:2లో ప్రభువును స్తుతించుడి అని ఉంది ఎవరీ ప్రభువు? యావె "య" అనే సంక్షిప్తనామం కలిగిన యావె. చూడండి.

The New King James Verson Bible లో కీర్తనలు 68:4 అక్కడ YAH అని ఉంది YAH is the Shortform of YAHWEH

తెలుగుబైబిల్లో తప్పులు పట్టుకోవాలంటే క్రొత్తనిబంధనలో ప్రభువు అని వ్రాయబడిన చోట యావె అని వ్రాయాలి. మనకు ప్రభువు/యావే ఒక్కడే ఉన్నాడు. (ఎఫెస్సీ 4:4-6) యావె తండ్రి. యషువ కుమారుడు అని బోధించు గుడ్డి బోధకుల్లారా ఈ మర్మం మీరు ఎరుగక పొరపడ్డారు. మీ కళ్ళు తెరవబడలేదు. వాక్యం ద్వారా చూడండి. యెషయా 40:3వ వచనాన్ని ఉన్నది ఉన్నట్లుగా క్రొత్త నిబంధనలో తర్జుమా చేస్తే మత్తయి 3:3, మార్కు 1:3 లూకా 3:6, యోహాను 1:23 ఏ ప్రభువుకి

యోహాను గారు మార్గం సరాళం చేస్తున్నాడు? యావెకి కాదని " అసెంబ్లీ ఆఫ్ యావె" అని పేరు పెట్టుకున్న ఎవరైనా చెప్పగలరా? యషువ అంటే యావె రక్షణ అని అర్థం. యావె యొక్క రక్షణ అనడం సాతాను బోధ. It'snot YAH's Salvation. It is Yahweh's Salavation. Yahshua Means Yahweh Salvation యషువ అంటే యావె కుమారుడు అని బోధించండం దయ్యపు బోధ, గుడ్డివాని బోధ, బాప్తీస్మమిచ్చే యోహాను యావెకి మార్గం సరాళం చేస్తున్నాడు. యావె=యషువ. అందుకే యషువ మెస్సీయ నామమున బాప్తీస్మం పొంది రక్షణ పొందమని పేతురు హెచ్చరిస్తున్నాడు అ॥కార్య 2:38-41, నేను ఆదిమ హెబ్రీ గ్రీకు బైబిలు ఆధారంగా వ్రాస్తున్నాను. ఒరిజనల్ బైబిలు నా దగ్గర ఉంది, దాని ఇంగ్లీషు ట్రాన్స్‌లేషన్ బైబిలు కూడా నా దగ్గర ఉంది. రండి చూపిస్తాను, మీకు కావలిస్తే పోటోస్టాట్ కాఫీలు తీసుకు వెళ్ళండి. హెబ్రీ, గ్రీకు మేధావులు, చదవగలవారు ఉంటే రండి సత్యమేమిటో గ్రహించండి. ఆయన నామం అన్ని భాషలలోనూ "యషువ మెస్సీయ" యే భాష భాషకీ దేశ దేశానికీ ఆయన నామం మార్చే ఊసరవిల్లి కాదు. ఊసరవిల్లి లాంటి తర్జుమా దారుల రంగులు బయలు పడినందుకు సంతోషించి, సత్యాన్ని గ్రహించి ఆయన రక్షణ నామంలో (యషువ మెస్సీయ నామంలో) బాప్తీస్మం పొందండి.

నేను యేసు నామంలో బాప్తీస్మం పొందేసాను. త్రిత్వం నమ్మేవారి మీద నేను చాలా కరెక్టు అని భ్రమపడకండి. యషువ మెస్సీయ నామం సత్యమని ఋజువయ్యాక యేసునామంలో పొందడం తప్పే. అది చెల్లని బాప్తీస్మం. క్షమింపబడని పాపంలో ఉన్నట్లే లెక్క. యోహాను 15:22, హెబ్రీ 10:26, 27

నేను తండ్రి కుమార పరిశుద్ధాత్మలో ముంచుడు బాప్తిస్మం పొందాను చిలకరింపు వారి మీద నేను చాలా కరెక్టు, ఎందుకంటే యేసుక్రీస్తు 30 సం॥లో బాప్తీస్మమిచ్చే యోహాను దగ్గర యోర్దాను నదిలో పొందాడు. నపుంసకుడు పెద్దవాడైనప్పుడే పొందాడు. ఆఖరికి పౌలుగారు దమస్కురోడ్డులో పడిపోయాక అననీయ ద్వారా ముంచుడు బాప్తీస్మమే పొందాడు. గనుక నా బాప్తీస్మమూ కరెక్ట్ అని భ్రమ పడుతున్నవేమో? మోసంగా ముంచుడు బాప్తీస్మాలు యిచ్చే మోసగాళ్ళు ఎంతో మంది ఉన్నారు. నీవు పొందిన దానిలో నామంలేదు. గనుక అది చెల్లదు అది అపోస్తులులెవరూ తండ్రి కుమార పరిశుద్ధాత్మలో ముంచి బాప్తీస్మం యివ్వలేదు. బైబిల్లో అలా యిచ్చినట్లు ఒక్క రిఫరెన్సు కూడా లేదు ఉంటే చూపించండి మత్తయి 28:19 అంటారా? "నామములోనికి" అని ఉంది జాగ్రత్తగా చదవండి తండ్రి కుమార పరిశుద్ధాత్మ యొక్క నామం ఏది? గనుక బిరుదుల్లో బాప్తీస్మం చెల్లదు. అందుకే అందరూ యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మములు పొందారు. చూడండి చదవండి.

| | |
|---|---|
| 1. అ॥కార్య 2:38,41 | 3,000 ప్రజలు పొందారు |
| 2. అ॥కార్య 8:16 | సమరయులు పొందారు |
| 3. అ॥కార్య 10:48 | అన్యజనులు పొందారు |
| 4. అ॥కార్య 19:5 | యోహాను శిష్యులు పొందారు |
| 5. అ॥కార్య 22:16 | పౌలు పొందాడు (9:18) |
| 6. రోమా 6:3 | రోమీయులు పొందారు |
| 7. గలతీ 3:27 | గలతీయులు పొందారు |
| 8. అ॥కార్య 8:12 | పురుషులు/స్త్రీలు పొందారు |
| 9. అ॥కార్య 8:13 | సీమోను పొందాడు |
| 10. అ॥కార్య 8:38,39 | నపుంసకుడు పొందాడు |


| | |
|---|---|
| 11. అ॥కార్య 10:47,48 | కొర్నేలి యింటివారు పొందారు |
| 12. అ॥కార్య 16:14,15 | లూదియ పొందింది |
| 13. అ॥కార్య 16:30,33 | జైలు అధికారి పొందాడు |
| 14. 1 కొరింథి 1:15 | క్రిస్ప పొందాడు |
| 15. అ॥కార్య 18:8 | అనేకులైన కొరింథీయులు పొందారు |
| 16. 1 కొరింథి 1:15 | గాయి పొందాడు |
| 17. అ॥కార్య 18:24-26-28 | అపొల్లో పొందాడు |
| 18. 1 కొరింథి 1:16 | సైఫను ఇంటివారు పొందారు |

మొదటి శతాబ్దంలోని వారంతా ఆది అపోస్తలుల ద్వారా, వారి శిష్యుల ద్వారా యషువ మెస్సీయ నామమునే బాప్తిస్మములు పొందినట్లు హెబ్రీ గ్రీకు బైబిలు ఋజువు పరుస్తుంది. కాదనే శక్తి ఎవరికైనా ఉన్నదా? ఉంటే వచ్చి చూపించండి. వాళ్ళంతా నీళ్ళలోకి దిగి సమాధిచేయబడినట్లుగా మునిగి బాప్తిస్మము పొందారని ఈ క్రింది వాక్యాలు-ఋజువు చేస్తున్నాయి. మత్తయి 3:6,16, మార్కు 1:8, లూకా 7:29, యోహాను 3:23, 4:1,2, అ॥కార్య 8:38,39 అంతే గాని చిప్పలో నీళ్ళు పోసుకుని చిలకరించలేదు. నీళ్ళలో అని బైబిలు చెప్తుంటే నీళ్ళతో అని సాతాను చేర్చింది. ఈ పుట్‌నోట్స్ చదవండి. మత్తయి 3:11, మార్కు 1:8, యోహాను 1:31,33 చూసారా నీళ్ళలో అనే దానికి కౌంటర్ నీళ్ళతో అంటే ఎలాగైనా పరవాలేదు. మునిగినా పరవాలేదు. చిలకరించుకున్నా పరవాలేదు. అని మోసగించడానికి చదువుకున్నవాడూ, చదువులేనివాడూ యోచన లేకుండానే జీవిస్తున్న రోజులివి. యిర్మియా గారు చదువుకున్న వాళ్ళ దగ్గర కెళ్ళి సువార్త చెప్పుదామనుకున్నాడట. చదువుకున్న వాళ్ళైతే కనీసం అర్థం చేసుకుంటారని, కాని ఆయన ఈ చదువుకున్న వారి గూర్చి ఏమి చెప్పాడో మీరే చదివి నాకు చెప్పండి. యిర్మియా 5:4-6, ఎవరికీ బుర్రలేదు. బ్రెయిన్ లెస్, ఎడ్యుకేటెడ్ బ్రూట్స్, అని అనుకుని నిరాశ చెందాడు. గనుక సహోదర, సహోదరీల్లారా? జ్ఞానం కల్గి ఉండండి. సమస్తమూ పరిశీలించి మేలైన దానిని చేపట్టండి. మార్గాలలో నిలిచి మేలైన మార్గమేదో కనుగొని దానిలో పయనించండి. సంఘాలు, బోధకులు పరలోకం తీసుకువెళ్ళరు. వాక్యం తీసుకు వెళతాది. గనుక వాక్యం కోసం ప్రయాసపడండి. యావె వాక్యం నిరాకరించిన వారికి జ్ఞానం ఉండదని బైబిలు చెప్తుంది. (యిర్మియా 8:9)

ఇంతకీ మీరు పొందిన బాప్తీస్మం ఏమిటో చెక్ చేసుకోండి సరియైనది కాకపోతే నేడైనా యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మం పొంది మీ పాపములను కడిగివేసుకొనండి. మ్రాను మీద దొంగలా బాప్తిస్మం లేకుండానే పరలోకం వెళ్ళిపోగలమని భ్రమపడకండి. పెండ్లివస్త్రం లేకుండానే విందులో కూర్చున్నా, పెండ్లి వారితో కలిసి నడిచినా బయటికి త్రోసివేయబడతావు జాగ్రత్త. గోధుమ గింజల మధ్య గురుగువైతే కోతకాలం నిన్ను నిర్ణయించి నరకాన్కి పంపించగలదు. గనుక చనిపోయిన వానిని పంపి రక్షించమని ఏడుస్తున్న ధనవంతుని వలె ఏడవక నీ ముందున్న “యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మం” గూర్చి ఆలోచించు అదే నీ రక్షణకు టిక్కెట్, నీ పాపాలను కడిగే నీటి బాప్తీస్మం.

అ॥కార్య 4:12 ప్రకారం ఎవని వలన రక్షణ కలుగదు. ఈ నామము (యషువ మెస్సీయ) వలననే రక్షణ పొందవలెను. సోదరా! సోదరీ, మీ బోధకులే ఈ నామంలో బాప్తిస్మం పొందలేదు, మీ బోధకులకే ఈ నామం తెలియదు. మీ బోధకులే ఈ నామమునకు వ్యతిరేకులు, వాళ్ళు యిచ్చిన బాప్తీస్మం మిమ్ములను ఎలా పరలోకం తీసుకెళ్ళగలదు? నేడైనా ఆలోచించండి. “యషువ మెస్సీయ” బాప్తిస్మము విషయంలో మీ కన్నులను తెరువజేయును గాక. షలోం.

# ఆది అపోస్తలులకు యేసుక్రీస్తు నామము తెలుసా?




| | | | | | |
|---|---|---|---|---|---|
| యషువ మెస్సీయ | ఈసోన్ క్రిస్టోన్ | ఈసస్ క్రైస్ట్ | జీసస్ క్రైస్ట్ | యేసు క్రీస్తు | ఈసా మసీ్స |
| హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ |
| ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ |

ప్రియ సహోదర సహోదరీల్లారా ! మనం చదివే తెలుగు బైబిలు ఎ.డి. 1712–1953 కాలములో వచ్చినది. "బైబిల్ సమాచారమ్" పుస్తకం 135–143 పేజీలలో గల తెలుగు బైబిలు చరిత్ర చదవండి. 17వ శతాబ్ధం వరకూ "యేసుక్రీస్తు" అనే పేరు ఎవరికీ తెలియదు. తెలుగు బైబిలుకి ముందు మన ఇండియా దేశంలో బ్రిటీషర్స్ ఉన్నారు. వారి వద్ద ఇంగ్లీషు బైబిలు మాత్రమే ఉంది. వారు "జీసస్ క్రైస్ట్" అని పిలిచేవారు. ఎ.డి. 16:11 లోని ఇంగ్లీష్ బైబిల్లో మీరు చూస్తే "ఈసస్ క్రైస్ట్" (Iesus Christ) అని మాత్రమే ఉంది. అందుకే సిలువపై పెట్టిన మాట INRI అని మనం చూస్తూ ఉన్నాము. వాస్తవానికి అది మూడు భాషల్లో వ్రాయబడిఉన్నట్లు లేఖనము మనకు ఋజువు చేస్తుంది. (యోహాను 19:20)

**హెబ్రీ :–** యషువహ నజ్రీ మెలెక్‌హ యెహూదిమ్

**గ్రీకు :–** ఈసోన్ నజోరయోన్ హెూ బాసిలియస్ బయోడయన్

**రోమా:–** ఈసస్ నజరీనస్ రెక్స్ ఇడోరమ్ (INRI)

ఎ.డి. 1611 బైబిలుకి ముందు గ్రీకు బైబిలు ఉంది. అందులో "ఈసోన్ క్రిస్టోన్" అని వ్రాయబడి ఉంది. అంతకు ముందున్న అపోస్తలుల వ్రాతలలో "యషువహ మెషియాక్" అని ఉంది. గనుక ఆది అపోస్తలులు బోధించిన రక్షణ నామము "యషువ మెస్సీయ" అది అపోస్తలులంతా తోరాను/ధర్మశాస్త్రమును హెబ్రీలో మాత్రమే చదివెడివారు. మెస్సీయ కూడా హెబ్రీ భాషలోనే మాట్లాడినాడు. అ॥కార్య 22:2, 26:14, హెబ్రీ భాష వారి మాతృభాష, గనుకనే వారు ఆయనను "యషువ మెస్సీయ" అని పిలిచెడివారు. అది ఆయన ఖచ్చితమైన, స్వచ్ఛమైన నామము, అధ్యయన బైబిలు 1400 పేజిలోని 1:21 ఫుట్‌నోట్ చూడండి. మెస్సీయ మరణానంతరము అపోస్తలులు తోరాలోని యషువను బోధిస్తూ అన్యజనులకు ముందుగా వ్రాసిన పత్రిక ఏమంటే, అన్యజనులకు సున్నతి అవసరం లేదనే పత్రిక (అ॥కార్య 15:19,20, 23–31) తరువాత ఎ.డి. 40–100 వరకూ తోరాలోని 325 ప్రవచనములకు పైగా తీసుకొని క్రొత్త నిబంధన పుస్తకములు వ్రాసారు. అవి గ్రీకులోనికి, ఇంగ్లీషు, మొ॥గు ఇతర భాషలలోనికి తర్జుమా చేయబడుచూ, భాష భాషకు పేరును మార్చివేస్తూ సాతాను ఆయన నిజమైన నామమును మనకు మరుగుచేసియున్నాడు. హల్లెలూయ, ఆమెన్ మొ॥గు కొన్ని పదములు మాత్రం అన్ని భాషలలోను అలాగే ఉంచారు. గనుక రక్షణ నామమైన "యషువ మెస్సీయ" నామము మరుగున పడిపోయింది. మొదటి శతాబ్దంలో యషువ మెస్సీయ శిష్యుడైన తోమా ఇండియాకు వచ్చి " యషువ మెస్సీయ" నామమును ప్రకటించి, బాప్తీస్మములిచ్చినట్లు చరిత్ర ఋజువుపర్చుచున్నది. ఆది అపోస్తలులంతా "యషువ మెస్సీయ" నామమును బోధించారు. ఆ నామములోనే బాప్తీస్మములిచ్చి, రక్షణ నామముగా ప్రకటించారు. ఆ నామము కొరకు పోరాడమన్నారు. (అ॥కార్య 2:38, 4:12, యూదా 1:3) మనుష్యులు తప్పుగా తర్జుమా చేసి పెట్టిన నామములలో (ఈసోన్ క్రిస్టోస్, ఈసస్ క్రైస్ట్, జీసస్ క్రైస్ట్, యేసుక్రీస్తు, ఈసామసీ్స మొ॥నవి) రక్షణ లేదు, ఉండదు. అది అపోస్తలుల పునాదిపై మీరు లేకపోతే మీరు పరలోకం వెళ్ళరు. అని క్రైస్తవ మతశాఖలు "యషువ మెస్సీయ నామమును" బోధించుటలేదు. పైగా ఆ నామముపై తిరుగుబాటు చేయుచున్నారు. గనుక వారి మోసములోపడి పరలోకం పోగొట్టుకొనక నేడైనా కళ్ళుతెరచుకొని సత్యమును గ్రహించి సత్యసంబంధులు కండి.

# అపోస్తలులుల బోధయే యషువ మెస్సీయ నామం

యషువ మెస్సీయ నామం బోధ ఏదో నూతనమైనది కాదు లేక ఈ తరంలో ఎవరికో బయలుపర్చబడినది అంతకాన్న కాదు. ఈ నామం గూర్చి ఏదో క్రొత్త క్రొత్త అల్లికలు అల్లడంలో అసలు సత్యము లేదు. నిశితంగా పక్షపాత వైఖరి లేకుండా సత్యాన్వేషణతో బైబిలు చదివితే చాలా తేలికగా అందరికీ అర్థమవుతుంది. “బైబిలు ఆదిమ హెబ్రీ గ్రీకు భాషలలో నుండి భాషాంతరము చేయబడినది.” అని పరిశుద్ధ గ్రంథము నందు మనం చదవగలం. భాషాంతరం చేయబడినపుడు ఈ నామములను తొలగించిన తప్పును చాలా తేలికగా మనం గ్రహించవచ్చును. మన పేరు అన్ని భాషలలోను అటులనే ఉండును. భాష భాషకూ మన పేరు మారదు. అలాంటప్పుడు మన రక్షకుని పేరు ఎలా మారింది? ఎవరు మార్చారు? అంటే ట్రాన్స్‌లేటర్స్/ తర్జుమా దారులు అని వేరే చెప్పనక్కరలేదు. దీనికి పెద్ద గందరగోళం ఎందుకు? నిజం తెల్సుకొని వెంబడిస్తే సరిపోతుంది. గదా? తెలుగులో యేసుక్రీస్తు. ఇ ఈంగ్లీషులో, హిందీలో మారుతుందా? మారదు అని ఖచ్చితంగా చెప్పగలిగినట్లే మన రక్షకుని నామము మారదు అని ఖండితంగా చెప్పగలం. ఉదా:– యేసుపాదంను, జీసస్‌పుట్ అనీ. ఏసన్నను జీసస్ బ్రదర్ అనీ. యేసురత్నంను జీవన్‌డైమండ్ అనీ తర్జుమా చేసి పిలవగలరా?

అంతెందుకు ప్రపంచలోని క్రైస్తవులందరూ (తెలియక అనేకమంది తెలిసి కొంతమంది) పరమతండ్రి నామాన్ని ఉచ్చరిస్తూనే ఉన్నారు. అన్ని తరాల్లోనూ ఉచ్చరిస్తూనే వచ్చారు. వస్తున్నారు “అల్లెలూయ” అనే పదం తెలియని వారు లేక ఉచ్చరించని క్రైస్తవులెవరైనా ఉన్నారా? అల్లెలూయ అంటే అర్థం ఏమిటి? ప్రకటన 19:1లో ప్రభువును స్తుతించుడి అని ఉంది. అల్లెలూయ అనే పదాల్లో ప్రభువు అనే పదాన్ని ఏది సూచిస్తుందో యిప్పుడు చూదాద్దం. ప్రభువు అంతే ఎవరు?

యెషయా 12:4 for YAH, the LORD

యెషయా 26:4 for is YAH, the LORD

ది ఓపెన్ బైబిల్‌ను, ది న్యూకింగ్ జేమ్స్ వెర్షన్ ఇంగ్లీషు బైబిల్లోను కీర్తనలు 68:4 ఇలా వుంది. By his name YAH, and rejoice before Him.

His name YAH, అని క్లియర్‌గా వ్రాయబడివుంది. అనేకమైన బైబిలు తర్జమాలలో YAH అని ఉంది అయితే J అనే పదం హిబ్రూలో లేదని ఋజువు అవ్వుతుంది. Y ఉండవలసిన చోట J ని పెట్టి తర్జుమా దారులు చాలా పొరపాట్లు చేసారు.

| | |
|---|---|
| ఉదా : యేషూవా | Jesuva జేసువా |
| యరూషలేం | Jerusalem జెరూషలేం |
| యెహోవా | Jehovah జెహోవా |
| అల్లెలూయ | Hallelujah హల్లెలూయ |
| యెరికో | Jericho జెరికో |

ఇలా చాలా పదాలు మనం చెప్పుకోవచ్చును. గనుక Y ఉండవలసిన చోట J. ని పెట్టినట్లు ఋజువు అవుతుంది. హల్లెలూయలో “య” అనగా ప్రభువు అని ఈ క్రింది రిఫరెన్సులు ఋజువు చేస్తున్నాయి.

యెషయా 12:2 For YAH, the LORD is my strenghth and my song;

యెషయా 26:4 లో Trust in the LORD forever, for in YAH, the LORD, is ever lasting strength

యెషయా 38:11లో I Said, " I Shal not see YAH, IN THE LAND of THE LIVING; వీటిని బట్టి ఆయన సంక్షిప్త నామం YAH "య" అని మనం తెలుసుకున్నాం. నీ పేరు పెట్టబడిన యీ పట్టణమును దృష్టించి చూడుము. అని దానియేలు యరూషలేమును అంటున్నాడు.

దానియేలు 9:18 యిర్మీయలో ఆయన పేరేది? యరూషలేం లో ఆయన పేరేది? అంతటే "య" అని చాలా సింపుల్‌గా గుర్తించగలం. ఆయన ప్రవక్తలకు, ఆయన భక్తులకు ఆయన నామం ఉంది. యహోషువ, యజ్రా, యస్తేరు, యబు, యషయ, యిర్మీయ, యహజ్కేలు, యావేలు, యనా, జఫన్య, జకర్య, హగ్గయి, ఏల్య, ఓబద్యు, హనన్య, అననీయ, హల్లెలూయ మొ॥నవి.

బైబిలు కాలేజిలో చదివి వచ్చిన ఎవరిని అడిగినా ఏల్, ఎలోహీం అంటే సర్వశక్తి మంతుడైన సృష్టికర్త అని చెపుతారు. హెబ్రీ నుండి డైరెక్టర్‌గా ట్రాన్స్‌లేట్ చేసిన బైబిలులో ఆదికాండం 1:1 ఇలా ఉంది.

In the beginging Elohim created the heavens and the earth. ఏల్, ఎలోహీం అనే వి హిబ్రూ పదాలు : ఏల్, ఎలోహీం అని ఉండవలసిన చోట God, Lord, Adoni అని వాటిని పెట్టారు. ఇమ్మానుఏల్, నతానిఏల్, రఫా ఏల్, రగూఏల్, మిఖాఏల్, కద్మీఏల్, గాబ్రిఏల్, ఇశ్రాఏల్, దానిఏల్, యెహెజ్కేల్, యవెఏల్, ఏల్య, ఎల్షా, ఏల్యజర్, మొ॥గు ఈ పేర్లలో ఏల్ కనిపిస్తుంది ఏల్ అనగా సర్వశక్తిమంతుడు అని ఋజువు అవుతుంది. ఇమ్మానుఏల్ అను మాటకు దేవుడు మనకు తోడు అని అర్థం.

Immanuel means God with us EL=GOD, LORD, YAHWEH

ఇశ్రాయేలు దేశపు విమానాలమీద EL, EL అనే పదం వ్రాయబడి ఉంటుంది. కీర్తనలు 68:4 by His name YAH యెషయా 26:4 for YAH, the LORD, యెషయా 38:11 Shall not see YAH the LORD

ప్రభువు అని పెద్ద అక్షరాలు వాడిన ఆయన పేరు అని బైబిలు చెపుతుంది. "య" ఆయన సంక్షిప్తనామం YHWH అనే టెట్రాగమేషన్ ఉంది. పీటర్ గలెటిన్ అనేవాడు తప్పుగా YeHoWaH గా వాడినట్లే నేడు కొంతమంది YaHaWaH యహవ, అని యావ అని యహ్వహ్ అని తప్పుగా పలుకుతున్నారు. మరనాత రివైవల్ క్రూసేడ్ వారు మొదట్లో యావ అని వ్రాసారు గాని తర్వాత వారి తప్పును సవరించుకొని యావే అని వ్రాస్తున్నారు.

YHWH, యావె అనేది కరెక్టు. క్యాథలిక్ బైబిల్లో యావే అని వ్రాసారు. డిక్షనరీలు, పురవస్తు శాస్త్రం "యావె" కరుక్ట అని అంగీకరిస్తున్నాయి. యావె యొక్క సక్షిప్తనామమే యషువ అంటే రక్షకుడు య యే రక్షకుడు గా వచ్చాడు గనుక ఆయన పేరు యషువ అయ్యింది. యేసు కాదు కేథిలిక్స్ పాటల పుస్తకంలో చూస్తే ఏసువా అని ఉంటాది. అది ఏసువా కాదు యషువ. "జేసువా నా రక్షకా" అని పాడతారు "యషువ నా రక్షకా " అనేది వాస్తవం. యిక మెస్సీయ నే క్రీస్తు అన్నారు. క్రీస్తు అంటే అభిషిక్తుడు అని అర్థం అని దానియేలు 9:25, ఋజువు పరుస్తుంది. గనుక మత్తయి 1:1, 16:16, మార్కు 1:1, 8:29, లూకా 2:11 యోహాను 1:20, 42 అపో॥కార్యములు 2:31, 4:33, రోమా 1:1 1 కొరింథి 1:1, 10:8, 2 కొరింధి 1:1, గలతీ 1:1, ఎఫెస్సీ 1:1, ఫిలిప్పు 1:1, కొలస్సీ 1:1, గలతీ 1:1, ఎఫెస్సీ 1:1 ఫిలిప్పీ 1:1 కొలస్సీ 1:1, 2 తిమోతి 1:1, యాకోబు 1:1, 1 పేతురు 1:,

2 పేతురు 1:1, 1 యోహాను 1:3, యూదా 1:1, ప్రకటన 1:1

ఈ వాక్యాలలో చూపబడిన క్రీస్తు అభిషిక్తుడు అనేది తర్జుమాదారులు కలిపి చెరిపిన పొరపాటు. మెస్సీయ అంటేనే అభిషిక్తుడు  గాని క్రీస్తు కాదు.

క్రీస్తనబడిన మెస్సీయ యోహాను 4:25 చూసారా మెస్సీయకు క్రీస్తును ఎలా కలిపారో? పాఠకులు ఇది గ్రహిస్తే చాలు.

దుర్మార్గంతో రెచ్చిపోతూ మెస్సీయ సమాజ సభ్యులను హింసిస్తున్న సౌలుతో మెస్సీయ ఏ భాషలో మాట్లాడాడో చూద్దాం. "సౌలా, సౌలా నన్నెందుకు హింసించుచున్నావు మునికోలలకు ఎదురు తన్నుట నీకు కష్టమని హెబ్రీ భాషలో ఒక స్వరం నాతో పలుకుట వింటిని. అ.కార్య 26:14 హెబ్రీ భాషలో ఆయన యషువను అని తెలుగులో గాని, జీసస్‌ను అని ఇంగ్లీషులోగాని, ఈసామస్సీను అని హిందిలో గాని అనలేదు అని మనం గ్రహించవలసి ఉంది. ఆయన హెబ్రీయుల ఎలోహీం ఆయన యావెగా ప్రత్యక్షమయ్యేవాడు నిర్గమ 3:18 హెబ్రీ భాష మొట్టమొదటి భాష. ఆదికాం. 11:1 పౌలు మొ॥గు భక్తులంతా హెబ్రీ భాషలోనే మాట్లాడారు. అ.కార్య 21:40, 22:2,

యషువ మెస్సీయ నామం మొట్టమొదటిగా ఇండియా దేశం తీసుకువచ్చింది మెస్సీయ శిష్యుడైన తోమా మాత్రమే దక్షిణ ఇండియాలో యూదులు ఎప్పటినుండో ఉన్నారు. వారందరూ హెబ్రీభాష తెలిసిన వారే వారి సమాజమందిరాలు కూడా కేరళ, మద్రాస్, గోవా, బొంబాయి, ఉత్తర ప్రదేశ్‌లలో ఉన్నాయి. 325 ఎ.డి. లో నైసియా విశ్వాసాన్ని ఎదురించిన ఏరియన్‌ల వలె యషువ మెస్సీయ శిష్యులు శేషంగా తరతరాల్లోను ఉన్నారు. యావె సమాజమందిరాలు పూర్వం నుండి ఆంధ్రాలో కూడా ఉన్నాయి. అనేకమైన విదేశి పత్రికలు ఇండియాలో తిరుగుతూనే ఉన్నాయి. చాలామంది మిషనెరీలు ఈ నామాన్ని ప్రచురిస్తూ ఇండియా వస్తూ, వెళ్తూ ఉన్నారు.

సత్యన్వేషినైన నేను పత్రిక ద్వారా ఈ నామాన్ని ప్రకటించడం మీకందరికి తెలిసిందే. ఇప్పుడు ఇంగ్లీషు పత్రిక ( ) ద్వారా ఇండియాలోని అన్ని ప్రాంతాలకు అన్ని రాష్ట్రాలకు సువార్త నందిస్తున్న కృప పరమతండ్రి మాకు యిచ్చారు. అంతేకాదు ఇంటర్‌నెట్‌లో పత్రికను చాలా దేశాలకు పంపిస్తున్నాం. మా సమాజాల సభ్యులు చాలా తక్కువమంది, మరియూ పేదవారు అయినా వారి నీతి ప్రవర్తన, యదార్ధ హృదయం, నమ్మకత్వం, ప్రార్ధనాజీవితం వలన ఈ సేవను యిలా చెయ్యగలుగుతున్నాం. ఇంతవరకూ చర్చి ఆఫ్ గాడ్ వారు లేక యషువ మెస్సీయా నామాన్ని బోధిస్తున్నవారు ఖచ్చితంగా వాక్య ఋజువులతో చెప్పలేని అంశాలన్నిటి లిటరేచర్ రూపంగా బయటపెట్టింది మేమేనని సగర్వంగా చెప్పగలం. శత్రువులకూ, మిత్రులకూ, నమ్మకద్రోహులకు, నమ్మకస్తులకు ఎన్నో పత్రికలు ఉచితంగా యిచ్చాం. మా పత్రికలు కాపీ కొట్టి, మా ఫొటోలు చూపించుకొని క్యాష్ చేసకుంటున్న దళారీలు కూడా ఎంతో మంది ఉన్నారు. మేము స్వతంత్రంగా సువార్త చేసుకొంటున్నా, వాళ్ళు మావాల్లేనని మా పేర్లు చెప్పి మా మీద బ్రతుకుతున్నవాళ్ళు ఉన్నారు. మేము స్వతంత్రులం యోహాను 8:31, 32, 2 కొరింథి 3:17, 1 కొరింథి 7:21-24 ఎవరితోను మాకు సంబంధాలు లేవు, మాకు యషువ మెస్సీయయే గురువు, గురి, నాయకుడు, ప్రధాన యాజకుడు, మేము మనుషులనెవర్నీ వెంబడించే వారము కాము. మార్కు 9:38-41, సిద్ధాంతపరంగా, ప్రవర్తన సరికానందువలన, కొంతమంది యషువ మెస్సీయ నామం బోధించేవారితో మాకు సంబంధాలు లేవు వాళ్ళు ఎంతటి గొప్పవారైనా మాకు లక్ష్యంలేదు. గలతీ 1:12, 2:5,6 గనుక పొసుగుడి గాళ్ళను/ దళారీలను నమ్మి మోసపోకండి. యషువ మెస్సీయ నామం బోధ బహుపురాతనమైనది, ఆది అపోస్తలుల ద్వారా బోధించబడినది.

# ఆది అపోస్తలులు ఏమి బోధించారు?

ప్రియ క్రైస్తవ జనాంగమా! పరమతండ్రియైన యావె నామమున మీకందరికీ షలోం (సమాధానము కలుగును గాక)

– పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము పోరాడుట (యూదా 3) అంటే : అది అపోస్తలులు అంటే మొదటి శతాబ్దములోని యషువ మెస్సీయ మరియు ఆయన శిష్యులు బోధించిన బోధను గూర్చి పోరాడుట అని అర్థము. యషువ మెస్సీయ మన మాదిరి, ఆయన ఈ భూమి మీద $33^1/_2$ సం॥లు
గూర్చి పోరాడుట అని అర్థము. యషువ మెస్సీయ మన మాదిరి, ఆయన ఈ భూమి మీద $33^1/_2$ సం॥లు
జీవించి $3^1/_2$ సం॥లు సేవ చేసి మనకు అనేక విషయములు మాదిరి చూపించి అలా జీవించమని చెప్పి మనకు మాదిరి ఉంచి వెళ్ళాడు. 1పేతురు 2:21 మెస్సీయ కూడా మీ కొరకు బాధపడి, మీరు తన అడుగు జాడల యందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచి పోయెను.

యోహాను 13:14,15 కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదముల కడిగిన యెడల మీరును ఒకరి పాదములు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.

ప్రపంచంలోని ఏ బోధకుడు "యషువ మెస్సీయ'తో సాటికాడు. గనుక ఆయననే మనమంతా అనుసరించాలి. అనుకరించాలి. అదే అపోస్తలుడైన సౌలు మాట్లాడుతూ నేను మెస్సీయను పోలి నడుచుకొను చున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి అని 1 కొరింథీ 11:1లో వ్రాస్తున్నాడు. అంతేకాదు నాకు ఎవరూ ఏమీ నేర్పలేదు. యషువ మెస్సీయ బయలుపరచి నేర్పించాడని గలతీ 1:11-13లో వ్రాస్తున్నాడు. యషువ మెస్సీయ కూడా తన వద్ద నేర్చుకోమని ప్రజలకు బోధించాడు.

మత్తయి 11:28,29,30 : ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీ మీద నా కాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నది అని అంటున్నాడు. గనుక యావత్ ప్రపంచములోని ప్రజలంతా ఆయన యొద్ద నేర్చుకోవాలి. ఆయన బోధలను నేర్చుకోవాలంటే ఆయన పంపిన పరిశుద్ధాత్మను ముందు పొందాలి. తరువాత ఆయన శిష్యుల మాదిరిని వెంబడించాలి. అప్పుడే యషువ, మెస్సీయ బోధలు అర్థం అవుతాయి. అది తెలిస్తే మనకు ఎవడూ బోధించనక్కరలేదు (1యోహాను 2:27). మనమే అనేక మందికి బోధించ గలము. ఆయన ఆరోహణమైపోతూ 12 మంది శిష్యులను ప్రపంచానికి పంపించాడు. ఆ శిష్యుల బోధ ఏమిటో ప్రతీ మానవుడు తెలుసుకోవాలి. వాళ్ళు ఎలా నడిచారో, ఏమి బోధించారో వాళ్ళ అడుగు జాడలు ఎలా ఉన్నాయో అవి చాలా జాగ్రత్తగా గ్రహిస్తేనే సత్యమును గ్రహించగలము లేకపోతే మోసపోవటం ఖాయం.

ఈనాడు "క్రైస్తవులం" లేక "క్రైస్తవ బోధకులం" అని చెప్పుకుంటున్న వీరంతా అనంతరం నుండి మోసపోతూ మోసపోయిన బోధలలోకి పోయారు. వీరు నూటికి నూరు శాతం మోసపోయిన వారే, వీరికి యషువ మెస్సీయను గూర్చిన జ్ఞానము అసలు లేనే లేదు. క్రైస్తవులందరూ అపోస్తలుడైన సౌలు చెప్పినట్లు క్రూరమైన తోడేళ్ళను (అ॥కార్య 20:29,30) వెంబడిస్తున్నారు. అందుకే వీళ్ళకి "సత్యము" తెలియటం లేదు.

2వ శతాబ్దమునుండి అన్యదేశంలో మెస్సీయను నమ్మినవారు సహితం ఆయన ఒరిజినల్ పేరును మానేసి ఈసోస్ క్రిస్టోస్ అనడం ప్రారంభించారు. ఆయన అడుగుజాడలై షబ్బాత్‌ను పాటించటం మానేసి సూర్యారాధన దినమైన ఆదివారం ఆరాధించటం మొదలుపెట్టి దారి తొలగిపోయారు. లేఖనములు హెబ్రీ భాషలో ఉండగా గ్రీకు భాషలోకి అంటే వాళ్ళ భాషలోకి తర్జుమాలు చేసుకుంటూ అనేక వాక్యములను తీసివేసి, వారికిష్టమైనవి కలిపేసి చెరిపివేసుకున్నారు. ఇలా అనేక శతాబ్దములు చీకటిలోనికి పోయిన వీరినుండి వచ్చినదే "క్రైస్తవమతం" ఇదే కేథలిక్ మిషన్. దానినుండి వచ్చిన పిల్ల సంఘాలే లూథరన్, బాప్టిస్టు, పెంతెకోస్తు, ఫెలోషిప్

మొదలగు అన్ని డినామినేషన్లు. రోమన్ కథోలిక్స్‌ని కేథలిక్స్ అంటారు. దానినుండి బయటకు వచ్చిన ఈ శాఖలను ప్రొటెస్టెంట్స్ అంటారు. కాని వాస్తవంగా ఇద్దరూ ఒక్కటే. ఇద్దరి సిద్ధాంతములు ఒరిజినల్ లేఖనములతో పోలిస్తే తప్పే అవుతుంది.

| **యషువ మెస్సీయ మాదిరి** | **కేథలిక్స్ ప్రొటెస్టెంట్స్ మాదిరి** | |
|---|---|---|
| షబ్బాత్ ఆరాధన | ఆదివారం ఆరాధన | |
| బాప్తీస్మం ముంచి యివ్వటం | చిలకరింపు యివ్వటం | |
| బైబిలు పండుగలు చేస్తారు | స్వంత పండుగలు చేస్తారు | |
| హెబ్రీ భాషకు ప్రాముఖ్యత | గ్రీకు భాషకు ప్రాముఖ్యత | |
| దేవుడు ఒక్కడే అని నమ్మట | దేవుడంటు ముగ్గురు అని నమ్మట | |
| డైరెక్టు హెబ్రీ నుండి తర్జుమా | పేర్లు మార్చి తర్జుమాలు చేసుకున్నారు | ధర్మశాస్త్రం ఉందంటారు |
| ధర్మశాస్త్రం లేదంటారు | | |
| యషువ మెస్సీయ వీరి హెడ్ | డినామినేషన్ లీడర్స్ ఇక్కడ హెడ్స్ | |
| బైబిల్ క్యాలెండర్ ఫాలో | గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం | అవుతారు నడుస్తారు |
| ఇరుకు మార్గము (చిన్నమంద) | విశాల మార్గము (పెద్ద మంద) | |

ఇలా అనేకమైన విషయాలలో దారి తప్పిపోయి నాశనమునకు నడిపించబడుచున్న సంఘమే క్రైస్తవ సంఘం. క్రిస్టియన్ లీడర్స్ అందరూ పచ్చి మోసం. సత్యము తెలిసినా ఎవరూ చెప్పరు, ఒకవేళ ఎవరైనా వీళ్ళని కాదని సత్యము చెప్పితే తట్టుకోలేరు. అందుకే సత్యసంబంధులకు అసత్యసంబంధులకు 2వ శతాబ్దం నుండి ఎన్నో గొడవలు, అల్లర్లు జరుగుతూ వచ్చాయి. వస్తున్నాయి. ఇవి భవిష్యత్తులో కూడా అలాగే ఉంటాయి. యషువ మెస్సీయ మరలా భూమి మీదకు వచ్చే వరకు ఇవి ఇలా కొనసాగుతూనే ఉంటాయి.

సత్యాన్వేషులు సత్యాన్ని గ్రహిస్తూ ఇరుకు మార్గములో ప్రవేశించి అనేకమైన బాధలు అనుభవిస్తూ పరలోక రాజ్యం చేరతారు. అసత్య బోధకులు ఈ భూమి మీద హాయిగా బ్రతుకుతూ తప్పుడు బోధలు చేసుకుంటూ చక్కగా నరకానికి సిద్ధపడుతుంటారు. గనుక ఇక్కడే అనగా భూమి మీదే నిజానిజాలు గ్రహించి పరలోక రాజ్యము నిమిత్తం నిర్ణయం తీసుకోవలసివుంది. పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగించబడిన బోధ చాలా ఇరుకైన మార్గము. ఇది యరూషలేము బోధ. సత్యసువార్త యరూషలేము నుండి వచ్చింది. యెషయా 2:3, మత్తయి 28:16-20, అ॥కార్య 13:44-48. ఈ వచనములన్నీ బైబిలు తీసి పూర్తిగా చదవండి. అప్పుడు మేము బోధించే బోధ ఏమిటో మీకు అర్థం కాగలదు.

ఈ సత్యసువార్త యషువ మెస్సీయ అధికారంతో, అపోస్తలులు యరూషలేము నుండి ప్రారంభించారు. ఆయన శిష్యులలో ఒకరైన తోమాగారు మొదటి శతాబ్దములోనే మన ఇండియా దేశమునకు వచ్చి సత్యసువార్తను ప్రకటించారు. తోమా గారికి ఈసోస్ క్రిస్టోస్ అనే గ్రీకు పేరుగాని, జీసస్ క్రైస్ట్ అనే ఇంగ్లీషు పేరు గాని, యేసుక్రీస్తు అనే తెలుగు పేరుగాని ఈసామస్సీ అనే హిందీ పేరు గాని తెలియదు. ఈ వేరొక నామములలో (యోహాను 5:43) ఆయన సత్య సువార్తను ప్రకటించలేదు. కాని ఈ తప్పుడు పేర్లు తర్జుమాల రూపంలో సాతాను ప్రవేశపెట్టింది. ఈ విషయం "యషువ మెస్సీయ" ముందే చెప్పాడు. చదవండి.

"నేను నా తండ్రి నామమున వచ్చియున్నాను. మీరు నన్ను అంగీకరింపరు. మరియొకరు తన నామమున వచ్చిన యెడల వానిని అంగీకరింతురు" (యోహాను 5:43)

| | |
|---|---|
| యషువ అంటే | యావె రక్షకుడు |
| ఈసోస్ అంటే | ? |
| జీసస్ అంటే | ? |
| యేసు అంటే | ? |
| ఈసా అంటే | ? |

ఈసోస్, జీసస్, యేసు, ఈసా అను నామములలో తండ్రి నామములలో తండ్రి నామము ఏది? ప్రజలకు/ క్రైస్తవులకు అర్థం అవుతుందా? అది అపోస్తలులు అనగా యషువ మెస్సీయ శిష్యులు ఆయన నామము నిమిత్తము ఎన్నో శ్రమలు, అవమానములు అనుభవించారు. చదవండి ఈ వాక్యములు అ॥కార్య 4:17,18, 5:40,41

ఆయన నామములో అనగా యషువ మెస్సీయ నామములో బాప్తీస్మము పొందమని ఆజ్ఞాపించారు. అ॥కార్య 2:38 అందరూ అదే నామములో బాప్తీస్మము పొందాలి. ఆది అపోస్తలులు బోధించిన మొదటి సమాజ పునిది అ॥కార్య. 2:38-41

మూడ వేలమంది ఆ రోజు అనగా పెంతెకోస్తు పండుగ దినమున యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము పొందిరి. అపోస్తలుడైన పేతురు (కేఫా) యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము పొందవలెనని అన్యజనులకు ఆజ్ఞాపించెను అ॥కార్య 10:44-48, మొత్తం ప్రపంచంలోని ఎవరైనా పరలోక రాజ్యం చేరాలంటే ఖచ్చితంగా "యషువ మెస్సీయ నామమున" బాప్తీస్మం పొందవలసిందే. ఎందుకంటే అదే ఆయన రక్షణ నామము అ॥కార్య 4:12 చదువుతారా!

***మరి ఎవరి వలన రక్షణ కలుగును. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను***

ఈ అ॥ కార్యములు గ్రంథము మొదటి శతాబ్దములో వ్రాయబడినది. అప్పటికి అపోస్తలులకి తెలిసిన నామము ఏది? యషువ మెస్సీయ నామమే. తర్వాత ఈ నామమును మార్చివేస్తారని అపోస్తలులకు సహితం తెలుసు గనుకనే ఖండితముగా వ్రాసారు. మనుష్యులు యిచ్చిన పేర్లు "ఈసోస్ క్రిస్టోస్ (గ్రీకు), జీసస్ క్రైస్ట్ (ఇంగ్లీషు), యేసుక్రీస్తు (తెలుగు), ఈసామసీ (హిందీ) ఇవి మనుష్యులు తర్జుమా రూపంలో పెట్టిన నకిలీ పేర్లు : ఇందులో రక్షణ లేదు. గనుక క్రైస్తవులు ఎలా రక్షణ పొందినట్లు? ఆలోచించండి? మెస్సీయ కూడా చెప్పాడు కదా! వేరొక నామము (యోహాను 5:43) లో సాతానుగాడు వస్తాడని ఇప్పుడు క్రైస్తవ డినామినేషన్లు అన్నీ ఏ నామాలలో ఉన్నారు? ఒక్కసారి ఆలోచించండి. పైకి మాత్రము అదైనా - ఇదైనా ఒకటే అని సమర్థిస్తున్నారు. కానే కాదని గ్రహించండి. అదైనా-ఇదైనా ఒకటే అని సమర్థించే క్రైస్తవ బోధకులు "యషువ మెస్సీయ" నామమును బోధించే వారిపై ఎందుకు దుష్ప్రచారము చేస్తున్నారు? "యషువ మెస్సీయ" నామమును దుర్బోధ అని ఎందుకు పుస్తకములలోను, పత్రికల్లోను వ్రాస్తున్నారు? నేటి క్రైస్తవ బోధకులలో ఆనాటి శాస్త్రులు, పరిసయ్యుల ఆత్మ ఉందని పరిశుద్ధాత్మ ఉన్నవారు గ్రహిస్తున్నారు. మిగతా వాళ్ళెవరూ వీళ్ళని గ్రహించలేకపోతున్నారు. ఈ వాక్యాలు చదవండి : మీకే తెలుస్తుంది.

మొదటి శతాబ్దములో  నామమును (యషువ మెస్సీయ) బోధింపవద్దని బెదిరించారు అ॥కార్య 4:17, 18, 5:40 అపోస్తలులను పిలిచి కొట్టి, అవమానపరచి, ఆజ్ఞాపించి పంపించారు. నేడు అనేకమంది క్రైస్తవబోధకులు "యషువ మెస్సీయ" నామమును బోధించువారి పట్ల అటులనే ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే అనేకమంది క్రైస్తవ బోధకులు "యషువ మెస్సీయ" నామముపై అనేక తప్పుడు పుస్తకాలు వ్రాసారు. అందులో ముఖ్యంగా "పరలోక రాజ్యం" అనేది ఒకటి. "సింహనాదం" అనేది మరొకటి. వీటిలో చెత్త తప్ప సరుకు లేదు. చెత్త అంటున్నాడేమిటి! అని ఆశ్చర్యపడుచున్నారా? "ధాన్యముతో చెత్తకు ఏమి సంబంధం? దే యావె వాక్కు, నా మాట అగ్ని వంటిది కాదా? యిర్మీయా 23:23. అందుకే "చెత్త" అంటున్నాను.

మొదటి శతాబ్దపు యషువ మెస్సీయ శిష్యులైన అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు "యషువ మెస్సీయ" నామమునే బోధించారు. కాదని నేటి క్రైస్తవ బోధకులు ఎవరైనా చెప్పగలరా? అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉప దేశకులు, జయశాలులు, రెవరెండ్లు, రైట్ రెవరెండ్లు, ఆత్మజ్ఞానులు, దైవజ్ఞానులు అని డప్పాలు కొట్టుకుంటున్న నేటి క్రైస్తవ బోధకుల బోధ అపోస్తలుల బోధ వలె ఉన్నదా? ఆలోచించండి : వీళ్ళంతా ఎవరు? ఎవరి సంబంధులు? ఆలోచించండి.

# యషువ మెస్సీయ  చేసిన అద్భుతములు

| ఉపమానములు | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|
| 1. నీళ్ళను ద్రాక్షారసముగా మార్చుట | - | - | - | 2:7,8 |
| 2. ప్రధాని కుమారుని స్వస్థపర్చుట | - | - | - | 4:50 |
| 3. అపవిత్రాత్మ పట్టిన వానిని బాగుచేయుట | - | 1:25 | 4:35 | - |
| 4. పేతురు అత్త జ్వరమును గద్దించుట | 8:15 | 1:31 | 4:39 | - |
| 5. విస్తారమైన చేపలుపట్టుట | - | - | 5:5 | - |
| 6. కుష్టురోగిని స్వస్థపర్చుట | 8:2 | 1:41 | - | - |
| 7. పక్షవాయువు గల వానిని స్వస్థపర్చుట | 9:2 | 2:5 | 5:20 | - |
| 8. ఊచ చెయ్యిగల వానిని స్వస్థపర్చుట | 12:13 | 3:5 | 6:10 | - |
| 9. శతాధిపతి దాసుని స్వస్థపర్చుట | 8:13 | - | 7:10 | - |
| 10. విధవరాలి కుమారుని బ్రతికించుట | - | - | 7:14 | - |
| 11. గాలివానను నిమ్మళపరుచుట | 8:26 | 4:39 | 8:24 | - |
| 12. సేన దయ్యమును వదిలించుట | 8:32 | 5:1 | 8:33 | - |
| 13. రక్తస్రావము కలిగిన స్త్రీని బాగుచేయుట | 9:22 | 5:29 | 8:44 | - |
| 14. యయీరు కుమార్తెను బ్రతికించుట | 9:25 | 5:41 | 8:54 | - |
| 15. గ్రుడ్డివారైన ఇద్దరిని స్వస్థపర్చుట | 9:29 | - | - | - |
| 16. దయ్యంపట్టిన మూగవానిని స్వస్థపర్చుట | 9:33 | - | - | - |
| 17. 8 ఏండల్ల నుండి వ్యాధిగల మనుష్యుని.. | - | - | - | 5:38 |
| 18. 5000 మందికి ఆహారం పెట్టుట | 14:19 | 6:41 | 9:16 | 6:11 |
| 19. సముద్రము మీద నడుచుట | 14:25 | 6:48 | - | 6:19 |
| 20. దయ్యము పట్టిన కనాను స్త్రీ కుమార్తె- | 15:28 | 7:29 | - | - |
| 21. చెవుడు, నత్తిగల వానిని స్వస్థపర్చుట | - | 7:34 | - | - |
| 22.4000 మంది పురుషులకు ఆహారం | 15:36 | 8:6 | - | - |
| 23.గ్రుడ్డివానిని స్వస్థపర్చుట | - | 8:25 | - | - |
| 24.పుట్టుగ్రుడ్డి వానిని స్వస్థపర్చుట | - | 7:34 | - | - |
| 25.దయ్యము పట్టిన బాలుని బాగుచేయుట | 17:18 | 9:25 | 9:42 | - |
| 26.గాలముతో షెకెలు నాణెం గల చేపను పట్టుట | 17:27 | - | - | - |
| 27.మూగ, గ్రుడ్డి వానిని బాగుచేయుట | 12:22 | - | 11:14 | - |
| 28. 18 ఏండల్ల నుండి బలహీనపర్చుదయ్యము | - | - | 13:10-17 | - |
| 29. జలోదర రోగిని స్వస్థపర్చుట | - | - | 14:4 | - |
| 30. 10 మంది కుష్టురోగులను బాగుచేయుట | - | - | 17:11-19 | - |
| 31. లాజరును బ్రతికించుట | - | - | - | 11:43,44 |
| 32. గ్రుడ్డివానిని స్వస్థపర్చుట | - | - | 18:42 | - |
| 33. గ్రుడ్డివానిని స్వస్థపర్చుట | - | 10:46 | - | - |
| 34.అంజూరపు చెట్టును శపించుట | 21:19 | 11:14 | - | - |
| 35.సైనికుని చెవిని బాగుచేయుట | 26:51 | 14:47 | 22:50,51 | 18:10 |
| 36. విస్తారమైన చేపలు పట్టుట | - | - | - | 21:6 |
| - ఇంకనూ అనేకమైనవి కలవు | - | - | - | 21:25 |

# YAHWEH יהוה
# YAHshua יהושע

| నిజమైన నామము | మానవ కల్పిత నామము |
|---|---|
| 1వ శతాబ్దం : యషువ మెస్సీయ | |
| 2వ శతాబ్దం : యషువ మెస్సీయ | 2వ శతాబ్దం : ఈసోస్ క్రిస్టోస్ (గ్రీకు) |
| 13వ శతాబ్దం : యషువ మెస్సీయ | 13వ శతాబ్దం : ఈసు క్రిస్టి (ఇంగ్లిష్) |
| 16వ శతాబ్దం : యషువ మెస్సీయ | 16వ శతాబ్దం : ఈసస్ క్రైస్ట్ (ఇంగ్లిష్) |
| 17వ శతాబ్దం : యషువ మెస్సీయ | 17వ శతాబ్దం : జీసస్ క్రైస్ట్ (ఇంగ్లిష్) |
| 18వ శతాబ్దం : యషువ మెస్సీయ | 18వ శతాబ్దం : యేసు క్రీస్తు (తెలుగు) |
| 20వ శతాబ్దం: యషువ మెస్సీయ | : ఈసా మసీ (హిందీ) |
| నిర్గమ 3:15, రోమా 9:17 | మనుష్యులు కల్పించిన పేర్లలో రక్షణ లేదు |
| రక్షణ నామము (అ॥కార్య 4:12) | |

**Bro. Isaac E. Kusuma, India : www.aotle-india.org**

## ASSEMBLIES OF THE LIVING ELOHIM

**India - International. Regd. No.192/97**

**MALIKIPURAM - 533 253 E.G.Dt. A.P.**

## అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ ఎలోహీమ్

**ఇండియా - ఇంటర్నేషనల్**

**మలికిపురం - 533 253, తూ॥గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్**





**Free Ph:**
**92989 03470**

**Founder President**
**Bro. Isaac E. Kusuma**
**Cell: 98493 85038**

మన వెబ్‌సైట్ : www.aotle-india.org
ఇ-మెయిల్ : isaacekusuma@gmail.com
పర్సనల్ ఫోన్ : 98493 85038
ఫ్రీ ఫోన్ : 92989 03470 (మిస్‌కాల్ ఇవ్వండి, మేమే చేస్తాం)